



# మినీ నవలల పోటీ పథకం

## వివరాలు లోపలి పేజీల్లో...

# టిక్...టిక్...టిక్...

## అది గోడ గడియారం

మూలుగుకాదు. మరి? అది అక్కడ చేరిన యువతీ యువకుల గుండెల చప్పుళ్ళు! వారి గుండెల్లో అలలు అలలుగా అనంతంగా లేచి పడుతూ మళ్ళీ లేచి మళ్ళీ పడుతున్న ఆశా నిరాశా తరంగాల హోరు! ఘోష!! ఇంతకీ ఎవరు వాళ్ళు? ఎడ్రసుల్లేని మనుషులు! వెలగని గుడ్డిదీపాలు! ఉప్పు సముద్రంలో కలిసిపోతున్న జీవనదులు! అమావాస్యనాటి చుక్కలు! తెగిముక్కలై దూరంగా పడ్డ వీణతీగలు! చెల్లాచెదురైన తెలుగు వర్ణమాలలోని అక్షర కన్నెలు!



ముందుగా వెంట్రుకలన్నీ ఒకచోట చేర్చి ఆధారం వద్ద ఓ దారం సాయంతో గట్టిగా కట్టాలి. తర్వాత వెంట్రుకల్ని పది భాగాలుగా విడదీయాలి. ఆ తర్వాత ఒక్కో భాగాన్ని ముడిచి పిన్నులు పెట్టాలి. పదోభాగాన్ని మాత్రం కొంత వదులు వేసి ముడవాలి.

వాళ్ళకి సభ్య సమాజం పెట్టిన ముద్దుపేరు చదువుకున్న నిరుద్యోగులు!

ఓ పెద్ద కంపెనీ తాలూకు ఆఫీసులో ఖాళీవున్న అతి తక్కువ చిన్న తరహా గుమాస్తా పోస్టులకుగాను ఇంకొద్ది సేపట్లో జరపబోయే ఇంటర్వ్యూ అనే తతంగంలో మద్దెల లేకుండా ఆడడానికొచ్చిన జీవులు వీళ్ళు!

అందుకే వాళ్ళ గుండెలమీద భయం నీడలు నగ్ననృత్యం చేస్తున్నాయి!

ఆ భయం ఈనాటిది కాదు. పట్టాలుపుచ్చుకున్నప్పట్నుంచీ వెంటాడుతున్నదీ భయమే! బతుకు బాట నిండా స్వార్థపు ముళ్ళు పొంచి ఉన్న నగ్న నిజం గ్రహించినప్పట్నుంచీ తరుముతోన్నదీ భయమే! ఎంప్లాయిమెంట్ ఎక్చేంజిలో కొండవీటి చేంతాడంత క్యూలో నిలబడి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వాళ్ళిచ్చిన కార్డు మీది నెంబరు చూసినప్పట్నుంచీ పగబట్టిన తాచులా వెన్నంటే తరుముతూ భయపెడుతోన్నదీ భయమే!

ఒకటి... రెండు... మూడు... మాట ఇరవైమూడు...

ఆ జనంలోని ఒకరి పేరు విశ్వం. లోపల ఖాళీ లేనందున వరండాలో అదిగో ఆ కిటికీ ఊచల్ని పట్టుకుని దీనంగా నిలబడ్డాడే అతడే విశ్వం.

ఎక్కడో గోదావరి జిల్లానుంచి వచ్చిన అతడు ఫస్ట్‌క్లాస్ బియస్సీ డిగ్రీ హోల్డర్. నాలుగేళ్ళుగా నిత్యం లైబ్రరీ వెళ్ళి అన్ని రకాల పేపర్లలోని వాంటెడ్ కాలమ్స్ చూస్తూ అప్లికేషన్లూ, వాటితోబాటు డ్రాఫ్టులూ, పోస్టల్ ఆర్డర్లూ పంపిస్తూ ఆ మర్నాటి నుంచే పిలుపుకోసం నిరీక్షిస్తూ మధ్యమధ్య రిగ్రెట్ లెటర్స్ అందుకుంటూ కొన్ని పరీక్షలు రాస్తూ మరికొన్ని ఇంటర్వ్యూలకి హాజరవుతూ ఎన్నోరకాల అనుభవాలని మూటగట్టుకుంటూ కూడా పట్టువదలకుండా ప్రయత్నిస్తోన్న విక్రమార్కుడతడు.

ఇంకో నాలుగేళ్ళలో రిటైరవ్వబోతున్న తండ్రీ, మా అబ్బాయికి ఉద్యోగమొస్తే మాకు మంచి రోజులొచ్చినట్లేనని కొండంత ఆశతో ఎదురుచూస్తున్న తల్లీ, పెళ్ళికెదిగిన చెల్లీ, ఇంకా హైస్కూల్లోనే ఉన్న తమ్ముడు, తను ప్రాణప్రదంగా ప్రేమించి ఉద్యోగం రాగానే పెళ్ళిచేసుకుందామనీ చూస్తున్న రాధ అతడి కళ్ళముందు మెదిలారు.

అతడి కళ్ళల్లో నన్నటి కన్నీటిపొర నిశ్శబ్దంగా పగిలింది!

ఇంతలో ఏదో కలకలం...

గబగబా కళ్ళు తుడుచుకుని చూశాడు.

ఒక కోటువాలా, ఒక బట్టతలాయనా, ఒక నవ్వెరుగని మొఖం తాలూకు మనిషీ కారుదిగి వస్తున్నారు.

వాళ్ళు ఇంటర్వ్యూ బోర్డు మెంబర్లని గ్రహించేసి పోటీలుపడి విష్ చేశారంతా.

విశ్వం 'హూ ఈజ్ హూ'లో చిక్కుకుపోయాడు. పూటకోమంత్రి, రోజుకో మంత్రివర్గం, మారుతున్న రోజులాయె!

ఇంటర్వ్యూ తతంగం మొదలైంది.

రిసెప్షనిస్ట్ అభ్యర్థి పేరు చదువుతుంటే ప్యూన్ కోర్టు జవాన్లా రెండు సార్లు అరుస్తోంటే ఒకరి వెంట ఒకరు పులిబోనులో వెళుతున్నట్లు వెళ్తూ చెమటలు తుడుచుకుంటూ వస్తున్నారు.

తొంభైరెండోవాడిగా లోపల ప్రవేశించాడు విశ్వం.

'బోర్డు' విసుగ్గా చూసింది. ఈ తంతు వాళ్ళకీ అసహనంగానే వుంది పాపం.

''మిస్టర్ విశ్వం. ఎడారి— అదే సహారా ఎడారిలో నీళ్ళున్నాయని ఇంత క్రితం ఓ కేండిడేట్ చెప్పాడు. నువ్వేమంటావ్?'' 'బట్టతల' అడిగింది.

''అయిదువేల అడుగుల లోతున నీళ్ళున్నాయి సార్''

''నువ్వు చూశావా?''

''అబ్బే...శాస్త్రజ్ఞుల ప్రకటన ఆధారంగా...''

''ఏసీ, డీసీ మధ్యలో వుండేదేమిటి మిస్టర్...?''

ఈ ప్రశ్నకి జవాబుమీదే ఉద్యోగం ఆధారపడివున్నట్టు గబగబా ఆలోచించాడు... అవును చించాడు.

''సి సార్''

'బట్టతల' మొహం ఇబ్బందిగా కదిలింది.

''మిస్టర్, మెరుపువేగమెంతుంటుంది?'' 'కోటు' ప్రశ్న ఇది.

''సెకనుకి రెండు లక్షల ఎనభై అయిదువేల మైళ్ళుసార్. ఒక మెరుపులో రెండువందల యాభైకోట్ల వోల్టుల విద్యుచ్ఛక్తి వుంటుందిసార్''

"దటీజ్ బేడ్. అడిగిందానికి మాత్రమే సమాధానం చెప్పాలి" మందలించింది 'కోటు'

విశ్వం నీరుకారిపోయాడు.

"మాడూ, బెర్ముడా ట్రయాంగిల్ గురించెప్పుడైనా విన్నావా?" తన స్లాక్ క్వశ్చన్ అడిగాడు 'నవ్వెరగని మొఖం'

"విన్నాను సార్..."అని చెప్పనా మాననా అన్నట్లు చూస్తూ ఆగేడు.

అతడి మొఖంలో బుల్లి ప్రశ్న కనబడింది. "ఏం విన్నావో చెప్పు మాద్దాం".

"క్యూబాకు వాయువ్యంగా అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంనుండి వెస్టిండీస్‌కు ఎదురుగా సార్గోస్సో సముద్రంలోని బహమా దీవుల ప్రాంతాన్ని జోన్‌గాచేసి బెర్ముడా ట్రయాంగిల్‌గా పిలుస్తున్నారు. సుమారు ముప్ఫై అయిదేళ్ళుగా వేలాదిమంది నౌకా సిబ్బందినీ, వాయుదళాల్నీ పొట్టనపెట్టుకున్న ఆ సముద్ర గర్భం ఇప్పటికీ శాస్త్రజ్ఞుల ఊహాకందని వింత విషయంగా ఉండిపోయింది."

"యస్. యు కెన్ గో మిస్టర్..."

"థాంక్యూ సార్"

ఆశ మూటని భుజాన వేసుకుని ఇంటిముఖం పట్టాడు విశ్వం.

పార్కులో ఒకమూల

విశ్వం వెల్లకిలా పడుకుని ఆకాశం వంక చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

అతడిప్రక్కనే కూర్చుంది రాధ. ఆమె చేతిలో ఓ లెటర్ వుంది. అతడీ మధ్య ఇంటర్వ్యూకెళ్ళిన సంస్థవారు పంపిన రిగ్రెట్ లెటర్ అది!

"విశ్వం"

"వూ'

"ఏవిటంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావ్? ఆకాశానికి అంతం వుందా లేదా అనా?"

నిట్టూరుస్తూ అన్నాడు. "ఆ ఆకాశం గురించి కాదు రాధా. దానికి అంతంవుందని తెలుసు. కాని నా నిరుద్యోగపుటాకాశానికి అంతం వుందా అని ఆలోచిస్తున్నాను."

"తప్పకుండా వుంది విశ్వం. రోజూ మన కళ్ళముందర ఎందరు వుద్యోగస్థులవడంలేదు చెప్పు? ఈ ఏడాది మొదటి ఆరునెలల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలద్వారా ఇన్నివేల మందికి ఉపాధి చూపించామని మొన్న ఓమంత్రిగారు ప్రకటించలేదూ?"

"ఏమోరాధా!ఇంకో మూడు నెలలు గడిస్తే నా నిరుద్యోగ జీవితానికి నాలుగేళ్ళు నిండుతాయి. ఇంతకాలం ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించలేదంటే అసలెప్పటికైనా ఉద్యోగం వస్తుందా అని అనుమానం వస్తోంది".

"మరీ అంత నిరాశ పనికిరాదు విశ్వం".

"నిజమే! కాని చేస్తున్న ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతోంటే, విసిరిన రాళ్ళన్నీ నీటిపాలవుతోంటే ఎంతకాలమని ఆశతో, ఆరాటంతో కళ్ళల్లో ఒత్తులేసుకుని ఎదురు చూడగలం చెప్పు? దానికి తోడు మన గురించి కూడా భయమేస్తోంది ఒక్కోసారి...

"మనగురించా? ఎందుకు?".

"నువ్విప్పుడేదో చదువుతున్నావని మీ వాళ్ళు పెళ్ళి ప్రయత్నాలు చెయ్యడంలేదుగానీ ఓ సంవత్సరం పోతే నీ డిగ్రీకోర్సు పూర్తైపోతుంది. అప్పటికీ నాకుద్యోగంరాకపోతే మా నాన్న ఒప్పుకున్నా నిరుద్యోగికి తన కూతుర్నివ్వడానికి మీ నాన్న ఒప్పుకోకపోవచ్చు..."

"అంటే మనమిప్పుడు పెద్దల అంగీకారంతోనే ప్రేమించుకున్నామంటావా?"

"ఇది ప్రేమ. అది పెళ్ళి..."

"ఆ రెండిట్లకీ కావల్సిందిమనమూ, మన మనస్సులే విశ్వం. మన మనస్సులు
కలిసినప్పుడు ఎవరూ, ఎలాంటి పరిస్థితులూ మనల్ని విడదీయలేవు. అసలు నిన్ను తప్ప ఇంకెవర్నీ పెళ్ళి చేసుకోనంటే వాళ్ళేం చెయ్యగలరు?" ఆవేశంగా అందామె.

"ఆడపిల్ల పెళ్ళి చేసేముందు ఆడపిల్ల అభిప్రాయాన్ని కనుక్కునే సంస్కారం ఇంకా ఈ దేశపు తల్లిదండ్రులకు రాలేదు రాధా"

"ఒకవేళ అదే జరిగినప్పుడు వాళ్ళని కాదని నీదగ్గరికొచ్చేస్తాను" స్థిరంగా అంది.

"నీ గుండెధైర్యం నాకు తెలుసు. నువ్వులేని నా భవిష్యత్తు గురించి వూహించలేనుకూడా. కానీ...

"కానీ? ఆగిపోయావేం?"

"అన్నీ మనం అనుకున్నట్లే జరగవు. మనం విధిచేతిలో కీలుబొమ్మలం"

"అది పిరికివాళ్ళు చెప్పేమాట."

ఇదివరకైతే నేనూ అలాగే అనేవాణ్ని. కానీ పరిస్థితులు రోజురోజుకీ నన్ను బలహీనుడ్ని చేస్తుంటే విధిని నమ్మకుండా ఎలా ఉండగలను? నీకు తెలీదుగాని రాధా! చదువుకునే రోజుల్లో నాకు చదువు తప్ప ఇంకేం కన్పించేదికాదు. క్లాసువస్తే వెంటనే బ్రహ్మాండమైన ఉద్యోగం వస్తుందనీ, నాకోసం పండు వెన్నెల్లాంటి చక్కని భవిష్యత్తు కాచుక్కూర్చుంటుందని రంగురంగుల కలలెన్నో కనేవాణ్ని. ఇప్పుడవన్నీ తలచుకొంటోంటే అదంతా గతజన్మ తాలూకు జ్ఞాపకాలన్పిస్తోంది!"

"నువ్వు మరీ సెంటిమెంటల్‌గా ఫీలై పరిస్థితిని భూతద్దాల్తో చూసి నిరాశతో కృంగిపోతున్నావు గాని నిజానికి పరిస్థితి నువ్వనుకుంటున్నంత ఘోరంగా లేదు."

"అదీ చూద్దాం." ఒక నిశ్చయాని కొచ్చినవాళ్ళా అంటూ లేచాడు.

మెల్లగా మౌనంగా అడుగులేస్తుంటే ఓ పెద్ద పెళ్ళి ఊరేగింపు ఎదురయ్యింది.

లైట్లని మోస్తున్నవాళ్ళనీ, బ్యాండు మేళాన్నీ, పూలవాహనంలా అలంకరింపబడ్డ కారునీ, ఖరీదైన దుస్తుల్లో మెరిసిపోతున్న నవదంపతుల్నీ, పెళ్ళిపెద్దల్నీ చూస్తూండిపోయాడోక్షణం విశ్వం.

"అంత అదృష్టం పట్టాలంటే ఎంత పుణ్యం చేసుకుని పుట్టాలో!" అని అనుకోకుండా వుండలేకపోయాడు.

"నువ్వూ ఓ ధనవంతుడి అల్లుడివవ్వు. నిన్నూ అలాగే కార్లో గొప్పగా వూరేగిస్తారు." రాధ అంది నవ్వుతూ.

అతడూ నవ్వి వూరుకున్నాడు. అతడి ముభావం బాధించిందామెని.

"ఈ మధ్య నువ్వు బాగా మారిపోతున్నావు. ఇదివరకెంతో హుషారుగా వుండేవాడివి. నువ్వుమాట్లాడుతుంటే కళ్ళల్లో మెరుపులు కురిసేవి.

"ఆ ఇదివరకప్పుడు నేను విద్యార్థిని. ఇప్పుడు నిరుద్యోగిని".

"అయితే మాత్రం మరీ ఇంత నిస్పృహా? ఒక్కోసారి నీ వాలకం చూస్తోంటే నీ నక్సలైటుగానో మారిపోతావేమో అన్పిస్తుంది.

ఆమె వంకోసారి సాభిప్రాయంగా చూసి గబగబా నడిచాడు.



ఈ హెయిర్ స్టయిల్‌లో ముందు వెంట్రుకల్ని భాగాలుగా విడదీసి ఆ తర్వాత వెనకకు దువ్వి ఉండలుగా చుట్టాలి.

క్రాస్‌రోడ్లో కళ్ళతో వీడ్కోలు చెప్పుకుని విడిపోయారు.

"ఉత్తరాలేమైనా వచ్చాయా అమ్మా" ఇంట్లో అడుగు పెడుతూనే అడిగాడు ఆత్రంగా.

'ఏం రాలేదురా' తల్లి జవాబిచ్చింది.

డీలా పడిపోయాడు విశ్వం. ఏదో ఒకటి వస్తుందని ఆశగా ఎదురు చూడటం, ఏవీ రాక నిరాశతో నీరసపడటం అతడికి మామూలైపోయింది. అయినా చావడంలేదు. అవును మరి దాని ప్రాణం చాలా గట్టిది!


"కాళ్ళుకడుక్కురారా అన్నం వడ్డిస్తాను"

"తింటాన్లేమ్మా"

'ఏంరా. ఒంట్లో బాగోలేదా? ఉద్యోగం రాలేదని బెంగతో చిక్కి సగమయ్యేదుబిడ్డ. ఆ ఏడుకొండల వాడు ఎప్పుడు కరుణిస్తాడో ఏమో ఒరే అబ్బాయ్! ఉద్యోగం వచ్చేక అంతా కొండకొస్తామనీ, మొదటినెల జీతమంతా హుండీలో వేస్తామనీ మొక్కుకోరా. ఆపైన ఆ దేవుడే వున్నాడు"

"అలాగేలే"

"నువ్వేం ఇదవ్వకురా నాన్నా. కాస్త ముందూవెనకైనా చక్కని వుద్యోగం వస్తుందిరా. నాలుగు మెతుకులు



3. తలపై ముందుభాగంలో వుండే వెంట్రుకల్ని వెనకకు దువ్వి 'బఫన్' గా అమర్చాలి.

ఎంగిలి పడుదువుగాని రారా''

మాతృవాత్సల్యం కంఠం దగ్గరికి లాక్కెళ్లింది.

భోంచేస్తోంటే అతడి తండ్రి రాఘవయ్యగారొచ్చారు.

''వూళ్ళోకి శివరావుగారొచ్చేర్ట. వెళ్ళి కలుసుకున్నావ్రటా?''

విశ్వం తల అడ్డంగా వూపడంతో ''ఇంకా వెళ్ళలేదటండీ. ఇవాళో రేపో వెళ్తాడులెండి'' అని సమర్థించింది తల్లి.

సర్రున కోపం వచ్చిందాయనకి. ''అవున్లే. వాడెందుకు కలుసుకుంటాడూ. వాడికి వుద్యోగం రాలేదని నువ్వూ నేనూ ఇదవ్వటంతప్పేవాడికి ఏమకుట్టినట్టైనాలేదు.''

''చాల్లెండి. సాధించడానికి వాడొకడు దొరికాడు మీకు'.

''నా మాటలు నీకూ, నీ కొడుక్కీ సాధింపుల్లాగానే ఉంటాయే. పార్కులో నీకొడుకు ఎవరో అమ్మాయితో షికార్లు కొడుతున్నా చూస్తూ వూరుకుంటే మీకు బాగుంటుంది.

''అయ్యో! అదేం పాడుపని నా అబ్బాయ్. బంగారంలాంటి వాడివి నీకిలాంటి బుద్దేలా పుడుతుందిగాని ఆ అమ్మాయే వెడగొట్టుంటుంది...''

''అదేంకాదమ్మా. నాతో చదువుకున్న అమ్మాయి కన్పిస్తే మాట్లాడేను. ఆ మాత్రానికింత రాద్ధాంతం చేస్తారెందుకూ?''

''విన్నారా! అబ్బాయి నిప్పంటీ''.

''మా ఆఫీసతనేదో చెబితే కాబోలనుకున్నామనుగాని...

''ఇంకా చాల్లెండి. ఎవరైనా వింటే సంబంధాలెక్కుతాయా మన గుమ్మం.''

''అయినా శివరావుగారొచ్చి నప్పుడైనా వెళ్ళి కలుసుకోకపోతే ఎలారా? అవసరం మనదా? ఆయన్దా? ఒకటికి నాలుగుసార్లెళ్ళి కలుసుకుంటే బావుండదని, తప్పదని చేస్తారుతప్ప మేం ఇంట్లోనే కూర్చునుంటాం. మాకేదో ఉద్యోగం వేయించండంటే వేయిస్తారా చెప్పు? మనకున్నది ఆయనొక్కడేగాని ఆయనకి మన్లాటి వాళ్ళు వందమంది'' వంటింటి గుమ్మంలోకొచ్చి అన్నారాయన.

''ఇకనుంచి వెళ్తాళ్ళెండి...''

ఏదో తెలీని ఉక్రోశంరాగా చెయ్యి కడుక్కునొచ్చేశాడు విశ్వం.

''దేనికి లోటున్నా రోషాలకి లోటులేదు. నిన్నగాక మొన్న పాసైన ఆ మురళికి బ్యాంకు వుద్యోగం వచ్చింది మనకి రాలేదే అన్న చింతలేదు. కోపాలు కూడెట్టవురా ఏవిటనుకున్నావో''.

నిశ్చేష్టుడయ్యాడావార్తకి.

పేపర్ ప్రకటనలు చూసి అప్లికేషన్ పెట్టడం ఎలాగోతెలీని మురళికి బ్యాంకు వుద్యోగం వచ్చిందా?

చొక్కా వేసుకుని వీధిలోపడ్డాడు.

మురళి లేడుగాని అతడి చెల్లెలు రాజేశ్వరి వుంది. విశ్వాన్ని చూసి సిగ్గుపడి దాక్కుంది.

విశ్వం డిగ్రీ పాసైన క్రొత్తలో ఆ అమ్మాయినిచ్చి పెళ్ళి చేస్తామన్నారు. కట్నం కూడా బాగానే ఇస్తామన్నారు. కానీ వుద్యోగం వస్తే మరింతెక్కువ కట్నం వస్తుందని రాఘవయ్యగారొప్పుకోలేదు. ఉద్యోగం వచ్చేదాకా పెళ్ళి వూసెత్తమన్నారు. ఆ తర్వాత వాళ్ళామెకి ఏవో సంబంధాలు చూశారూ, కుదిరిపోయినట్లేనని ప్రతిసారీ చెబుతూనే ఉన్నారుగాని ఇంతవరకూ పెళ్ళివ్వలేదు.

''లోపలికి రండి''...

అయిష్టంగానే మెట్లెక్కాడు.

కొద్ది సేపటి క్రితం చూసిన పెళ్ళి వూరేగింపు కళ్ళముందు కదిలింది.

లక్షాధికారైన మావగారు తలిస్తే చక్కని వుద్యోగం కొనిపెట్టగలరు. పెట్టుబడిపెట్టి వ్యాపారం చేయించమాగలరు. అదే రాధ అయితే... సెకండరీ గ్రేడ్ టీచరైన ఆమె తండ్రిఏడెనిమిది వేలకన్నా ఎక్కువకట్నం ఇవ్వలేడు...

తన వూహకి తుళ్ళి పడ్డాడతడు.

ఛా! ఏవిటి తనిలా ఆలోచిస్తున్నాడీ మధ్య? ప్రాణప్రదంగా ప్రేమించిన రాధ ముందు ఈ ఆస్తులూ, ఐశ్వర్యాలూ ఏపాటి? ఇంకిలాంటి విషపు పురుగుల్ని బుర్రలో ప్రవేశించనివ్వకూడదు.

టీగ్లాసు టీపాయ్మీదపెట్టి గబుక్కున తప్పుకుంది రాజేశ్వరి.

''ఇప్పుడేవీ వద్దండీ. మురళి వున్నాడేమోనని వచ్చేను.''

''బ్యాంకులో జేరటానికి గుంటూరెళ్ళాడండి. నాన్నగారు కూడా వెళ్ళేరు.''

అలాగా! మీ కనవసరంగా శ్రమ ఇచ్చాను. టీ గ్లాసందుకుంటూ అన్నాడు.

ఆమాటకామె పొంగిపోయింది. కొంచెంగా పరవశించిందేమో కూడా. ఎంతైనా కన్నెపిల్లకదా చిరు నవ్వుడికే ప్రతిస్పందిస్తుంది మరి.

''మురళి ఉద్యోగానికి మీ నాన్నగారేమైనా ప్రయత్నించారా లేక...''

''ఎవరిద్వారానో పదివేలు ఖర్చు పెట్టేరండి''

''వస్తాను. టీ పూర్తిగా త్రాగకుండానే గ్లాసు క్రిందపెట్టేసి వచ్చేశాడు.

వూరిని చీకటి పూర్తిగా మింగేసింది. విశ్వం మెదడుని ఆలోచనలు కూడా అదేపని చేశాయి.

మురళికోసం వాళ్ళ నాన్న పదివేలు ఖర్చుపెట్టి బంగారంలాంటి వుద్యోగం వేయించాడు. తను రాజేశ్వరిని చేసుకుంటే తనకీ...

కానిప్పుడు...

వాళ్ళ స్థితి మునుపటికన్నా చాలా మెరుగైంది.

తమ పరిస్థితి ఇదివరకన్నా దిగజారింది.

రాజేశ్వరిని చేసుకుంటామని సిగ్గువిడిచి కబురంపినా వూ కొట్టరు వాళ్ళు.

ఏదేదో వూహించుకుని మధనపడుతున్నాడతడు.

అక్కడ రాజేశ్వరి అతడ్ని తలచుకుని తీయని అనుభూతులమధ్య బందీ అయ్యింది.

అవునుమరి. రాజేశ్వరినిచ్చి అతడికి చేస్తామని మళ్ళీ అడుగుదామని ఆమె తల్లీ, తండ్రీ అనుకున్న సంగతి ఆమెకి తెలుసుగాని విశ్వానికి తెలీదు!

## 3

ఎమ్మెల్యే శివరావుగారి స్వస్థలం ఆవూరే అయినా చుట్టపుచూపుగా వచ్చి పోతుంటారు. అంటే ఎన్నికల రోజుల్లోనూ, సభలూ గట్రా జరిగినప్పుడూ ఆ వూరి మొఖం చూస్తూ మిగతాప్పుడు హైదరాబాద్లోనే తిష్ట వేస్తూంటారన్నమాట.

ఆయన విశ్వానికి దూరపు బంధువు. ఇతడు నిరుద్యోగి అయ్యాక అదికాస్తా దగ్గరి బంధుత్వంగా మారిపోయింది.

''ఏరా! ఈ మధ్య బొత్తిగా నల్లపూసవైపోయావేం. ఏమైనా వుద్యోగం వచ్చిందా? శివరావుగారి సతీమణిఅంది తలగడమీద తన భారీ శరీరాన్ని ఆనుస్తూ.

''అబ్బే—ఇంకా లేదత్తా'' విశ్వం అన్నాడు ఇబ్బందిగా.

''రాలేదన్నమాట. మీ యమ్మెల్యే గారేదోటి వేయిస్తార్లే. మీ అమ్మేం జేస్తోందిరా. తనకి నేనంటే ఎంతో ఇది అనుకో. ఓసారి సున్నివుండలు చేసి పంపింది. ఎంత బావున్నాయనీ. మళ్ళీ ఎక్కడా అంత రుచికరమైనవి తినలే దనుకో.''

''ఇవాళ కూడా చేసిస్తాననే అంది. కానీ మంచినెయ్యి దొరక్క...రేపెలాగైనా చేయించుకొస్తానత్తా.''

''దానికేం లేరా. అవన్నట్టు రేపు ఫస్ట్ షో కెళదామనుకొంటున్నాను. కాస్త పెందరాళేరా. ఏవిటో మనవాళ్ళంటూ లేకుండా ఎక్కడికీ వెళ్ళబుద్ధికాదనుకో''.

తలూపేడు.

మరి కాస్సేపటికి శివరావుగారొచ్చేరు ''ఏవిటోయ్'' అంటూ.

''ఏమీలేదండీ'' వినయంగా జవాబిచ్చాడు.

ఇందాకే నీమాటనుకున్నామోయ్. నువ్వేదో ఇలా వస్తూ వెళ్తూ నేన్నీకేమీ సాయం చెయ్యటంలేదని నిందవేస్తే

కాదు మరి. ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో ఏవిటో అవన్నీ నేను కనుక్కోలేను కదా. అంచేత నువ్వు ఫలానా ఆఫీసులో ఫలానా పోస్టు ఖాళీగా ఉందని చెప్పు. క్షణాల్లో చేయిస్తాను. లేదా ఫలానా పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చిందంటూ రా వెయ్యకపోతే అప్పుడడుగు.

"అలాగేనండి"

"ఇది చిన్న పోస్టు అది పెద్ద పోస్టు అని చూడక ప్రతిదానికీ అప్లై చెయ్యాలి. మీరు కుర్రాళ్ళు. మీకు తెలీక ఏదేదో అనుకుంటారుగాని అసలు చిన్నదో చిటికెదో ఓ పోస్టులో దూరితే పైన మేమెలాగూ వున్నాంగనుక చలాగ్గా పైకి లాగేస్తాం. అర్థమయ్యిందా నా మాట?"

"అయ్"

శలవు తీసుకువొచ్చేశాడు.

మూడేళ్ళనుంచీ యమ్మెల్యే గారింటి చుట్టూ ఉపగ్రహంలా తిరుగుతూ ఏవోపన్లు చేసి పెడుతూ ఆయన చేత సుత్తి కొట్టించుకుంటూనే వున్నాడు. దానివల్ల ఇంతవరకూ ఒరిగిందేమీలేదు. ఇకపై ఒరుగుద్దన్న ఆశా లేదు.

"ఏదో ప్రాకులాట్టంగానీ తమలాంటి వాళ్ళకి వీళ్ళారికే సాయం చేస్తారా. రాజకీయంగానో ఇతరత్రానో తమకుపయోగపడేవాళ్ళకి చేస్తారుతప్ప.

నిట్టూర్చాడు.

పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తూ అర్ధరాత్రి వరకూ ఎక్కడెక్కడో తిరిగి ఇంటికెళ్ళాడు.

తానేమయ్యాడోనని ఇంట్లోవాళ్ళు వెదుకుతూండటంచూసి సిగ్గుతో చితికిపోయాడు విశ్వం.

ఎప్పుడో ఏడాది క్రిందట అప్లై చేసిన ఉద్యోగానికి రైల్వే సర్వీసు కమిషన్‌వారు పరీక్షనిమిత్తం విజయవాడ రమ్మన్నారు విశ్వాన్ని.

రాఘవయ్యగారెక్కడో అప్పుచేసి తెచ్చిచ్చిన డబ్బుతో విజయవాడ వెళ్ళి ఒక చిన్న లాడ్జిలో చిన్న గది తీసుకుని పుస్తకం విప్పేడు.

"పిలిచినట్టున్నారు మీకేమైనా కావాలా?" అదోలా నవ్వుతూ అడిగాడు లాడ్జి అతను.

"అక్కర్లేదండీ"

"ఫరవాలేదు. బావుంటుంది. ఇక్కడ మీకేం భయంలేదు. పోనీచూసి చెప్పండి అనెళ్ళిపోయాడతడు.

సంగతేమిటో అర్థం కాలేదు. చదువుకోనివ్వకుండా అడ్డు తగుల్తున్నందుకు విసుక్కుంటూ తలుపు వేసేద్దామని లేచాడోలేదో ఓ చిత్రం జరిగింది.

గబుక్కున ఓ అమ్మాయి గదిలోకొచ్చి తలుపువేసింది.

హఠాత్పరిణామానికి నిశ్చేష్టుడయ్యాడు విశ్వం. ఆమెని గుర్తు పట్టి మరింత విస్తుబోయాడు.

ఆమె జడలోని మల్లెలు నవ్వేయ్. ఆమె పెదాలూ నవ్వేయ్. కాని రెంటికీ ఎంతో తేడా!

"మీరు...మీపేరు పుష్పకదండీ?"

ప్రక్కన బాంబుపడ్డట్టు అదిరిపడింది. ఒక్కడుగు వెనక్కివేసినవ్వుగా కంపిస్తూ భయం, భయంగా చూసింది.

"మీకు నేను గుర్తుండన్లెండి. నేను మీ జూనియర్ని. నేను ఇంటర్ చదువుతోంటే మీరు సెకండియర్ డిగ్రీ చదువుతున్నారు. అప్పుడు మీరెక్కువగా రాధ అక్క శ్యామలతో తిరుగుతూండేవారు. మీరూ, శ్యామలామంచి ఫ్రెండ్సని రాధ చాలాసార్లు చెప్పింది. కానీ మీరిక్కడికీ సమయంలో ఇలా రావటం...

అరచేతిలో మొఖందాచుకొని ఏడ్చేసిందామె. పరిస్థితి గ్రహించిన అతడికామెనెలా సముదాయించాలో అర్థం కాలేదు.

"డిగ్రీ చదివిన మీరిలా..."

"చదువుకీ, ఈ నికృష్ట బతుక్కీ సంబంధంలేదండీ. కాని ఆకలికీ దీనికీ బాంధవ్యం వుంది."

అర్థంకానట్టు చూశాడు.

"మా నాన్న బడుగు గుమాస్తా. మేం నలుగురం అక్కచెల్లెళ్ళం. అతి కష్టంమీద మా అక్కకి పెళ్ళి చెయ్యగలిగారు. నాన్నకి మరింత భారం కాకూడదని ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుంటే యన్టీఆర్ ఒక్క కలం పోటుతో నాన్నని రిటైర్ చేసి మమ్మల్ని రోడ్డెక్కించాడు. నాన్న మంచం పట్టారు. అతి కష్టంమీద నేనో బట్టల షాపులో సేల్స్‌గరల్‌గా చేరాను. ఆ గొర్రెతోక జీతం తిండికే చాలక ఇలా ఒళ్ళమ్ముకుంటూ..."బావురుమందామె.

తనే నిర్భాగ్యుడనుకొంటుంటే తనకంటే నికృష్టమైన పరిస్థితిలో వుందామె.

కడుపులో చెయ్యి పెట్టి దేవినట్లనిపించింది.

"గబగబా కళ్ళు తుడిచేసుకుంటూ అందామె." నా గొడవకేం లెండి శ్యామల ఏం చేస్తోంది? పెళ్ళయ్యిందా?

"అయిందండీ, తనుబాగానేవుంది కానీ ఆమె పెళ్ళి అప్పనుండి వాళ్ళు వాళ్ళింకా తేరుకోలేదు."

"అంతేలెండి. అన్నట్టు రాధేం జేస్తోంది? ఇదివరకోసారి విశ్వం అనే కుర్రాడ్ని ప్రేమించాననీ పెళ్ళి చేసుకుంటామని చెప్పింది..."

"ఆ విశ్వం నేనేనండీ"సిగ్గు పడ్డాడు.

"రాధ అదృష్టవంతురాలు. మరి పప్పన్నం ఎప్పుడు పెడతారు?"

"నాకు జాబ్ రాగానే..."

"మంచిదే వస్తుందిలెండి. విష్ యూ గుడ్‌లక్. రాధని అడిగినట్లు చెప్పండి... వద్దు. వద్దు. నేను కన్పించాననే చెప్పొద్దు..." తడబడుతూ వెళ్ళిపోయింది పుష్ప.

ఆమె తలపుల తడి గుండెల్ని బాధతో మెలిత్రిప్పేయ్.

తూర్పుగాలికి చెదిరిన మేఘాల్లా రాధ ఆలోచన రాగానే అదంతా హుష్‌కాకి అయిపోయింది.

రాధ తనని ప్రేమిస్తున్నట్టు చెప్పిందట!

ఎంతో గాఢంగా ప్రేమిస్తేతప్ప ఒక ఆడపిల్ల తన గుండెల్లోని మాటబయట పెట్టదు.

అటువంటి ప్రేమమూర్తినికాదని రాజేశ్వరినో, మరొకర్నో ఎలా పెళ్ళాడగలడు?

అసంభవం!

మర్నాడు కాలేజీ లోపలా బయటా కూడా నేల ఈనినట్టుగా ఉన్న జనాన్ని చూసేసరికి మతిపోయింది విశ్వానికి. తన నెంబరు యాభై ఏడు వేల మీద ఉన్న సంగతప్పుడు గుర్తొచ్చింది.

మొత్తం ఎన్నివేలమంది రాస్తున్నారో. వాళ్ళందర్తో పోటీచేసి నెగ్గుకు రాగలడా?

నిరుత్సాహం వ్యాపించిందతడి నరనరాల్లోనూ.

దానికితోడు పరీక్షలు స్ట్రిక్టుగా జరగలేదు. కొందరు కాపీలు రాశారు. కొందరికి జవాబులు చెప్పబడ్డాయి. మరికొందరు పుస్తకాలు తిరగేసి మరీ రాశారు.

ఇది ప్రతిభకి పరీక్ష కాదు. నిజాయితీకి పరీక్ష అనిపించిందతడికి పరీక్ష జరిగిన తీరు చూస్తుంటే. కానీ ఆ నిజాయితీ మార్కు లేయించిందనీ, ఉద్యోగాలిప్పించిందనీ స్వానుభవం ఎన్నోసార్లు చెప్పింది!

అందుకే గుడ్లనీళ్ళు కుక్కుకుని జాలిగా చూశాడు తోటి అభ్యర్థుల్నీ, దేశాన్నీ!

## 4

"అబ్బ! ఇంతసేపటికా రావటం? నీకోసం ఎదురు చూస్తుంటే కళ్ళు కాయలు కాశాయి కూడాను. కావలిస్తే చూడు" తన కళ్ళని చూపిస్తూ అంది రాధ.

"తుమ్మెద రెక్కలు తప్పకాయలు కన్పించటం లేదే" విశ్వం అన్నాడు.

"కోసుకుని తినేశానుకానీ ఇంత లేటయ్యిందేం! అసలు నాకు తెలీకడుగుతామా ఇంటికాడ తమరు వెలగబెడుతున్న రాచకార్యాలేమిటబ్బా?"

"నేనెంత నిరుద్యోగినైనా నిర్వ్యా



4. ముందుగా వెంట్రుకల్ని దువ్వాలి. తర్వాత వాటిని పైకెత్తి 'బన్' తయారు చేయాలి. చుట్టూ వెంట్రుకల్ని వదులుచేసి అటు తర్వాత వాటిని గట్టిగా పిన్ చేయాలి.

పోరుడ్ని మాత్రం కాను.'' నొచ్చుకున్నాడతడు.

"అదేవిటి విశ్వం. నేనేదో సరదాకంటే..."

"సారీ! ఎందుకో ఈ మధ్య ప్రతి దానికీ ఫీలవుతున్నాను రాధా. ఎవరేమన్నా నా నిరుద్యోగస్థితినీ, నా అభాగ్యత్వాన్నీ ఎత్తిపొడుస్తున్నట్లే అన్పిస్తోంది.''

"పేకేట్ ఈజీ. ఇంతకీ నిన్న రైల్వే సర్వీస్ కమిషన్ పరీక్షలెలా రాసిందీ చెప్పలేదు.''

"షరామామూలే. గీతలో అన్నట్టు నా డ్యూటీ నేను చేశాను.''

"ఈసారి తప్పకుండా సెలక్టవుతావని నాకెందుకో గట్టిగా అన్పిస్తోంది విశ్వం.''

"చూద్దాం. అన్నట్టో న్యూస్. రేపు నేను జాబ్ ట్రయల్స్‌కి హైదరాబాద్ వెళ్తున్నాను రాధా. జాబ్ వచ్చేవరకూ ఈ ఛాయలకిక ఛస్తే రాను.''

"నిజమా?'' తుళ్ళిపడిందామె.

"అవును రాధా. మా అత్త ఆడబడుచు గారబ్బాయి హైదరాబాదులో బి హెచ్ ఇ ఎల్‌లో పన్జేస్తున్నాడు. పదిహేనొందల జీతగాళ్ళే. అతడు మా నాన్నతో నన్నక్కడికి పంపించమనీ, ఏదో దాంట్లో దూర్చేస్తాననీ చెప్పేట్ట. రేపే ప్రయాణం అంటున్నారు మా వాళ్ళు''



5. ఫోటోలో చూపినట్టుగా దువ్వి అవసరమనుకుంటే వలను అమర్చుకోవాలి.

"ఇక్కడుండి ప్రయత్నించకూడదా విశ్వం?''

"లాభం లేదు రాధా. హైదరాబాదులో ఖాళీలెక్కువ. అవకాశాలెక్కువ. ఆఖరికి ఏ ప్రైవేటు కంపెనీలో చేరినా తేలిగ్గా అయిదొందలు సంపాదించుకోవచ్చు. మా వాళ్ళకి భారం కాకుండా వుంటే చాలదా?''

"నిజమే కాని నాకెందుకో దిగులుగా ఉంది విశ్వం.''

"నాకు మాత్రం సంతోషంగా ఉందా చెప్పు? నీకు దూరంగా ఉండాలన్న వూహే భరించలేకపోతున్నాను.

కానీ తప్పదు. నా భవిష్యత్తుదృష్ట్యా మన భవిష్యత్తు దృష్ట్యా ఈ గరళం మింగక తప్పదు.

"అది మహానగరం. ఎన్నెన్నో ఆకర్షణలకి నిలయం.''

నవ్వేడతడు. "మొత్తానికి ఆడబుద్ధి పోనిచ్చుకున్నావుకాదు. ఏ ఆకర్షణలూ ఏ ప్రలోభాలూ నన్ను లొంగదీయలేవుగాని నువ్వు నిశ్చింతగా ఉండు. ఇన్నాళ్ళూ మనం రాసుకు తిరిగినా ఏనాడైనా హద్దు మీరానా? ఇక్కడ లేని, రాని బలహీనతలక్కడెలా వస్తుంది చెప్పు?''

"మత్తివద్దు మహాప్రభో! కరుణించండి''.

"ఆ తప్పుకి శిక్ష జంటగా సినిమా చూట్టం''

"చిత్తం మహారాజా!'' నవ్వింది రాధ.

తనూ శృతి కలుపుతూ "పద'' అన్నాడు.

"ఒక్క నిమిషం'' ఏదో గుర్తురాగా హేండ్‌బ్యాగ్ తెరిచి ఓ వుంగరం తీసి విశ్వం ఎడమచేతి వ్రేలికి తొడగబోతోంటే "ప్రేమచిహ్నం కుడి చేతికే ఉండాలి మేడమ్.'' అని కుడిచేతి వ్రేలికి తొడిగించుకున్నాడు.

"ఇది ప్రేమ చిహ్నమే కాదు, ఏమైనా తప్పు చేస్తోంటే తప్పుగా ప్రవర్తిస్తోంటే నా బదులు హెచ్చరిస్తుంది కూడాను''.

'అయితే మాయా రాధ అన్నమాట. బావుందిగాని మీవాళ్ళు ఉంగరం ఏదని అడిగితే''?

"ఇది మా అక్క నాకిచ్చింది. రెండ్రోజులు పెట్టుకున్నానుగాని నావి లేవి చేతికి బాగుండక తీసేశాను''.

"అవున్నీకు వాచీ లేదుకదూ! నా మొదటి జీతంతో నీకు వాచీ కొని ప్రజెంట్ చేస్తాన్లే. ఇక రాణీగారు బయల్దేరితే బావుంటుంది.''

"మహారాజావారి కోరికని మన్నించాం''.

సరదాగా నవ్వుకుంటూ సినిమాకెళ్ళారు.

అదో పౌరాణిక సినిమా.

కృష్ణుడు కిరీటంతోనే పడుకుంటున్నాడనీ. నారదుడు స్వంతదండేసుకుని తిరుగుతున్నాడనీ, ఒకరు ఆవేశంగా మాట్లాడుతోంటే ప్రక్కవాళ్ళు తాపీగా నిలబడ్డారనీ, కరెంటుందనీ, చచ్చినవాళ్ళు కదిలారనీ, అదనీ, ఇదనీ లోటుపాట్లు బిగ్గరగా చెప్పకుంటూ నవ్వుకుంటూ తామిద్దరూ ప్రత్యేకంగా సినిమా చూస్తున్నట్లు ప్రవర్తించారు.

ఇంటర్వెల్‌లో అటూ ఇటూ చూసిన విశ్వం దృష్టిలో తమ వెనుక వరుసలో కూర్చునున్న రాజేశ్వరీ, ఆమె తల్లీ పడ్డారు.

అతడి మొహం పాలిపోయింది.

తనని చూసి మొహం త్రిప్పేసుకున్న రాజేశ్వరి కళ్ళల్లో ఏదో వెగటు భావం కన్పించి తల్లడిల్లి పోయాడు.

పెళ్ళికాని తన వయస్సులో ఉన్న ఒకమ్మాయి ప్రక్కన కూర్చుని పగలబడి నవ్వేడంటే తనగురించెంత బలహీనంగా అనుకుంటున్నారో! దాని ప్రభావం తన భవిష్యత్తు మీదేవిధంగా పడబోతోందో ఎలాంటి అవకాశం చేజార్చబోతోందో! ప్చ్... బొత్తిగా అనాలోచితంగా ప్రవర్తించాడు.

"సిగ్గుతో, అవమానంతో కుంచించుకుపోయాడు విశ్వం.

మిగతా సినిమా అంతా మౌనంగానే చూశాడతడు. రాధ నవ్వించాలని చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయ్యాయి!

అతడి మెదడులో చెలరేగుతున్న భావ సంచలనం గురించి ఏమాత్రం పసిగట్టినా ఆమె అంత నిశ్చింతగా కూర్చుని సినిమా చూసేదికాదు!

*** *** ***

హైదరాబాద్ ప్రయాణానికన్నీ సర్దేసుకుని సిద్ధమయ్యాడు విశ్వం.

అతడికేదో వెలితిగా, బాధగా, భయంగా, కంగారుగా వుంది. అక్కడెలాంటి అనుభవాలు ఎదురవుతాయోనని ఆందోళనగా ఉంది!

నాసూ వాళ్ళ కోసం పిండి వంటలవీ చేసిచ్చింది తల్లి. భోజనం దగ్గర మొఖవాట పడొద్దంటూ జాగ్రత్తలు చెప్పిందావిడ.

"త్వరగా ఉద్యోగం రాలేదని నువ్వేం బెంగెట్టుకోకురా. రెండ్రోజులాలస్యమైనా తప్పకుండా మంచి ఉద్యోగమొస్తుందిలే. నీకెలాంటి అవసరం వచ్చినా వెంటనే నాకు రాయి. అర్జంటైతే నానునడిగి పుచ్చుకోగాని సిగ్గుపడకు. బస్సులెక్కేప్పుడూ, దిగేప్పుడూ జాగ్రత్తసుమా. ఎవ్వర్తోనూ గొడవపడకు.'' అంటూ చాలా చాలా చెప్పేరు రాఘవయ్యగారు.

ఇన్నాళ్ళూ తనని కోప్పడ్డారనీ, కేకలేశారనీ ఇదవుతూ వచ్చిన విశ్వం తండ్రి మనస్సుని అందులోని ఆర్ద్రతనీ ఆప్యాయతనీ ఇప్పుడు గ్రహించగలిగాడు. అతడి కళ్ళు సజలమయ్యాయి.

"హైదరాబాదు నుంచి నీకేం తేను చెల్లాయ్.'' అవడిగాడు.

"మరేమో అక్కడ ముత్యాలు చవకంట. నాక్కొన్ని తెచ్చి పెట్టన్నయ్యా.''

"ఆ ఏడుకొండలవాడు కరుణించి త్వరగా ఉద్యోగం వస్తే ముత్యాలేమిటే? ఘనంగా మొగుడ్నే తెస్తాడు'' అంది తల్లి.

"ఫీ ఫో'' సిగ్గుపడి పారిపోయిందతడి చెల్లి.

అప్పుడు గుర్తొచ్చింది విశ్వానికి. ఒకటి రెండేళ్ళలో చెల్లికి పెళ్ళి చెయ్యాలనీ, ఆబాధ్యత తన మీదే ఉందనీనూ!

"త్వరగా జాబ్ వస్తే ఫరవాలేదు. రాకపోతే...''

"బస్సుకి టైమవుతోందిరా'' తండ్రి కేక అతడి ఆలోచనకి అడ్డుకట్ట వేసింది.

దిక్కుమొఖం వేసుకుని చూస్తున్న ఇంటిల్లిపాది దగ్గరా శెలవు తీసుకుని తండ్రితోబాటు రిక్షా ఎక్కాడు విశ్వం.

బస్సు రాగానే సామాను సర్దుకుని సీటు చూసుకున్నాడు. రాధ కోసం కలయచూశాడు. కానామె వస్తున్న జాడలేదు!

నిట్టూర్చాడు.

మధ్యాహ్నం రాధ వాళ్ళింటికెళ్ళినప్పుడు ఆమె అక్క శ్యామల తమ ప్రేమ

గురించి కించిత్తు సందేహం వ్యక్తపరిచింది. ఉద్యోగం రాగానే రాధని పెళ్ళి చేసుకుంటాననీ ఎవరడ్డొచ్చినా లెక్క చేసేది లేదనీ నమ్మకంగా చెప్పేడు. అలాగైనా సందేహం ఎందుకొచ్చిందో
అర్థంకాలేదతడికి. రాధ బస్టాండుకి వస్తానంది గనుక అడగొచ్చనుకున్నాడు, కాని టైమవుతోన్నా...

మళ్ళీ ఎన్నాళ్ళకి చూస్తానో అన్న ఇది లేకుండా ఎక్కడ షికార్లు కొడుతోందో!

విసుక్కున్నాడు. ఆమె వస్తే తండ్రికేం సమాధానం చెప్పటమా ఆలోచించ
లేదతడు. అదెంత ప్రమాదకరమో ఊహించలేదతడు.

బెల్ కొట్టాడు కండక్టర్.

అయిష్టంగా బస్సెక్కాడు. యాంత్రికంగా తండ్రికి వీడ్కోలు చెప్పేడు. రాధ కోసం ఆఖరిసారి చూసి నిట్టూర్చాడు.

బస్సెళ్ళిన అయిదు నిమిషాలకి హడావిడిగా వచ్చిన రాధ బస్సెళ్ళిపోయిందన్న నిజం గ్రహించి తల్లడిల్లిపోయింది.

కన్నీళ్ళు ఉబికి వచ్చింది.

ఒక మిత్రురాలు స్లీపింగ్ పిల్స్ మింగిందని తెలిసి ఆసుపత్రికెళ్ళి పరామర్శించొచ్చే సరికి ఆలస్యమైపోయింది.

చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకోవడం మరచిపోయి ఆ చీకట్లో అనంతంగా ఉన్న ఆ రోడ్డువంక చూస్తోంది రాధ తన విశ్వాన్ని తీసుకెళ్తోన్న బస్సు కనిపిస్తుందేమోనని.!

## 5

ప్రప్రథమంగా భాగ్యనగరంలో అడుగు పెట్టిన విశ్వం నగరశోభకీ భవనాల శోభకీ రోడ్ల వైశాల్యానికీ ఆశ్చర్యపడలేదు. ఆనందించలేదు.

కాని అడుగడుగునా కనిపిస్తోన్న ఫ్యాక్టరీలనీ పరిశ్రమలనీ ఇతర సంస్థలనీ ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల్నీ చూసి మహదానందంతో పొంగిపోయాడు.

ఎన్నో లక్షల మందికి ఆశ్రయమిచ్చిన మహానగరం తనకివ్వక పోతుందా అనుకున్నాడు. తన విద్యార్హతలకి తగ్గ చక్కని ఉద్యోగం ఇచ్చి ఆదరిస్తుందనుకున్నాడు నమ్మకంగా.

వాసు రాసిన వివరాలని బట్టి తేలిగ్గానే రామచంద్రాపురంలోని అతడింటికి వెళ్ళేడు.

వాసు స్థితిగతులు చూసి ఆశ్చర్యపడకుండా వుండలేకపోయాడు విశ్వం.

చిన్నప్పుడు అల్లరి చిల్లరిగా తిరిగే వాడు వాసు. యస్సెస్సీ ఫెయిలై చదువుకి నమస్కారం పెట్టి వ్యవసాయంలో దిగాడు. అతడి తండ్రి అభ్యర్థన మేరకు చదువు కొనసాగించమని వాసుకి నచ్చచెప్పాలని చూశాడు కూడా. ఆస్తులు శాశ్వతం కాదనీ చదువు మంచి జీవితం, జీతం, హోదా, గౌరవం ఇస్తుందనెంతో చెప్పేడుగానతడు వినిపించుకోలేదు.

కడకెవరు సలహా ఇచ్చారోగాని ఐటిఐ పూర్తిచేసి విశాఖపట్నంలో అప్రెంటీస్ చేసి బిహెచ్ఇఎల్‌లో చేరాడు. ప్రస్తుతం పదిహేనొందల జీతగాడు. ఆ పైన ఫ్రీ క్వార్టర్సు.

యస్సెస్సీ తప్పి ఐటిఐ చదివిన వాడికి వెంటనే ఉద్యోగం వచ్చింది. చక్కని జీతం వస్తోంది.

యస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ చదివిన వాడికి చిన్న గుమాస్తా ఉద్యోగం కూడా కరుణించటం లేదు.

ఎంత సిటీ!

ఇంత లోపభూయిష్టమైన విద్యావిధానం గురించేమనుకోవాలి? గట్టిగా అడిగితే అది సాంకేతిక విద్య, వృత్తివిద్య అంటూ కబుర్లు చెబుతారు. మరెందుకూ పనికిరాని డిగ్రీ కోర్సు లెందుకో చెప్పరు. ఎందరో విద్యార్థుల అమూల్యకాలమూ డబ్బూ వృథా అయిపోతోందని చెప్పరు.

ఓ ఆంధ్ర పాలకుల్లారా కళ్ళు తెరవండి! నిరుద్యోగుల పాట్లు చూడండి! వాళ్ళకింత ఉపాధి కల్పించే మార్గం చూడండి!

ఆవేశపడ్డాడు ఊరికే.

ఒక్కడివే కూర్చునేం చేస్తున్నావయ్యా వాసు భార్య పార్వతి అడిగింది.

"ఏం లేదు వదినా.." వాసు తనకన్నా చిన్నవాడైనా అతడి పరిస్థితి దృష్ట్యా తనతడి పంచన చేరాల్సి వచ్చిన దృష్ట్యా అతడ్ని అన్నయ్యా అని పిలుస్తున్నాడు విశ్వం.

నీకు తెలుసో లేదోకాని మా పుట్టింటివారు పూర్వం జమిందారులయ్యా.. ఆమె సొరకాయల్ని తరవరా కోస్తోంటే అవహేళనంగా వినసాగాడతడు.

వాసూ పార్వతీ కూడా అతడ్ని అభిమానంగానే చూస్తారు. అయినా అతడా ఇంట్లో ఉక్కిరి బిక్కిరిగా ఫీలవుతున్నాడంటే దానిక్కారణం ఆదీ అంతంలేని పార్వతి సుత్తి కార్యక్రమమే!

రాధా!

ఇక్కడకు వచ్చే ముందు నిన్ను కలుసుకోలేకపోయినందుకెంతో బాధగా ఉంది. నువ్విచ్చిన ఉంగరం నీ ప్రతిరూపంగా నా దగ్గరుందనుకో అయినా నీ ఫోటో కూడా ఉంటే కొండంత ధైర్యంగా ఉంటుంది. పంపిస్తావు కదూ?

ఏలూరు నుంచి ఎంప్లాయ్‌మెంట్ కార్డ్‌ని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ సీనియారిటీ అలాగే ఉంటుంది గనుక త్వరలోనే కాల్ లెటర్ వస్తుందనెంత నమ్మకంగా ఉంది. ఇక్కడెన్నో అవకాశాలుంటాయని నీతో అన్నాను గుర్తుందా? దానికి నిదర్శనం డెక్కన్ క్రానికల్‌లోని వాంటెడ్ కాలమ్సే. రోజూ రెండు మూడిట్లకి అప్లై చేస్తున్నా. ఏదో రాయి తగలక పోతుందా!

మా వాసు సిటీ చూపించాడు. ప్రక్కన నువ్వు లేనందున ఏదో వెలితిగా అనిపించింది. మనిద్దరం జంటగా జంటనగరాల్లో విహరించే శుభ సమయం ఎప్పుడొస్తుందో!

అన్నట్టు మన ప్రేమ విషయంలో మీ అక్కకి తప్ప ఇంకెవ్వరికీ తెలీదనుకుంటాను. ఇప్పుడే అందరికీ చెప్పి టాంటాం వెయ్యడం ఏ బావుంటుంది చెప్పు? మన ప్రేమని కొన్నాళ్ళపాటు గుండెల్లోనే దాచుకుందాం.

ఇంకా ఏదేదో రాసెయ్యాలని ఉంది. కాని మాటలు దొరకటం లేదు. అయినా నా గుండెలు పాడుతున్న ప్రేమగీతాలు నీకు వినిపిస్తున్నాయనే అనుకుంటున్నాను. జవాబు తిరుగుటపాలో వస్తుందని ఆశిస్తూ—

నీ విశ్వం...

ఉత్తరం రాయటం పూర్తిచేసి మరోసారి చదువుకుంటోంటే గదిలో కొచ్చింది పార్వతి "ఉత్తరం ఎవరికి? ఇంటికా?" అంటూ.

"అవునొదినా" నసగా పెడుతూ అన్నాడు.

"ఏం రాశావ్? ఏదీ చూడనీ.

ఆమె చొరవకి విస్తుబోతూ "ఏం లేదు ఏదో మామూలుసోదే" అన్నాడు.



వెంట్రుకల్ని ఒకచోట చేర్చి వాటిని వెనకవైపు పైకెత్తి వాటిని రెండు భాగాలుగా విడదీయాలి. కుడివైపు వెంట్రుకల్ని ఎడమ వైపుకూ ఎడమవైపు వెంట్రుకల్ని కుడి వైపుకూ తెచ్చి వాటిని మెల్లిగా ఉండచుట్టాలి. ఆ విధంగా గుండ్రటి ఉండను చేసి పిన్నులతో దాన్ని గట్టిగా అమర్చుకోవాలి.

'నా రాత నాకే అర్థం కాదొదినా" అంటూ జేబులో పెట్టేసుకున్నాడు. ఆమె మొఖం మాడ్చుకుందామె.

చొక్కా తొడుక్కుంటూ బయట పడ్డాడు విశ్వం.

మరొకళ్ళ ఉత్తరం చదవడానికంత ఉత్సుకతెందుకో తమ గురించేమైనా చెడుగా రాశానని అనుమానమా? ఈ సంఘటనని దృష్టిలో ఉంచుకొని వాసుతో లేనిపోనివి కల్పించి చెప్పదు కదా? అదే జరిగితే ఈ కాస్త నీడ కూడా... కాళ్ళ క్రింది భూమి కంపిస్తున్నట్టు ఫీలయ్యాడు.

## 6

ఒక్కోసారి ఒక్కో పరిచయం జీవితంలో ఊహించనంతటి మార్పులు తీసుకొస్తూంటుంది.

విశ్వం విషయంలోనూ అదే జరిగింది.

లైబ్రరీలో ప్రభాకర్ పరిచయమయ్యాడు. అతడూ నిరుద్యోగే కావడంతో కొద్ది రోజుల్లోనే సన్నిహితులయ్యారు. ఒక రోజునతడు వాళ్ళింటికి ఆహ్వానిం

రచయిత(త్రు)లకు
పాఠకులకు
ఏజెంట్లకు—

# మినీ నవలల పోటీ పథకం

* ఉత్తమ కథలతోపాటు, మంచి 'చిన్న నవలలను అందించడానికి మీ 'జ్యోతి' పూనుకుందని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం. ఇందులో పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజెంట్లు మొత్తం అందరి భాగస్వామ్యం ఉంటుందని తెలియజేస్తున్నాం.

* ఈ పథకంలో మొదట మా ప్రియ యువ పాఠకులు రచయితలకు సంక్షిప్త కథ (సినాప్సిస్)ను ఇస్తారు.

* ఆ 'సినాప్సిస్'కు రచయిత(త్రు)లు సమగ్ర రూపాన్నిచ్చి ఆ చిన్న నవలల్ని మాకు పంపుతారు.

* ఆ నవలల్ని సాహిత్య ప్రియులైన మా ఏజెంట్లలో ఒకరు ఎంపిక చేస్తారు. అలా ఎంపికైన చిన్న నవలలు ప్రతి నెలా మీకు దర్శనమిస్తాయి.

* నవల అరవై అరఠావులు మాత్రమే ఉండాలి.

* కొత్త, పాత, రచయిత(త్రు)ల్లో ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చు.

* పాఠకులొక్కరే కాకుండా రచయిత(త్రు) మిత్రులు (మీరు కూడా మా పాఠకులే కాబట్టి) కూడా తామనుకున్న సబ్జెక్టు మీద 'సినాప్సిస్' రాసి పంపొచ్చు.

* ఎంపిక చేసిన 'సినాప్సిస్'కు 100 రూపాయల పారితోషికం ఇవ్వడం జరుగుతోంది.

ప్రచురించిన మినీ నవలకు 500 రూ. పారితోషికం:

## 'సినాప్సిస్' ఇవ్వండి: నవల రాయిస్తాం:

పాఠకులు: రచయిత(త్రు)లు తమ 'సినాప్సిస్'లను పంపాల్సిన చిరునామా: 'మినీ నవలల పోటీ పథకం' శీర్షికకు:

ఎడిటర్
జ్యోతి (ఇంటింటి మాసపత్రిక) చిక్కడపల్లి, హైదరాబాద్—20

వాడు. కాదన్లేకపోయాడు విశ్వం.

వాళ్ళుంటున్న బ్లాక్ ముందు చిన్న సైజు పూలతోట పెంచారు. కాలనీలో చాలా మంది మొక్కలు పెంచినా ఇక్కడ పెంచిన తీరు ప్రత్యేకంగా ప్రశంసనీయంగా ఉంది.

కర్రల గేటు తోసుకుని లోపలికొస్తోన్న వాళ్ళని చూసి ఒకమ్మాయి మొక్కలకి నీళ్ళు పోస్తోన్నదల్లా చేస్తున్న పని వదలి లోపలికెళ్ళిపోయింది తడబడుతూ.

ఆమె మొఖం కన్పించింది అరక్షణమే అయినా విశ్వం హృదయంలో హత్తుకుపోయింది. తెల్లని చీరలో మెరిసిపోతూ వెన్నెల కన్నెలా వెలిగిపోతూ ఉందా అందాల సుందరి. బంగారానికబ్బిన తావిలా ఉంది యౌవనం మూర్తీభవించిన ఆమె అవయవ సంపద. ఏ మహాశిల్పో తన జీవిత కాలాన్నంతా వెచ్చించి అపూర్వంగా అమోఘంగా సృష్టించిన దేవతా స్త్రీమూర్తిలా ఉంది.

కాని బొట్టులేని ఆమె మోము చంద్రుడు లేని ఆకాశంలా వెలితిగా వెలవెలబోతూ గుండెల్ని పిండుతోంది. ఒక్క క్షణం పాటామె వితంతువేమోననుకున్నా ఆ వెంటనే "చట్టుమని పాతికేళ్ళు కూడా లేని ఈమె వితంతువేమిటి పొరబాటున బొట్టు చెరిగుంటుంది" అని సర్ది చెప్పుకున్నాడు విశ్వం.

"ఆగిపోయారేం? రండి"

ప్రభాకర్ మాటలకి తత్తరపడుతూ అన్నాడు విశ్వం. వస్తున్నా. ఈ పూల మొక్కలూ ఒక పద్ధతిలో అమర్చిన పూలకుండీలూ అవీ చాలా బావున్నాయండీ. అరె గులాబీల్లో ఇన్ని రకాలున్నాయా? బోటనీవాడ్నైనా నమ్మలేకపోతున్నాననుకోండి..

"మా సిస్టర్‌కి గార్డెనింగ్ చాలా ఇష్టం. ఇవన్నీ తనే నాటింది. వాటి సంరక్షణ అంతా తానే చూస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే చంటిపిల్లల్ని సాకినట్టు సాకుతుందనుకోండి'

"అబ్బ చాలా ముచ్చటగా ఉందండీ. పార్కుల్లో కన్పించని ప్రశాంతత ఆహ్లాద వాతావరణం నాకిక్కడ కన్పిస్తోంది"

"గార్డెనింగ్ అంటే మీకిష్టమనుకుంటాను.."

మొక్కల్ని పెంచడం రాదుగాని మొక్కలంటే చాలా ఇష్టం. పూల మొక్కల్ని చూస్తూ ఒంటరిగా కూర్చోవడం ఇంకా ఇష్టం.

"మీ టేస్టూ మా చెల్లెలి టేస్టూ ఒకటేనన్నమాట" నవ్వేడు విశ్వం.

లోపల కూర్చుందాం రండి.

డ్రాయింగ్ రూములో కూర్చున్నారు.

ప్రభాకర్ ఓ ఇంటర్వ్యూ అనుభవాన్ని చెబుతోంటే వింటూ చక్కగా అలంకరించబడ్డ ఆ గదినీ పూసల్తో బటన్స్‌తో స్పాంజితో చేసిన రకరకాల చేతి కళారూపాలనీ పాత గ్రామ్‌ఫోన్ రికార్డుల మీద పెయింట్ చేసిన దృశ్యాల్నీ విస్మయంగా చూడసాగాడు విశ్వం.

వీటన్నిటి వెనుకా ప్రభాకర్ చెల్లెలి హస్తం ఉందని వెంటనే గ్రహించాడు. తను స్వయంగా ఓ కళారూపంలా ఉండటమే గాక అనేక కళల్లో ఆరితేరిన ఆమెని చూడాలనీ పరిచయం చేసుకోవాలనీ ఉవ్విళ్ళూర సాగాడు గాని ప్రభాకర్ ఆమెని పరిచయం చేసే ప్రయత్నమేమీ చెయ్యకపోవడంతో నిరాశగా కూర్చుండి పోయాడు.

ఇంతలో బయటి నుంచి ప్రభాకర్ తండ్రి కామేశ్వరరావు గారొచ్చేరు. పరిచయాలయ్యాక అన్నారాయన "ఇంతకీ ఎవరింటి కొచ్చినట్టు? అంటే మీ వాళ్ళెవరైనా ఇక్కడ పని చేస్తున్నారా?"

అవునండీ మా కజిన్ బ్రదర్ వాసు గారింటికొచ్చానండీ జాబ్ ట్రయల్స్ కోసం. "ఏంటీ వాసు బ్రదరువా? మరి చెప్పవేం. అయితే మా వాడివే నన్న మాట. చాలా సంతోషం. పెళ్లయ్యిందా?

"ఇంకా లేదండీ.."

"అలాగా" తలపంకిస్తూ అన్నారు" మీ బ్రదర్‌కిక్కడ చాలా పలుకుబడి ఉందోయ్. చాలామందితో చాలా రకాల పరిచయాలున్నాయిలే..

తన శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాడండీ..

మరింకా పనవ్వలేదూ? ఆశ్చర్యంగా ఉందే. అతడికున్నవన్నీ పెద్ద స్నేహాలేనోయ్. ఆఫీసర్లతో కలిసి తింటాడు తాగుతాడు పేకాడతాడు. మరి.. మీ బ్రదర్ గురించి నేనేదో అంటున్నానని ఇదవ్వకు. అసలతడి పద్ధతి చెబుతున్నా. ఎక్కడెక్కడ్నుంచో ఇక్కడికొచ్చాం కదా. మనం అన్నవాళ్ళమందరం కలిసుండాలని మన కుల సంఘం ఏర్పాటుచేస్తే అందులో మీ వాడు సరిగ్గా కలవను కూడా కలవడనుకో. మాతో కూడా సరిగ్గా ఉండడు అదేం మనిషో. అని ఆగి విశ్వం మొఖాన్ని పరీక్షగా చూసి అన్నారు కామేశ్వరరావుగారు. కాని ఏ మాట కామాటే చెప్పుకోవాలి. మీ వాడికి ఆఫీసర్లలో బాగా ఇన్ఫ్లూయన్స్ ఉంది. సిటీలోని చాలా మంది కూడా మీ వాడికి బుడ్డిదోస్తులే. అబద్ధం కాదోయ్. అన్నట్టు.. అమ్మాయ్ కరుణా. మన వాళ్ళబ్బాయొచ్చాడు ఏ లేమన్ జ్యూసో తీసుకురామ్మా..

ప్రతి మాటకీ కులాన్ని గుర్తుచేసే ఆయనంటే ఏమంత సదభిప్రాయం కలగలేదు విశ్వానికి. పైగా అందరూ ఇక్కడికి పొట్టచేత బట్టుకునొచ్చిన వాళ్ళే అయినా మళ్ళీ అందులో కులాలూ కుల సంఘాలూ ఏమిటని విస్తుపోయాడు. చదువుకున్నవాళ్ళే ఇలా ప్రవర్తిస్తోంటే ఇంక దేశమే గతి బాగుపడునోయ్ అనుకున్నాడు.

తాము లోపలి కొస్తోంటే కన్పించిన అమ్మాయి ట్రేలో మూడు గ్లాసుల్లో జ్యూస్ పోసి తెచ్చి టీపాయ్ మీద పెట్టి వెళ్ళబోతోంటే కామేశ్వరరావుగారాపారు.

"విశ్వం అనీ మనవాడేనమ్మాయ్. ఆ స్కూలు ప్రక్కన వాసు లేడూ అతగాడి బ్రదర్. ఈమె మా అమ్మాయి కరుణ. ఇంటర్మీడియట్ చదివింది. పెళ్లి కూడా చేశాను. కాని సంవత్సరం తిరక్కుండానే.. ఆయన గొంతు రుద్ధమయ్యింది.. క్షయవల్ల పోయాడు అల్లుడు. పెళ్లికి ముందు క్షయ ఉన్నట్టు మాట మాత్రంగ తెలీనివ్వకుండా మోసం చేశారు...

కళ్ళు తుడుచుకున్నారాయన.

కరుణ లోపలికెళ్ళి పోయింది తలవంచుకుని.

విశ్వానికి తన గుండెల్నెవరో ఉక్కు హస్తాలతో నలిపేస్తున్నట్టు అన్పించింది.

పాతికేళ్ళు నిండని కరుణ అందాల రాశి కరుణ వితంతువా? దేవుడిక్కూడా అసూయ ఎక్కువే కాబోలు. అంచేతే ఆమె అందాన్నీ ఆనందాన్నీ చూళ్ళేకే ఆమె సౌభాగ్యాన్ని కాలరాచేశాడు!

కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నాడతడు. అతడి గుండెలు కరుణయెడ జాలితో నిండిపోయాయ్.



7. ఫోటోలో వున్నట్టుగా పువ్వును వెంట్రుకల్లో తురమాలి.

"దేనికైనా రాతవుండాల్లే.." దిగులుగా అన్నారాయన.

"మళ్ళీ పెళ్లి ప్రయత్నాలేమైనా చెయ్యకపోయారు?"

విశ్వాన్నో అరక్షణం పాటు వెర్రిగా చూసి అన్నారు "చూస్తూనే ఉన్నాం. ఎక్కడా ఏదీ కలిసి రావట్లేదు.."

"కలిసిరాక పోవడమేవిటండీ ఆమెని చూసిన ఎవరైనా ఇట్టే ఎగరేసుకుపోతారు."

"అవుననుకో అయినా కట్నం అదీ కొంచెం ఎక్కువ అడుగుతున్నారు. అయినా చూస్తున్నాన్లే..

చటుక్కున ఆయన బుర్రలో ఓ ఆలోచన మెరిసింది.

" ఈ కుర్రాడు తమ కులస్థుడు. ఎర్రగా బుర్రగా బాగానే ఉన్నాడు. కరుణంటే మోజుగానే ఉన్నట్టున్నాడు. పైగా ఇద్దరికీ ఈడూ జోడూ కూడానూ. తను గట్టిగా ప్రయత్నిస్తే కరుణని చేసుకోకపోడు చూద్దాం. ఓ వలపన్ని నువ ప్రయత్నం మనం చేద్దాం అనుకున్నారు.

నీ పేరూ క్వాలిఫికేషనూ అదీ రాసియ్యి. మన సంఘంలోని అందరికీ చెప్పి ఎక్కడే అవకాశాలున్నా తెలియజేయమంటాను. వాళ్ళు చెయ్యగలిగిన సహాయమంతా తప్పకుండా చేస్తారోయ్. వచ్చే నెలలో మన ఎమ్మెల్యేలనీ

మంత్రిగార్ని పిలిచి సన్మానించాలని మొన్ననే తీర్మానించాం. అప్పుడు పెద్ద వాళ్ళతో చెప్పి నీకదోటి చూపిస్తాన్లే. కులంవాడివి ఆ మాత్రం చెయ్యమూ?

"అలాగేనండి"

"అప్పుడప్పుడూ వస్తూండవోయ్. ఇది నీ ఇల్లే అనుకో. ఎలాంటి సంకోచాలూ పెట్టుకోకు సుమా. ఎంతైనా, ఎక్కడికెళ్ళినా మనం మనం ఒకటేగా. అంచేత మా ఇంటికి మీరు మీ ఇంటికి మేమూ వస్తూ వెళ్తూంటే అందం చందం బంధం బాంధవ్యం ఏమంటావ్?

"అంతే కదండీ" ఇబ్బందిగా నవ్వేదు.

"ఉద్యోగం గురించి నువ్విహ నిశ్చింతగా ఉండవోయ్. నీ బాధ్యత నా భుజాల మీద వేసుకుని నేను చేయిస్తానంటే నమ్ము"

అలాగే నండీ వస్తానండీ" అన్చెప్పి వచ్చేశాడు విశ్వం.

అతడి మనస్సు ఆనందం పట్టలేక దూదిపింజకన్నా తేలికై తేలిపోతోంది.

ఇవాళ అప్సరాంగన అభాగిని అయిన కరుణని చూడటం ఒక కారణమైతే కామేశ్వరరావుగారు తన ఉద్యోగ ప్రయత్నాల్లో సాయపడతానని మాట ఇవ్వటం మరో కారణం.

నాకూ మంచిరోజులు రాబోతున్నాయోచ్ అనుకున్నాడు హుషారుగా ఈల

వేస్తూ ఊగుతూ స్టైలుగా నడుస్తూ విశ్వం.

పొంచివున్న దురదృష్టం గురించి కొంచెం కూడా తెలీదతడికి!

# 7

నాను స్నేహితుడు మాధవరావు తనకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలో పని చేస్తున్న ఓ క్లర్క్ తెలుసనడంతో ఒక ఆదివారం ప్రొద్దుటే అతడ్ని తీసుకుని సిటీకెళ్ళారు నానూ విశ్వనూ.

ఆ గుమాస్తా ఉంటున్న ఇల్లు చిన్నదే అయినా మంత్రిగారింటి ముందుండే జనంలా ఉన్నారు నిరుద్యోగులు.

"వీళ్ళందరికీ సాయం చేస్తాడా లేక ఇదో రకం మోసమా?" అని అనుకోకుండా వుండలేకపోయాడు విశ్వం వాళ్ళందర్నీ చూసి.

కొంచెం సేపటికతడు బయటికొచ్చి మాధవరావుని విష్ చేశాడు.

"నీతో పనిబడివచ్చాం గురూ" మాధవరావన్నాడు.

"ఈ మధ్య మీరు బొత్తిగా కన్పించడం లేదు. ఇలారండి మాట్లాడుకుందాం." అంటూ పెరట్లోకి తీసుకెళ్ళాడు ముగ్గుర్నీ.

"ఇప్పుడు చెప్పండి సంగతేంటో"

"ఇతడు విశ్వం అని మా కొలీగ్ బ్రదర్. గ్రాడ్యుయేట్. ఎంప్లాయ్‌మెంట్లో సీనియారిటీ ఎక్కువగానే ఉంది. నువ్వెలాగైనా హెల్ప్ చెయ్యాలి. తప్పకుండా చేస్తావనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చాను అన్నాడు మాధవరావు అతడికో సిగరెట్ ఇచ్చి తనొకటి ముట్టిస్తూ.

"కాని పరిస్థితి ఇదివరకట్లా లేదు గురూ. ఇప్పుడు రూల్స్ స్ట్రిక్టుగా ఉన్నాయి. ఎక్కువ సీనియారిటీ ఉన్న వాళ్ళని వదిలేసి జూనియర్‌కి కాల్స్ పంపుతోంటే గొడవవుతోంది. వాళ్ళేమైనా పిటిషన్ లాంటిది పెడితే మా పని కాళీయే. ఆ గొడవలోంచి బయట పట్టానికి పై నుంచి క్రింది వరకూ మేపుకి రావాలి. మా ఇబ్బందులు నీకు తెలీందేవుంది గురూ"

"తెల్సులే అయినా నువ్వు తలుచుకుంటే ఎంతలే గాని కాదనకుండా చెయ్యి బాగానే ఇచ్చుకుంటాళ్ళే. ఇదిగో కార్డు"అంటూ కార్డు అందిచ్చాడు.

"సరే నువ్వు చెబుతున్నావు గనుక అలాగే చూస్తాను. కాని పైసలు నిక్కచ్చిగా ఇవ్వాలి గురూ."

"నీకా భయం అక్కర్లేదు. కాల్ వచ్చేక డబ్బులెగరేసే రకాలు కాదు. పోనీ నన్ను హామీగా వేసుకో నాళ్ళివ్వకపోతే నేనిస్తాను"

"నువ్విస్తానంటే ఇంకేం అలాగే చేద్దాం. ముందు రెండొందలిమ్మను. తర్వాత ప్రతికాల్‌కీ మూడొందలవుతుంది. ఆలోచించుకోమను మరి. కింద నుంచి పై దాకా వాటాలుంటాయని నీకు తెలుసుగా."

"డబ్బు గురించాలోచించకు గురూ. కావాల్సింది పని. నువ్వైతే గ్యారంటీ అనేగా నీ దగ్గరికి తీసుకొచ్చాను" అంటూ మాధవరావు సైగ చెయ్యడంతో విశ్వం రెండు వందనోట్లు ఇచ్చాడతడికి.

అతడు దాన్ని గబుక్కునందుకుని దాచేసుకుని నవ్వి అన్నాడు "ఓ నెల్లో మీకు కాల్‌వస్తుంది. స్టేట్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటూ అని లేకుండా పంపమన్నారా?"

"అన్నిట్లకీ పంపండి. ప్రైవేటు కంపెనీలకొద్దు"

జీతం బావుంటే ప్రైవేటు వాటికైనా సరే అందామనుకునే ఆగిపోయాడు విశ్వం. వెంటనే కాల్ పంపేస్తానంటున్నాడు గనుక గవర్నమెంటు జాబ్ అయితేనే మంచిదని ఊరుకున్నాడు.

అతడికి థాంక్స్ చెప్పి వచ్చి ఆ దగ్గర్లో ఉన్న కాకా హోటల్లోకెళ్ళారు.

మాధవరావు చేతులు కడుక్కోడానికి వాష్ బేసిన్ దగ్గరికెళ్ళగానే నాను అన్నాడు "అతడ్ని పరిచయం చేసినందుకు వీడికి మందుపార్టీ ఇస్తానన్నాను. ఒక వంద అవుతుంది. ఇక్కడ్నుంచే కొనుక్కెళదాం రేట్లు తక్కువ వుంటాయ్"

మౌనంగా డబ్బిచ్చి పర్సులోకి చూశాడు విశ్వం. సుమారు యాభై వుంటాయి.

అతడి గుండె ఝల్లు మంది.

ఇంటి దగ్గ నుండి అయిదొందలు తెస్తే మిగిలిందది!

ఇలాగే ఖర్చైతే ఇంకెన్నాళ్ళొస్తుందది?! డబ్బు పంపమని ఇంటికి రాస్తే ఎలా ఎక్కడ్నుంచి తెచ్చి పంపుతారు? మొన్న వచ్చేప్పుడే ఇంట్లో ఉన్న ఒక్కనగా తాకట్టుపెట్టేరు!

త్వరగా ఎంప్లాయ్‌మెంట్ నుండి కాల్ వచ్చి ఉద్యోగం వస్తే బావుండనుకు

ని భారంగా నిట్టూర్చాడు.

ఆ రాత్రే తనింట్లోనే మాధవరావుకి మందు పార్టీ ఇచ్చాడు నాను. ఇంట్లోనే దుకాణం పెట్టడం చూసి పార్వతి ఏం గొడవ చేస్తుందోనని విశ్వం భయపడ్డాడు గాని అమ్లెట్లూ ఫ్రై చేసిన ఎగ్సూ తెచ్చిచ్చి అతడ్ని ఆశ్చర్యాంబుధిలో ముంచేసింది.

తమతోబాటు విశ్వాన్నీ తాగమన్నారు. వద్దన్నాడు విశ్వం.

"నువ్వెక్కడో టీసీ నాటి వాడివని మాకు తెలుసుగాని తాగరా. ఇదేం తప్పు కాదులే కాఫీ త్రాగినట్టే. నీ కోసమనే ఓ బాటిల్ బీరు తెచ్చాం. నీ పాతివ్రత్యానికేం భంగం రాదుగాని కంపెనీ కోసం త్రాగు. లేక పోతే బావుండదురా" అని గ్లాసులో పోసి నాను



8. ముందుభాగంలో వెంట్రుకల్ని కొంచెం విడదీసి వెనుకవైపున్న వాటిని వెనుకకు దువ్వాలి.

అందివ్వడంతో అందుకోక తప్పలేదు విశ్వానికి.

కొన్ని క్షణాలపాటు ఆ బంగారు వర్ణపు ద్రవాన్ని చూసి చూసి త్రాగబోతోంటే అతడి వేలినున్న ఉంగరంలోని రాయి తళుక్కున మెరిసింది కాంతికిరణాలు పడి.

రాధా, రాధ అన్న మాటలూ గుర్తొచ్చాయ్.

తను దిగజారిపోతున్నాడా? పతనానికిది ప్రథమ సోపానమా? మనసే దోలా అయిపోయింది తప్పు చేస్తున్నాన్న భావం నిలువెల్లా ఆక్రమించడంతో.

"నిన్ట్రూ పరీక్షిస్తున్నావ్. విషమేమీ కాదు గాని కళ్ళు మూసుకుని త్రాగెయ్".

ఇక గత్యంతరం లేక "సారీ రాధా ఈ సారికి నన్ను క్షమించు" అనుకుంటూ రెండు గుక్కల్లో త్రాగేశాడు విశ్వం కళ్ళు మూసుకుని.

నోరంతా చేదు! కుంకుడు రసం త్రాగినట్టు వెగటు!

జీడిపప్పు పలుకులు నాలుగు నోట్లో వేసుకుంటూ అనుకున్నాడు. ఇంత వెగటైన ద్రవం కోసం ఇలా పడి ఛస్తారెందుకో!

తల తిరుగుతున్నట్టున్పించడంతో

లేచి వెళ్ళి పడుకున్నాడు విశ్వం.

"గ్లాసు బీరుకే అవుటైపోయాడు గురుడు" అంటూ వాసూ మాధవరావూ పెద్దగా నవ్వుకొని అతడి మీద జోక్స్ కట్ చేస్తూ విస్కీ త్రాగుతూ ఒంటి గంటవరకూ వాగుతూనే ఉన్నారు.

## 8

ఓ కేంద్ర సంస్థలో ఏవో ఖాళీలున్నాయనీ అర్హతలున్న వారు అప్లై చేసుకోవచ్చనీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి దగ్గర
నోటీసు పెట్టారని ఎవరో చెప్పేరు విశ్వానికి. నోటీసు ప్రభాకర్ చూశాడేమో వివరాలు కనుక్కుందామని అతడింటికెళ్ళేడు.

లోపల్నుంచేవో కూనిరాగాలు వినరావడంతో ఆగిపోయాడు. లోపలికెళ్ళి ఆ పాడుకునే వారి ఏకాంతాన్నీ ఆనందాన్నీ భగ్నంచేసేకన్నా వెళ్ళి మళ్ళీ వస్తే మంచిదని వెనుదిరిగాడో లేదో వెళ్ళిపోతున్నారేం? లోపలికి రండీ అని కరుణ పిలిచింది.

ఇంతవరకూ కోయిలలా రాగాలు తీసింది కరుణే అయితే బాగుండ్నను కున్నాడు. ఇప్పుడామే అని తెలిసేసరికి ఆశ్చర్యమూ ఆనందమూ ఒక్కసారే ఉవ్వెత్తున కలిగాయి.

అసలే అందమైన రూపం. దానికి ధీటైన అవయవ సంపద. వాటికి తోడు తీయని కంఠం. హోహో నిజంగా ఆమె అద్భుత స్త్రీయే. కాని.. అన్నీ ఉన్నా ఆయిదోతనం లేని లోటు...
జాలిగా బాధగా ఆమెను చూస్తూండిపోయాడు.

"రండీ"

"ప్రభాకర్ లేడాండీ?"

"లేడండీ. ప్రొద్దుటనగా వెళ్ళాడెక్కడికో ఇంతవరకూ రాలేదు. వచ్చే వేళయ్యింది కూర్చోండి.

లోపలికెళ్ళి కూర్చోక తప్పలేదు. ఆమె టీ తెచ్చిచ్చింది. "మీ నాన్నగారూ వాళ్ళూ లేరాండీ?" "నాన్న వూరెళ్ళారు. అమ్మ ఈ లోకంలోనే లేదు" "ఓ.. అలాగాండీ.. కొంచెం సేపుమౌనం రాజ్యమేలింది. ఊరికే కూర్చోవడం ఇబ్బందిగా అన్పించి అన్నాడు విశ్వం "మీ వారెందులో పని చేసే వారండీ?"

"యల్లైసీలో" ఆమె కళ్ళల్లోకి నీళ్ళు పొంగివచ్చాయ్.

"సారీ మీ వారి జ్ఞాపకాల్ని రేపినట్లున్నాను"

"అది కాదండీ ఆయన నా పాట నెంతగానో మెచ్చుకునే వారు. వీలున్నప్పుడల్లా పాడించుకునే వారు. కాని ఇప్పుడు కనీసం చిన్నగా పాడుకోడానికైనా అర్హత లేకుండాపోయింది. ఆడదాని అయిదోతనానికెంత విలువుందో ఇప్పుడు తెలుస్తోందండీ. భర్త పోతే పువ్వులూ గాజులూ మాత్రమే పోతాయనుకునే దాన్నిదివరకు. కాని పాటలు పాడకూడదనీ సరదాలని చంపేసుకోవాలనీ నవ్వకూడదనీ నలుగుర్లో తిరక్కూడదనీ ఆనందంగా కన్పించకూడదనీ అసలు వీధిలో నిలబడ కూడదనీ ఎన్నో ఎన్నెన్నో ఆంక్షలు! ఎవరైనా పరే తమకి తోచిన ఆంక్ష విధించ వచ్చు వితంతువుల మీద. అంతటి హీన దీన బ్రతుకైపోయింది. ఈ నరకం అనుభవించలేక కాబోలు ప్రతి ఆడదీ సౌభాగ్యవతిగానే మరణించాలని కోరుకుంటుంది.

ఆమె గుండెల్లోని లావా అక్షర రూపం ధరించింది.

"మీరన్నది అక్షరాలా నిజమండీ. నేటి సమాజంలో ఎన్నో అసమానతలూ అంతరాలూ ఉన్నాయ్. అవి సమసిపోయే వరకూ స్త్రీలకే నిరుపేదలకీ కూడా విముక్తి లేదు"

"అయినా మనవాళ్ళలో హిపోక్రసీ ఎక్కువండీ. చెప్పేదొకటి చేసేదొకటీనూ చదువుకున్నవారిలో కూడా సంకుచిత భావాలు పోవడం లేదంటే ఏమనుకోవాలి చెప్పండి? అంతెందుకూ నిన్నగాక మొన్న అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ఎన్నో సభలూ సమావేశాలూ జరిపేరుగాని తామొక్క ఆడదానికి సాయం చేశామని గుండెల మీద చేయివేసుకుని చెప్పమనండెవర్నైనా అంతేనండీ. వాళ్ళక్కావల్సింది స్త్రీజనోద్ధరణ కాదు. ఆ పేరున వచ్చే కీర్తి ప్రతిష్టలు!

అంతెందుకూ ఆ మధ్య పేపర్లో పడిన ఢిల్లీ యువతుల్తో జరిపిన ఇంటర్వ్యూలో వాళ్ళేమన్నారు? వరుళ్ళు కట్నాలు తీసుకోకూడదు గాని వాళ్ళు పెద్ద పెద్ద ఉద్యోగాల్లో వ్యాపారాల్లో చేస్తూండాలట! అలా పై అంతస్తుల్లో ఉన్నవాళ్ళని తమ తల్లిదండ్రులు కొనలేరని కట్నాలు తీసుకోకూడదంటున్నారుగాని ఇంకే కారణమూ ఉండి కాదు. పురుషుడితో సమానంగా ఎదగాలనీ అన్నిట్లా ముందంజవెయ్యాలనీ తన కాళ్ళపై తాను నిలబడాలనీ ఆలోచించడంపోయి తన భర్త గొప్పవాడైతే చాలనీ అతడి హోదా నీడలో గొప్పగా బతికెయ్యాలన్నీ కోరుకొంటోందంటే ఆధునిక మహిళ ఎంత ఎదిగిందో తెలీడం లేదూ?"

ఆమె భావావేశానికి ముగ్ధుడయ్యాడు విశ్వం.

మీ భావాలు చాలా క్లియర్ కట్‌గా ఉన్నాయి. వాటిని కాగితం మీదెందుకు పెట్టకూడదు?"

"నాకూ అప్పుడప్పుడు అలానే అన్పిస్తూంటుందండీ. ఆయన పోయక పట్టుమని పది నిమిషాలు మాట్లాడటం ఇప్పుడే అంటే నమ్మండి. ఎన్నో చెప్పాలనీ బాధని దించుకోవాలనీ అన్పిస్తుంది. కాని వాటిని నాలోనే సమాధి చేసుకోవాల్సిన బయట పెట్టకూడని పరిస్థితి. అందువల్ల కాగితం మీద పెడితే కొంత మనశ్శాంతిగా ఉంటుందేమో అన్పిస్తుంది. కాని మళ్ళీ నేనేమిటీ రాయడమేమిటీ అన్పిస్తూంటుంది"

అలా అనకండి. ఇప్పుడున్న రచయిత్రులంతా మీకన్నా గొప్పవాళ్ళనుకోకండి. చాలామందికి మీకున్నపాటి ఆలోచనా అభ్యుదయ దృక్పథమూ కూడా లేదు. అందువల్ల మీరు తప్పకుండా రాయాలి. దాని వల్ల పాఠకులకీ ప్రయోజనం కలుగుతుంది మీకూ ఒంటరి తనం పోతుంది.

మీరంత అభిమానంతో అంటోంటే ఎలా కాదంటాను. అలాగే రాసి చూపిస్తాను. మీరు చూసి తప్పులు దిద్ది గైడెన్స్ ఇవ్వాలి సుమా.

తప్పకుండానండీ. ఈ మధ్య తగ్గిపోయింది కానండీ ఇదివరకు సాహిత్యమంటె చెవి కోసుకునే వాడ్నండీ. రోజూ లైబ్రరీలో గంటసేపు గడపడం అలవాటు. ఏ పుస్తకం నీ పత్రిక వదిలేవాడ్నికాదు. అప్పట్లో కవితలంటూ ఏదో రాసి కాగితాలు ఖరాబు చేసిన వాడ్నేలెండి నవ్వేడు విశ్వం.

"అలాగా అయితే మీరు కూడా రాయండి"

"ఇప్పటి నా పరిస్థితుల్లో ఏమీ రాయలేనండీ. ఇదంతా సర్దుమణిగేక ప్రశాంతత చిక్కాక అప్పుడేమైనా రాయగలనేమో. నా సంగతలా ఉంచి మీ సంగతి టేకప్ చేద్దాం. రచయితృలనుకునే ప్రతివారూ ముందు ఉత్తమ పాఠకుడు కావాలని నా అభిప్రాయం. అందుచేత వీలైనన్ని ఎక్కువ పత్రికలూ మంచి నవలలూ చదవండి. వాటి పఠనం వల్ల నవలా కథా స్వరూప స్వభావాలు బాగా అర్థమవుతాయి. ఆ తర్వాత స్త్రీల గురించీ వారి సమస్యల గురించీ వారిలో రావాల్సిన మార్పుల గురించీ చిన్న చిన్న వ్యాసాలు రాసి పత్రికలకి పంపండి. ఆ తర్వాత కథలు రాయడం అదే వచ్చేస్తుంది."

అలాగేనండీ మీలాటి వారి స్నేహం దొరికినందుకెంతో ఆనందంగా ఉంది. మీ రుణం తీర్చుకోలేనిది. అసలు ఆడవాళ్ళన్నా అభాగ్యులన్నా మీకెందుకింత సానుభూతి?

నేనూ అభాగ్యుడ్నే గనుక

అంటే?

నిరుద్యోగిని.

"ఓస్ అదా. మొన్న విన్నాలెండి. ఆ మాత్రం దానికింత విరాశపడటం బాగోలేదు. ఇవాళకాకపోతే రేపు వస్తుంది ఉద్యోగం.

"నాలుగేళ్ళ నుంచీ అలాగే అనుకుం



9. మొదట తల దువ్వి ఆ తరువాత వెంట్రుకల్ని ఆరు భాగాలుగా విడదీయాలి. నడిమి భాగాన్ని మధ్యలో చుట్టాలి. మిగతాభాగాల్ని దాని చుట్టూ ఉండలుగా చుట్టి వాటిని పిన్నులతో గట్టిగా అమర్చుకోవాలి.



10. నడుమ ఒక పెద్ద ఉండను చేసి దాని చుట్టూ చిన్న చిన్న ఉండల్ని అమర్చుకుని వాటిని గట్టిగా పిన్ చేయాలి.

టూ ఎదురుచూస్తూ ఉన్నానండీ..

విస్మయంగా అంది మీరు చదవు పూర్తిచేసి నాలుగేళ్ళయ్యిందా?"

"అక్షరాలా నాలుగేళ్ళు"

చాలా దారుణమే

ఈ దేశంలో జరుగుతోన్న సవాలక్ష దారుణాల్లో ఇదొకటి లెండి. అన్నట్టు మీకు నా అభినందనలు.

"ఎందుకు?"

మీ ఇంటిముందో చిన్న ఉద్యానవనం సృష్టించినందుకూ. ఈ రూమ్‌ని చిన్న చిన్న కళాఖండాలతో అలంకరించినందుకూ

"మరీ మునగ చెట్టెక్కించెయ్యకండీ మరి. మా గార్డెన్ మీకు బాగా నచ్చినట్టు అన్నయ్య చెప్పేడు. కాసేగా కూర్చుంటున్నదాన్ని ఆ మాత్రం కూడా చెయ్యలేక పోతే ఇంకెందుకండీ?"

హమ్మయ్య అలా అనకండి. కాళీ వుంటే ఇరుగమ్మ పొరుగమ్మలతో చేరి పోచికోలు కబుర్లు చెప్పడం మన ఆడవాళ్ళ జన్మహక్కు. కాళీవేళల్లో ఇంటిని సర్దుకుందాం అందంగా అలంకరిద్దాం అలంకరణ వస్తువులు తయారుచేద్దాం పూల మొక్కలూ కాయగూరల మొక్కలూ పెంచుదాం అనెంతమంది అనుకుంటున్నారూ ఆచరిస్తున్నారా చెప్పండి? ఏమైనా మన వాళ్ళలో కళాదృష్టి తక్కువండీ. పల్లెల్లో ముగ్గుల మీద మోజన్నా చూపుతారు పట్నాల్లో అదీలేదు. సినిమాలూ సినిమా కబుర్లూ తప్ప మరో విషయం పట్టదు వీళ్ళకి!"

నిజమేలెండి. ఏమైనా మీరు నన్ను అందలం ఎక్కించేస్తున్నారు"

"అర్హత ఉన్నవాళ్ళని అందలం ఎక్కించడంలో తప్పులేదండీ.

"అసల్నేనావాళే మిమ్మల్ని అభినందిద్దామనుకొన్నానుగానీ మీనాన్నగారుండటంతో వీలు పడ్లేదు. అరె చాలా టైమయ్యిందే. ఇక వస్తానండి" లేస్తూ అన్నాడు.

"అన్నయ్య వచ్చేవరకూ ఉండరూ?"

"మా వాసు పిల్లల్ని స్కూలు నుంచి తీసుకు రావాలండీ అయినా తరచూ వస్తుంటానుగా, మీరు మాత్రం ఇవాళ రచనలకి శ్రీకారం చుట్టాలి. రేపొచ్చి చూస్తాను"

"అలాగేనండి గురువుగారూ" నవ్వుతూ వుత్సాహంగా అందామె. "గురువుగారూ అని పిలిస్తే చాలదండీ గురుదక్షిణ కూడా ఇవ్వాలి"

"మీ రడిగిందివ్వటానికి నేనెప్పుడూ సిద్ధమే"

"ఓ.కె. ఆ టైమ్ వస్తుంది. అప్పుడడుగుతాను" బయటికొచ్చేస్తూ అన్నాడు విశ్వం.

# 9

ఉద్యోగం వచ్చేకగాని ఇంటికెళ్ళకూడదని ఇంతకుపూర్వం అనుకున్నా అనుకోకుండా తగిలిన ప్రయాణం వల్ల ఇంటి కెళ్ళాల్సొచ్చింది విశ్వానికి. ఇంట్లో సూట్‌కేస్ పడేసి తిన్నగా రాధా వాళ్ళింటికెళ్ళాడు. ఆమెని కలుసుకోకుండా ఇంకొక్క క్షణమూ వుండలేనన్పిస్తోందతడికి.

రాధ లేదు. కాలేజీనుండింకా రాలేదంది వాళ్ళమ్మ.

అయిదున్నరవుతున్నా ఇంకా రాకపోవడమేమిటబ్బా అనుకుంటూ పార్కు దగ్గరికెళ్ళాడు.

యువకులూ, యువతులూ, పిల్లలూ, వృద్ధులూ ఒంటరిగా జంటలుగా గుంపులుగా ఏర్పడి వుల్లాసంగా కబుర్లు చెప్పుకుంటున్నారు. వాళ్ళనలా చూసేసరికి తనూ రాధా గడిపిన సాయంత్రాలన్నీ గుర్తొచ్చాయ్.

ఆత్రంగా పార్కు నలుమూలలా వెదకి నిరాశపడ్డాడు.

ఏవేవో ఆలోచనలు తలో తోకా లేనివి వుచ్చ నీచం, మంచీ చెడ్డా, వాస్తవం కల్పనా లేని తెలీనివి అతడ్ని తేనెటీగల్లా చుట్టి ముట్టేశాయ్. వాటిని వూరడించ ప్రయత్నిస్తోన్న కొద్దీ రెచ్చిపోసాగాయ్.

ఓ సిమ్మెంటు బెంచీ మీద దిగాలుగా కూర్చున్నాడు విశ్వం. ఇంతలో ఓ అందమైన చిన్న కారుదూసుకు వొచ్చి ఆగిందతడిముందు. ఇంత చక్కని కారు ఏ చక్కని వాడిదబ్బా అని తలెత్తబోతోంటే ఓ అమ్మాయి నవ్వులు పూలజల్లుల్లా కురిసి అతడి వీనులకి విందుచేశాయి.

'ఎవరీ నవ్వుల రాణి?' అని చిస్తుబోతూ కారులోకి చూసిన వాడల్లా చేష్టలు దక్కి చూస్తుండిపోయాడు!

ఆమె ఎవరోకాదు రాధ — తన ప్రేయసి రాధ!

మరో నవ యువకుడి ప్రక్కన కూర్చుని అతడి కార్లో షికారు కొచ్చింది!

రాధ అతడ్ని చూసినా చూడనట్టే ఆ యువకుడితో నవ్వుతూ కబుర్లు చెబుతూ వెళ్ళిపోతోంటే పిచ్చిగా జుట్టు పీక్కున్నాడు విశ్వం. ఆపైన "రాధా" అని పిలిచాడు హీన స్వరంతో.

ఆమె నల్లకళ్ళజోడుని సవరించుకుంటూ ఓ డర్టీ బెగ్గర్‌ని చూసినట్టు చూసి ఆ యువకుడితో స్టైల్‌గా నడిచి వెళ్ళిపోయింది!

వాడిబాణం దెబ్బ తిన్న పక్షి పిల్లలా విలవిల్లాడిపోయాడు. ఏదో గుర్తుకొచ్చి తన వంక చూసుకున్నాడు. బట్టలు మాసి చిరిగి పీలికలై వ్రేలాడుతున్నాయ్! తైల సంస్కారం లేని జుట్టుతో పోటీ పడులోంటి గెడ్డం! కళ్ళు లోతుకుపోయాయ్. చర్మం అస్థిపంజరాని కంటుకుపోయింది! వెరసి తనో నికృష్ట భిక్షగాడిలావున్న నిరుద్యోగి!!

ఆ యువకుడు..? ఆరడుగుల పొడవూ, బలిష్ఠమైనదేహం, ఖరీదైన వస్త్రాలూ, ప్రేమ నిండిన గుండెకాయా జేబుల్నిండా డబ్బూ, అంతులేని ఆస్తీ తనని గాఢంగా ప్రేమించే ముసలి జమిందారిణీ కుక్కలా విశ్వాసంగా మసలే నౌకరూ.. ఇంకా.. ఆడపిల్లల్ని ఇట్టే ఆకర్షించగల అందమూ, పడవలాటి కారూ వీటన్నిటినీ మించి పెళ్లి కాని వాడూనూ!

అందువల్లే రాధ తనని అసహ్యించుకొంటోంది! అతడ్ని కౌగలించుకుంటోంది!

మోసం, దగా! అన్యాయం! దారుణం!

అరిచాడు. ఏడ్చాడు. జుట్టు పీక్కున్నాడు.

అంతా పిచ్చివాడేమోనన్నట్టు చూస్తున్నారు. నవ్వుకుంటున్నారు.

వారి నవ్వుల్నీ, చూపుల్నీ, మాటల్నీ లెక్క చెయ్యకుండా దారిలేని దిక్కుతోచని దారంట చీకట్లోకి వేగంగ నడుస్తున్నాడు. కాదు పరుగెడుతున్నాడు. ముళ్ళు కాళ్ళల్లో దిగబడుతున్నాయ్. పాములు కాటు వేస్తున్నాయ్ పులులు గాండ్రిస్తున్నాయ్. అయినా అతడు భయపడ్డం లేదు. లక్ష్య పెట్టడం లేదు. పళ్ళు నూరుతూ పిడికిళ్ళు బిగిస్తూ కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ నడుస్తున్నాడు... అడవి అదిరేలా గ
స్తూ వడివడిగా నడుస్తున్నాడు...

హఠాత్తుగా మెలకువ వచ్చిం
విశ్వానికి.

ఒళ్ళంతా ముచ్చెమటలు!

తడిసిపోయిన చొక్కాని తీసే
దాంతోనే ఒళ్ళంతా తుడుచుకున్నాడు

అతడి గుండెలింకా వేగంగా కొ
కుంటూనే ఉన్నాయ్.

లేచివెళ్లి గుమ్మం ప్రక్క నుంచి
గ్లాసులోని నీళ్ళు త్రాగేక కొంచెం
స్థిమితపడ్డాడు.

తను రాధకి ఉత్తరం వ్రాసి నె
రోజులైనా సమాధానం రాలేదని ఏదే
వూహించుకుంటూ పడుకున్నందు
వెధవ కలొచ్చిందని సిగ్గుపడ్డాడు. రా
ఎన్నడూ అలాటి పని చెయ్యదనుకు
సరికెంతో ధైర్యం వచ్చింది. అయి
జవాబు రాయలేదంటే ఆ ఉత్త
రాధ కందలేదేమో! లేకపోతే రా
బద్ధకించే మనిషి కాదు. అయితే
వుత్తరం ఏమయ్యింటుంది?

అప్పుడు గుర్తొచ్చింది. పార్వతి
త్తరం చూస్తాననడంతో ఆ కంగా
చిరునామా రాయడం మర్చిపోయి
స్టు చేశాడని!

తన ఫూలిష్‌నెస్‌కి జాలేసింది.

ఇంతవరకూ వుత్తరం రాయలే
రాధ ఏమనుకుంటోందోనని వెంట

ఓ తెల్ల కాగితం తీసుకొని వుత్తరం రాసి మరీ పడుకున్నాడు విశ్వం.

## 10

సెక్రటేరియట్‌లో టైపిస్ట్ పోస్టుకి కాల్ లెటర్ వచ్చింది.

విశ్వం ఆనందానికి అవధుల్లేకపోయాయ్. యాఖంగా పోస్టింగ్ వచ్చేసినంత సంబరంగా వుంది. వెంటనే వాసుతో కలిసి ఎంప్లాయ్‌మెంట్లో పని చేస్తోన్న క్లర్క్‌ని కలిసి అతడి కివ్వాల్సిన ముడుపు చెల్లించి ఏ డిపార్ట్‌మెంట్లోనో ఖాళీలెన్నో వగైరా వివరాలు కనుక్కొనొచ్చారు.

తనకు తెలిసిన వాళ్ళ ద్వారా రికమెండేషన్ చేయిస్తానన్నాడు వాసు.

“చూశావా? ఇన్నేళ్ళ నుంచి నువ్వెన్ని ప్రయత్నాలు చేసినా రాలేదు గాని ఇక్కడి కొచ్చి మూడ్నెల్లవ్వ కుండానే వుద్యోగం వచ్చేసిందంటే ఇదంతా మీ అన్నయ్య వలనే. ఆయన్నీకోసం చాలా కష్ట పడుతున్నారు. చేసిన మేలు మర్చిపోకూడదు మరి” అంది పార్వతి విషయం విని.

ఇప్పుడొచ్చింది కేవలం ఇంటర్వ్యూకి పిలుపు మాత్రమేననీ, వుద్యోగం ఇంకా వచ్చినట్టు కాదనీ చెబుదామనుకుని మానేశాడు “ఈసారి రాక ఎక్కడికి పోతుందిలే” అనుకుని.

తనకు తెలిసిన అన్ని సోర్సెస్ ద్వారానూ ఈ జాబ్‌కి ప్రయత్నించాలనీ, పరిమిత అభ్యర్థులు గనుక పోటీ తక్కువనీ భావించి వాసుతో చెబితే వద్దంటాడనీ అతడ్తో చెప్పకుండా కామేశ్వరరావుగారింటికెళ్ళాడు. విషయమంతా చెప్పి సాయాన్ని అర్థించాడు విశ్వం.

“చాలా సంతోషమోయ్. కాల్ రాగానే తిన్నగా నా దగ్గరికొచ్చి చాలా మంచి పని చేశావోయ్. సెక్రటేరియట్లో మనవాళ్ళు చాలామంది వున్నారు. అందులో ఎవరు తలుచుకున్నా నీ పని అయిపోయినట్లే. మీ బ్రదర్ అర్థం చేసుకోడుగానీ మన కుల సంఘం లాంటి వాటిల్లో బాగా తోడ్పడుతుందోయ్. ఒక అసిస్టెంట్ సెక్రటరీకి నేనో లెటర్ రాసిస్తాను. నువ్వుకూడా చెప్పు. ఇప్పుడు రావాలనే చూశాననీ ఆఫీసు బిమవడంవల్ల రాలేకపోయాననీ రేపో ఎల్లుండో కలుస్తాననీ చెప్పవోయ్. లాంటి విషయాల్లో కాస్త లౌక్యం కూడా ఉపయోగించాలోయ్. ఆయన తప్పకుండా హెల్ప్ చేస్తాళ్ళే” అని లెటర్ రాసిచ్చారు.

“ఇంతకీ ఇంటర్వ్యూ ఎప్పుడన్నావ్?”

‘రేపు ఉదయం పదిన్నరకండి”

“ఆహా. సర్లే ఈలోగా నాకు తెలిసిన మన మంత్రిగారి చెవిలో కూడా ఓ మాట వేస్తాను. అన్ని రకాలగానూ ప్రయత్నించడం మంచిది కదా. ఏమంటావ్?”

“అవునండి”

వారి సంభాషణ మధ్యలో వచ్చిన కరుణ విషయాన్నర్థం చేసుకుని చాలా సంతోషించింది.

“ఈ సిఫారసులవల్ల కాకపోయినా మీ ప్రతిభ వల్ల తప్పకుండా ఆ వుద్యోగం మీకేవస్తుంది” అంది తమ మధ్య పెరిగిన స్నేహాన్ని పురస్కరించుకుని.

ఈమధ్య అంటే తన మాటపై తన ప్రోత్సాహంతో రచనా వ్యాసంగం మొదలు పెట్టేక ఆమె మొఖంలో ఒక విధమైన కళాకాంతీ వుత్సాహం చిందులేస్తుండటం విశ్వమేకాదు కామేశ్వరరావు గారూ గుర్తించారుగానీ ఇద్దరూ రెండురకాల కారణాలు చెప్పకున్నారు!

వారికి తన కృతజ్ఞతలు చెప్పి సిటీకెళ్ళాడు.

న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని శివరావు గారి బ్లాక్‌లోకెళ్ళాడు.

శివరావుగారు లేరు. ఆయన భార్య వుంది. కానామె ఇదివరకట్లా ఫ్రీగా మాట్లాడలేదు. కొంచెం హోదాతో గర్వంగా మాట్లాడినట్టనిపించి ఇదిగా ఫీలయ్యాడతడు.

మాట ఎక్కువగా పొడిగించకుండా వచ్చిన పని సూటిగా చెప్పేడు “రేపు ఇంటర్వ్యూ అత్తా. నేవచ్చి వెళ్ళినట్టు చెప్ప కొంచెం...”

“రేపొద్దుటేనో ఎప్పుడో వచ్చి నువ్వే చెప్పరాదూ. నువ్వు చెబితేనే బాగుంటుందిగా” అందావిడ మిఠాయి కిళ్ళీ నములుతూ కాళ్ళాడిస్తూ.

మరింకేం అన్నేక రేపొద్దుటే వచ్చి కలుస్తానని చెప్పి వచ్చేశాడు విశ్వం.

ఆ రాత్రి అతడు నిద్ర పోలేదు ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూస్తుండిపోయాడు!

ఎట్టకేలకు తూర్పున వెలుగురేఖలు విచ్చుకున్నాయ్.

అప్పటికే విశ్వం స్నానాదులు ముగించి సిద్ధమైపోయాడు. వాసుని లేపి వెళ్ళొస్తానని చెప్పేడు “కంగారు పడకుండా జాగ్రత్తగా ఇంటర్వ్యూ చెయ్యరా. నా ఫ్రెండ్స్ ద్వారా రికమెండేషన్ చేయించాన్లే తప్పకుండా సెలక్టవుతావ్”

“కొంచెం సేపుంటే కాఫీ కాసిద్దును....” అంది పార్వతి లోపల్నుంచే.

“ఫర్వాలేదులే వదినా. వస్తాను”

మరో రెండు గంటలకి శివరావు గారింట్లో అసహనంగా కూర్చుని వున్నాడు వాచీ వంక చూస్తూ విశ్వం.

మరో పది నిమిషాలకి ఆవులిస్తూ లేచొచ్చారు శివరావుగారు.

“తెల్లవారందే వచ్చావేంరా”

విషయమంతా ఏకరువు పెట్టాడు విశ్వం.

“నేను చెబుతాన్లే. ఇంటర్వ్యూ అయ్యాక వచ్చి కనబడు.

ఆ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ పేరేమిటో, ఇంటర్వ్యూ చేసిన వారి పేర్లేమిటో కనుక్కురా”

ఆ మాటలకే పరమానందపడి వచ్చేసి సెక్రటేరియట్‌కి పరుగెత్తాడు కడుపులో కాఫీనీళ్ళైనా పోసుకోకుండా.

అప్పటికే ఇంటర్వ్యూ తాలూకు అభ్యర్థులంతా వచ్చేశారు. మీ క్వాలిఫికేషన్ ఏమిటి? ఎక్స్‌పీరియన్స్ వుందా? రికమెండేషన్ వుందా? అని ఒకర్నొకరు అడుక్కుంటున్నారు. ఆ వివరిది లేదని అంతా అంటున్నా అంతా తమకు వీలైన రీతిలో ప్రయత్నిస్తున్నట్టు అర్థమయ్యింది విశ్వానికి.

అందర్లోనూ ఏదో ఆత్రుత! కంగారు! భయం!

పెదాలార్పుకు పోతోంటే నాలిక తడి చేసుకునే వాళ్ళూ, మాటి మాటికీ టాయిలెట్ రూము కెళ్ళి మొఖానికింత పౌడర్ పులుముకొచ్చే వాళ్ళూ, జనరల్ నాలెడ్జి పుస్తకాలు తిరగేసే వాళ్ళూ, పోస్టుల వివరాల గురించి ఎంక్వయిరీ చేసేవాళ్ళూ. సెలక్టయ్యేట్టు చూడమని దేవుడికి ముడుపులు కట్టే వాళ్ళూ, బాబాల్నీ, ‘అమ్మ’ల్నీ ధైర్యాన్నిమ్మంటూ ప్రార్థించేవాళ్ళు అంతా అదో లోకంలా వుంది. కాని అందరి లక్ష్యమూ ఒక్కటే!

విశ్వానికిది మొదటి ఇంటర్వ్యూ కాకపోవటంతో కాస్త నిబ్బరంగానే వున్నాడనెప్పాలి.

అతడు మొదటిసారిగా మూడేళ్ళ క్రితం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి ద్వారా బస్సు కండక్టర్ పోస్టుకి ఇంటర్వ్యూకి పిలవగా వెళ్ళాడు. పెండింగ్ లిస్ట్‌లో వున్న వాళ్ళు తమకిచ్చేకగాని కొత్త వాళ్ళని పిలవకూడదంటూ కోర్టు నుండి స్టే తెచ్చుకోవడంతో ఆ ఇంటర్వ్యూ అర్థాంతరంగా ముగిసిపోయింది.

తర్వాత ఓ జాతీయ బ్యాంకూ, ఓ ప్రైవేటు బ్యాంకూ గుమస్తా పోస్టులకి నిర్వహించిన పరీక్షల్లో వుత్తీర్ణుడై ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు గానీ అదృష్టం అతడ్ని వరించలేదు.

ఓ దినపత్రికలో సబ్ ఎడిటర్ పోస్టుకీ, ఓ మెడికల్ రిప్రజెంటేటివ్ పోస్టుకీ కూడా ఇంటర్వ్యూ చేయబడ్డాడుగాని అవీ అతడికి రాలేదు.

ఆర్నెల్ల క్రితం ఓ పెద్ద ఫర్మ్ తాలూకు ఆఫీసులో క్లర్క్ పోస్ట్‌కి వైజాగ్ వెళ్ళి వచ్చాడు కాని నెల తిరక్కుండానే రిగ్రేట్ లెటరందుకోవాల్సి వచ్చింది.

ఈ అనుభవాలదృష్ట్యా ఇంటర్వ్యూలో సెలక్ట్ కావడానికి అభ్యర్థి ప్రతిభ గాక ఇతర విషయాలు ముఖ్యపాత్ర ధరిస్తాయన్న నిర్ణయానికొచ్చేశాడు విశ్వం. అంచేతే అన్ని రకాలగానూ ప్రయత్నాలు చేస్తున్నాడు. అన్నీ అనుకూలంగానే వున్నాయి గనుక తనకూడా



**11.** తల ముందుభాగంలోని వెంట్రుకల్ని వెనక్కు దువ్వి వెనకవైపు వాటిని ఒక చోట చేర్చాలి. అటుతర్వాత వాటిని ఆరు భాగాలుగా విడదీసి ఒక భాగాన్ని నడుమ ఉండగా మట్టే మిగతా భాగాల్ని దాని చుట్టూ ఉండలుగా అమర్చుకోవాలి. గట్టిగా పిన్ చేసుకోవాలి.

ఇంటర్వ్యూ బాగా చేస్తే జాబ్ గ్యారంటీ అని చూస్తున్నాడు. వాళ్ళు ప్రశ్నలేస్తే ఫరవాలేదు గాని టైపు చెయ్యమంటే కొంచెం ఇబ్బందేమో! కీబోర్డు మీద వేళ్లు అన్ని ఏళ్ళు అవుతోందని మదన పడుతున్నాడు. నిన్న ఏదో ఇన్‌స్టిట్యూట్‌కెళ్ళి ఓ రెండు గంటల పాటు ప్రాక్టీసు చెయ్యాల్సిందని బాధపడ్డాడు కూడా.

టైము పదకొండున్నర అవుతోంది కాని వాళ్ళ అతీగతీ పట్టించుకున్న వాళ్ళెక్కళ్ళూ లేరు.

అదే డిపార్ట్‌మెంట్లో పని చేస్తోన్న ఓ క్లర్క్‌ని మాటల్లోకి దించాడు మెల్లగా. ఎవర్తో రికమెండేషన్ చేయిస్తే పనవుతుందని ప్రశ్నించాడు.

"టైమండీ టైమునిబట్టి పోతుంటుందంతా. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ మీద సంతకాలైపోయాక డిస్పాచ్ చేసెయ్యబోయే ఆఖరి క్షణాల్లో టైప్‌ మారొచ్చు. ఆర్డర్సు మారొచ్చు. సెక్రటరీచేత చెప్పిస్తేపనవ్వొచ్చు. మంత్రిగారి చేత చెప్పిస్తే భేషుగ్గా అవ్వొచ్చు. ఇక ముఖ్యమంత్రి అయితే లేని పోస్టు క్రియేట్ చేసి మరీ వేసుకుంటారు. అంచేత మన టైమ్‌ బావుండాలి"

"థాంక్యూ"

ఇంకో గంటకి అభ్యర్థుల్ని పిలిచి టైపు స్పీడ్ టెస్ట్ పెట్టారు. ముందు వేళ్ళు వణికి తడబడ్డా తర్వాత టైపు బాగానే చేశాడు విశ్వం. తర్వాత పేరూ వూరూ అడుగుతూ నామకా ఇంటర్వ్యూ చేశారు.

ఆ తరువాత పూర్తవ్వగానే కామేశ్వరరావుగారు లెటర్ రాసిచ్చిన అసిస్టెంట్ సెక్రటరీ దగ్గరికెళ్ళాడు విశ్వం.

"కామేశ్వరరావుగారు పంపారా? వెరీగుడ్. ఆయన బావున్నారా?"

"బాగున్నారండి. ఇవాళో రేపో వచ్చి కలుస్తానన్నారండి"

"సరే. ఇంటర్వ్యూ బాగా చేశావా?"

"చేశానండి"

"నేను ఫోన్ చేసి ఆ సెక్రటరీకి చెబుతాలే"

"థాంక్యూసార్. వస్తాన్సార్"

ఉప్పొంగినవుత్సాహంతో సెక్రటేరియట్ నుంచి బయటబడి శివరావు గారింటి కెళ్ళాడు.

శివరావుగార్లేరు. వుస్సురంటూ కేంటీన్లో భోంచేసి వచ్చి కూర్చున్నాడు ఎప్పటికో ముగ్గురు పెద్ద మనుషుల్తో కలిసొచ్చారాయన. వస్తూనే పేకాట వ మాధిలో కూర్చున్నారు నలుగురూ.

"ఏమిటి విశేషం?" మధ్యలో అడిగారు పేకముక్క తీస్తూ.

ఇంటర్వ్యూ గురించి చెప్పి రికమండ్ చెయ్యమని కోరాడు.

"తప్పుల్లేకుండా టైపు చేశావు కదా? అడిగిన ప్రశ్నలన్నిటికీ సరైన జవాబులిచ్చావు కదా. మెరిట్ కాకపోతే మనం చెప్పకూడదు. మన మాట తీసెయ్యలేక పని చేస్తారనుకో కాని బొత్తిగా ఇలాటి పూర్ కేండిడేట్ గురించి చెప్పేరేవిటి యమ్మెల్యే గారనుకుంటారు కదా?"

తలూపి "అన్నిట్లకీ బాగానే చెప్పానండీ. మీరు కాస్త చెబితే..." అన్నాడు.

"నీకా కపోతే ఇంకెవరికి చెబుతా ప్రా వివరాలన్నీ ఓ కాగితం మీద రాసియ్యి చూద్దాం"

రాసిచ్చి వస్తూ అనుకున్నాడు విశ్వం ఇన్నాళ్ళకి తన జీవితంలో నవోదయం రాబోతోందని!

# 11

తనెళ్ళిన ఇంటర్వ్యూ గురించీ చేసిన ప్రయత్నాల గురించీ తండ్రికి వివరంగా రాసి తప్పకుండా సెలక్టవుతానన్న ఆశాభావాన్ని వ్యక్తపరచి ఓ వంద రూపాయలు పంపించమంటూ వుత్తరం రాశాడు విశ్వం.

దగ్గర్లోని పోస్టాఫీస్‌కెళ్ళి పోస్టు చేసి వస్తోంటే కరుణ ఎదురయ్యింది. ఆమె చేతిలో రెండు కవర్లున్నాయ్.

"హలో" విశ్వం పలకరించాడు.

"నిన్న ఇంటర్వ్యూ బాగా చేశావు కదూ? పార్టీ ఇవ్వాల్సిందే"

"ఇవ్వక తప్పదులెండి. గ్యారంటీగా వస్తుందనుకుంటున్నా"

"కంగ్రాట్యులేషన్స్"

"థాంక్యూ. ఆ కవర్లేమిటి? పత్రికలకి పంపిస్తున్నారా?"

కొంచెం సిగ్గుపడుతూ అంది అవునండీ. అచ్చవుతున్నాయా లేదా అని చూడకుండా రాసేసి పత్రికల మీదకి దండయాత్ర చేయించడం మన కర్తవ్యం అన్నారుగా. అంచేత రోజూ ఏదో ఒకటి రాసేస్తూ పోస్టు చేసేస్తున్నాను. కొన్ని తిరుగుటపాలో వచ్చేస్తున్నాయనుకోండి"

"కొన్నే తిరిగి వస్తున్నాయి అంటే కొన్ని నచ్చబట్టే తిరిగి రావడం లేదన్న మాట. వెల్. వెరీగుడ్ ప్రోగ్రెస్. ఇలాగే రాస్తోంటే మీ చెయ్యిబాగా తిరుగుతుంది. త్వరలోనే పెద్ద రచయిత్రి అయిపోవడం ఖాయం"

"చెయ్యి తిరగటం సంగతేమోగాని చెయ్యి పడిపోతోందండీ ఫెయిర్ చేసేసరికి"

ఆమెతోబాటు తనూ నవ్వేశాడు గట్టిగా.

"ఫర్లేదు. మీరూ పెద్ద జోక్ లేసేస్తున్నారు"

"ఇదంతా మీ చలవే కదా"

"నాదేముందండీ. అగ్గిపుల్లగీశాన్నేను. దాంతో మీరే అంటించుకుని వెలుగుతున్నారు"

"కొన్ని రసాయనిక ప్రక్రియలకి ఆమాత్రం వేడి సరిపోతుందనుకోండి. అలాగని ఆ వేడి లేక పోతే నో యాక్షన్ కదా"

"పోనీ అలాగే అనుకోండి. మీ మెదడులోని ప్రతిభని కప్పిన పొరల్ని తుడిచేశాన్నేను. సరేనా?"

"తుడవటమే కాదండీ ఆయిల్ కూడా పోసి స్టార్ట్ చేశారు"

"బావుంది. నా వీపు మీరూ, మీ వీపు నేనూ గోక్కోవడమేనా?"

ఇద్దరూ మరోసారి హాయిగా నవ్వేసుకున్నారు.

"ఒక్క క్షణం వుండండి పోస్టుచేసి వచ్చేస్తాను" అంటూ పోస్టాఫీసులోకెళ్ళి కవర్లని తూకం వేయించి స్టాంపులంటించి బాక్సులో పడేసి వచ్చింది "పదండి" అంటూ.

ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వస్తోంటే ఓ షాపులో ఉన్న కామేశ్వరరావుగారు వారిని గమనించడం ఆ ఇద్దరూ గమనించలేదు!

ముందుగా కరుణా వాళ్ళిల్లు రావడంతో ఆమె ఆగిపోయింది. అతడు ముందుకు నడిచాడు.

* * * * *

విశ్వం మనస్సంతా అశాంతిగా వుంది. సెక్రటేరియట్ జాబ్ సంగతి తేలలేదు. రాధ దగ్గర్నుంచి వుత్తరం రాలేదు. వాటికి తోడు వాసు భార్య పార్వతి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. బజారు పనులు చెబుతోంది. పిల్లల్ని కాన్వెంటుకి తీసుకెళ్ళమంటోంది. ఇంగ్లీషులో వంటల పుస్తకం చదివి తెలుగులో చెప్పమంటోంది. కొన్నిసార్లు కాయగూరలవీ తెమ్మంటుంది కాని డబ్బులివ్వదు. ఇక విసుక్కోవడాలు సరేసరి.

వీటన్నిటి మధ్యా కాస్త ప్రశాంతంగా వుండేది కరుణ సన్నిధిలోనే. అందువల్ల వీలైనన్ని ఎక్కువసార్లు అతడామె ఇంటికి వెళ్ళడం, ఆమె చదివిన పత్రికల గురించీ, రాసిన కథల గురించీ చర్చించడం చేస్తున్నాడు.

ప్రభాకర్‌కి ఫుడ్ కార్పొరేషన్లో వుద్యోగం రావడంతో నిజామాబాద్ వెళ్లిపోయాడు. కామేశ్వరరావు గారు ఇంట్లో వుండే సమయం తక్కువ. అంచేత వారి స్నేహానికి అడ్డుపుల్ల వేసే వాళ్ళే లేకపోయారు. వాళ్ళూ అలాగే అనుకుంటున్నారుగాని తమ చుట్టూ సంఘం వుందనీ అది వేయి కళ్ళతో తమని నిరంతరం పరీక్షిస్తూ ఏ చిన్న తప్పు దొరికినా ఈటెల్తో దాడి చేస్తుందనీ వాళ్ళు మరచిపోయారు!

అవాళ తప్పనిసరిగా సెక్రటేరియట్ నుంచో రాధ దగ్గర్నుంచో లేక రెండు చోట్ల నుంచీనో జవాబు వస్తుందని పోస్టుమేన్ వచ్చే వరకూ ఆశ



12. ఫోటోలో చూపినట్టుగా శిగకు క్రింది వైపున ఓ పువ్వును తురుముకోవచ్చు.

గా చూసి నిరాశ పడ్డాడు. ఇంట్లో వుండబుద్ధికాక బట్టలేసుకొంటోంటే "లైబ్రరీ కెళుతున్నట్టున్నావ్ బుజ్జీని బాబునీ తీసుకెళ్ళకూడదూ పని చేసుకోనివ్వకుండా విసిగిస్తున్నారూ" అంది పార్వతి.

"అబ్బే అక్కడిక్కాదు వదినా కొంచెం పనుండీ..."

"వుద్యోగం సద్యోగం లేని వాళ్ళక్కూడా ఏం పన్లో ఏం తిరుగుళ్ళో!"

తలొంచుకునొచ్చేశాడు విశ్వం ఆ మాటలు బాణాలతడి హృదయాన్ని తూట్లు పొడుస్తున్నా! అవునుమరి. వాళ్ళ మీద ఆధారపడ్డప్పుడు వాళ్ళేమన్నా ఎలా చూసినా భరించాలి. తనకాళ్ళ మీద తను నిలబడగలిగే రోజొచ్చే వరకూ ఈ నరకం తప్పదు!

ఆలోచిస్తూ అడుగులో అడుగు వేసుకుంటూ కామేశ్వరరావు గారింటి కెళ్ళాడు విశ్వం.

"వచ్చారా? రండిరండి మీ కోసమే ఎదురుచూస్తున్నా. కూర్చోండిప్పుడే వస్తాను" అంటూ గాలిలో తేలుతున్నట్టుగా లోపలికెళ్ళింది కరుణ.

ఆమె మాటలకీ, ప్రవర్తనకీ ఆమెలో వచ్చిన మార్పుకీ అమితాశ్చర్యపడ్డాడతడు. ఇన్నిసార్లు తనొచ్చినా తనని చూడగానే ఆమె మొఖం ప్రఫుల్లమయ్యేమాట నిజమేకాని ఎప్పుడూ ఇలా మీకోసం ఎదురు చూస్తున్నాననలేదు. ఇలా ఆనందంతో తేలిపోతూ పరుగులు పెట్టనూ లేదు. మరింత మార్పుకి కారణమేమై వుంటుంది?

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?"

ఆమె కొత్త అందాలతో అణచుకుందామన్నా అణగని ఆనందంతో మెరిసిపోతుండటం చూసి విస్తుబోతూ అన్నాడు మీ మాటల్లోని సస్పెన్స్ గురించి..." ఇంకా ఏదో అనబోయి అతి చనువు తీసుకుంటున్నానేమో నని ఆగిపోయాడు.

"ఈ స్వీట్ తీసుకోండి సస్పెన్స్ విడిపోతుంది"

"వూహూ. నా మట్టి బుర్ర కేం తట్టడం లేదు"

"మీదే మట్టిబుర్రయితే ఇహ నా బుర్ర సంగతి చెప్పాలా?"

"బుర్రలకథ వదిలేసి విశేషమేమిటో చెప్పండి" "స్వీట్ కొరుకుతూ అన్నాడు.

"మీ వల్ల నేనివాళ నా జన్మలో పొందనంత ఆనందాన్ననుభవిస్తున్నాను"

"ఆ తెల్సిపోయిందండోయ్. మీ కథ అచ్చయ్యింది. యామై కరెక్ట్?"

"మీ రెప్పుడూ కరెక్టేనండీ. కానింకా కథ అచ్చవ్వలేదు. అచ్చవ్వబోతోందని వార్త వచ్చింది.

"కంగ్రాట్యులేషన్స్"

"ఒక వ్యాసం మాత్రం అచ్చయ్యింది" వీక్లీ అందిస్తూ అంది.

"డబుల్ కంగ్రాట్యులేషన్స్"

"నేనే మీకు చెప్పాలి మీ సహాయానికీ, ప్రోత్సాహానికీ"

"ఎలాగైతేనేం శ్రీకారం చుట్టేరు గనుక ఇక మీకు ఢోకా వుండదు. త్వరలోనే మీరు పాఠకుల అభిమాన ఆరాధ్య రచయిత్రి అయిపోవడం ఖాయం. పత్రికల వాళ్ళూ పబ్లిషర్లూ మీ నవలల కోసం క్యూలో నిలబట్టం తథ్యం"

"అదంతా మీ అభిమానం. అంతే తప్ప నేనేమిటీ పెద్ద రచయిత్రి నవడం ఏమిటీ చెప్పండి?"

"మీరా మాటంటే నే నొప్పుకోను"

'సరే ఆ మాట వదిలేస్తున్నాలెండి. ఇదివరకు ఇంట్లో ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ వుంటూ కష్టం మీద పొద్దు పుచ్చేదాన్ని. అటువంటిది మీ సహచర్యంవల్ల సాహిత్యం మీద ఆసక్తి రాయాలన్న తపనా కలగటంతో ఇప్పుడు టైమే చాలటం లేదు. నా కథ అచ్చవుతోందని తెలిశాక భరవాలేదు నేనూ రచయిత్రిని కాగలనన్న ధైర్యం వచ్చింది. దీనికంతటికీ కారణమైన మీకు నా కృతజ్ఞతలెలా చెప్పాలో తెలియటంలేదు"

ఆమె కళ్ళల్లో తనయెడ ఆరాధన భావం మధ్యమధ్య తటుక్కుమని మెరుస్తూండటం గమనించి ఉలిక్కిపడ్డాడు విశ్వం. తను ఆమెలో లేనిపోని ఆశలు కల్పిస్తున్నాడేమోనని సందేహంగా చూశాడో అరక్షణం. అంతలోనే అదంతా తన వూహ అని కొట్టేసుకున్నాడు.

"అదిగో అప్పుడే పెద్ద మాటలు మాట్లాడేస్తున్నారు. నే చెప్పలేదూ మీరు తప్పకుండా పెద్ద రచయిత్రి అవుతారని, అదిసరే ఇప్పుడేం రాస్తున్నారు?" అడిగాడు.

"చెబుతా నొక్క నిముషం" అంటూ లోపలికెళ్ళి ఫ్లాస్కులోని టీ రెండు కప్పుల్లోకి ఒంపి తెచ్చి అతడికో కప్పు అందిచ్చింది.

ఓ కథ ప్లాట్ గురించి దాని ముఖ్యోద్దేశ్యం గురించి చెప్పింది కరుణ. అతడు దాన్ని మార్చాడు. చాలా మార్చాడు ఆఖరికి ముఖ్యోద్దేశ్యాన్నికూడా మార్చాడు. అయినా ఆమె ఏమీ ఇదవ్వలేదు. ఎందుకంటే అతడి మాటంటే ఆమె కెంతో గురి. ఎంత లోప భూయిష్టంగా చెప్పినా అతడి కెదురు చెప్పడం ఆమె కిష్టముండదు. అతడు చెప్పినట్టు నడవటమే ఆమె కెంతో బావుంటుంది.

ఈ సంగతి విశ్వం గమనించడమే కాదు అందుకు చాలా సంతోషించాడు కూడా. ఆమె అంటే ఏదో తెలీని ఇష్టం కూడా కలిగింది. ఆమెలా రాధ ఉండనందుకు కొంచెంగా బాధలాంటిది కలిగింది కూడా.

రాధ ఇతరులతో వాదించినట్టుగానే తనతోనూ వాదిస్తుంది. ఒకవేళ తన వాదం బలహీనంగా కన్పిస్తే ఏకి పారేస్తుందిగాని తన మాటలకి ప్రత్యేక గౌరవం ఇవ్వదు. ఆ పద్ధతి విశ్వానికంతగా నచ్చదు. ఒక్కోసారామెతో వాదించడానికి జంకుతుంటాడుకూడా!

జలపాతంలా తుళ్ళిపడే రాధ ప్రశాంతంగా ప్రవహించే నదిలాంటి కరుణలా వుండివుంటే ఎంత బావుండేదో అనుకున్నాడు విశ్వం.

# 12

పోస్టుమేన్ విశ్వానికి రెండుత్తరాలిచ్చి వెళ్ళిపోయాడు.

ఉద్యోగ ప్రయత్నాల గురించి వివరాలు రాయమంటూ డబ్బు త్వరలో పంపిస్తానంటూ రాశాడు తండ్రి ఒక ఉత్తరంలో.

"నాకూ రాయాలనే వుంది నాన్నా. కాని ఫలానా దానికి అప్లై చేశానని ఇంటర్వ్యూ కెళ్ళానని అదనీ ఇదనీ రాసి వుత్సుకత కలిగించి ఆశ రగిలించి అది రాలేదు ఇంకోటి ప్రయత్నిస్తున్నానంటూ ఏముఖం పెట్టుకుని రాయగలను చెప్పు? నాలాగే మిమ్మల్ని టెన్షన్ లో బంధించడం ఇష్టంలేక ఉత్తరాలు తగ్గించాను నాన్నా" అనుకుంటూ రాధ దగ్గర్నుంచొచ్చిన రెండో ఉత్తరం తెరిచాడు.



13. ఫోటోలో చూపినట్టుగా పువ్వుల్ని రెండో మట్టులో అమర్చుకోవాలి.

సమయానికి బస్టాండు కొచ్చి వీడ్కోలు చెప్పలేకపోయినందుకు చింతిస్తూ ఉత్తరం ఆలస్యంగా రాసినందుకు కోపిస్తూ, ఫస్ట్ క్లాస్ డిగ్రీ వాడివి గనుక త్వరగా వుద్యోగం వస్తుందని ఆశిస్తూ ఉగాది కొస్తావు కదు అంటూ ముగించింది రాధ.

పదే పదే చదివాడా వుత్తరాన్ని. అందులోని ప్రతి అక్షరం తనయెడ ప్రేమను ప్రదర్శిస్తూండటం చూసి తనామధ్య ఏదోలా కలగని వెధవలా ఆలోచించినందుకు సిగ్గుపడ్డాడు. ఎప్పటికీ రాధ తనదే. తామిద్దర్నీ వేరు చేసే వాళ్ళీ లోకంలో లేరుగాక లేరనుకున్నాడు ధృఢంగా.

"ఉత్తరాలొచ్చాయంట ఎక్కడ్నుంచీ" పార్వతి అడిగింది గదిలో కొస్తూ.

"మా నాన్న రాశారు"

"మా గురించేం రాశారేంటీ"

"మరీమరీ అడిగానని చెప్పమన్నారు"

"రెండో వుత్తరం ఎవ్వరాశారు?"

"ఓ ఫ్రెండ్...."

"ఆడా? మగా?"

"మగ స్నేహితుడే. నా ప్రయత్నాలు బాగున్నాయా అంటూ రాశాడు"

"ఆ మాత్రం దానికే ఉత్తరాలు రాయాలా ఇక్కడామాత్రం కనుక్కు



14. తల పక్కగా దువ్వి వెంట్రుకల్ని ఆరు భాగాలుగా విడదీయాలి. రెంటిని విన్నగా రోల్‌చేసి మిగతా వాటిని వాటి మట్టా ఉండలుగా చుట్టాలి. ఉండల్ని పెద్దపిన్‌గా అమర్చుకోవాలి.

నే వాళ్ళు లేనట్టూ!"

ఆవిడ అంతటితో వదిలినందుకు సంతోషించకుండా వుండలేక పోయాడు.

సెక్రటేరియట్ జాబ్‌కి ఇంటర్వ్యూకెళ్ళి దాదాపు నెల కావొస్తోంది గనుక వెళ్ళి కనుక్కుంటే బావుంటుందనుకున్నాడు.

"సిటీ కెళ్తున్నాను వదినా" అన్నాడు పార్వతితో.

"సిటీకా? వుండుండు. ఇదిగో ఈ గాజు అదేవి ఎనిమిది గాజులు తీసుకురా. మొన్న మన ప్రక్కింటి రెడ్డిగారమ్మాయి వేసుకురాలేదూ ఎర్రవి అలాంటి వన్నమాట. సుల్తాన్ బజార్లో అమ్ముతున్నార్ట"

"ఆవిడ గాజులు నేను మాళ్ళేదు..."

"కొత్త ఫేషన్ గాజులంటే వాళ్ళిస్తార్లే..."

తలూపేడు. డబ్బిస్తుందేమోనని మాసి నిట్టూర్చి బయల్దేరాడు. తన దగ్గరున్నవి పన్నెండు రూపాయలే మరి.

సెక్రటేరియట్ లోకెళ్ళడానికి పాస్ కోసం అప్లై చేస్తోంటే తనతో బాటు ఇంటర్వ్యూకొచ్చినతను కన్పించాడు.

"హలో. మన ఇంటర్వ్యూ రిజల్ట్సు వినయ్యాయండీ"

"నేమా, ప్రకాశరావూ చెలక్టయ్యాం. మేం జాయినయ్యి వారం రోజులయ్యింది"

నిరుగారిపోయాడు "అలాగా.. ఇంకా ఖాళీలు...."

"ముందొకటే ఖాళీ అన్నారు. తర్వాతెందుకో ఇద్దర్నీ తీసుకున్నారు. లిష్టుని ఎంప్లాయ్‌మెంట్‌కి త్రిప్పి వంపేశారుకూడా"

ఒంట్లోని శక్తివంతా ఎవరో లాక్కుపోయినట్లు అన్పించింది విశ్వానికి. కళ్ళ ముందు శాఖోపశాఖలుగా విస్తరించిన ఆశావృక్షం కూకటి వేళ్ళతో కూలిపోయింది!

నీరసం, నిస్పృహా ఆవరించగా కొంచెం సేపలాగే నిలుచుండిపోయాడు.

ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళందరికన్నా తను మార్కుల దృష్ట్యా మెరిట్ గనుక, శివరావుగారూ, కామేశ్వరరావుగారూ, వామా తలో చెయ్యి వేస్తానన్నారు గనుక ఆ జాబ్ తనకి తప్పకుండా వస్తుందనుకుంటే అంతా తారుమారై పోయింది!

ఉస్సురంటూ నిట్టూర్చి కళ్ళల్లో వ్రేలాడుతున్న కన్నీటి బొట్లను తుడుచుకుని నీరసంగా నడుస్తూ యమ్మెల్యే క్వార్టర్సు కెళ్ళాడు.

శివరావుగారి పోర్షన్‌కి తాళం వ్రేలాడుతోంది!

'అన్నిటా మక్కెదురే! తన జాతకం ఏమిటోగాని!' గొణుక్కున్నాడు.

సిటీ బస్సెక్కితే గాజులకి డబ్బు సరిపోదేమోనని ఎండలో సుల్తాన్ బజార్ నడిచెళ్ళి నాలుగు చోట్ల మాసి గాజులు కొన్నాడు. బస్సు టిక్కెట్టుకి సరిపడా చిల్లర మాత్రం మిగిలింది!

విశ్వం ఇంటికెళ్ళే సరికి వాసు ఇంట్లోనే వున్నాడు. కాని పలకరించలేదు. మొఖం గంటు పెట్టుక్కూర్చున్నాడు.

భార్యతో పోట్లాడేదో లేక ఇంకేం జరిగిందో అనుకుంటూ పార్వతికి తను కొనుక్కొచ్చిన గాజులిచ్చాడు.

నాటివంక నిరసనగా చూస్తూ "ఇలాంటి చవకరకం గాజులు తెచ్చావేం? ఇవి కాదు నేను తెమ్మంట. తెలిదంటే రెడ్డిగారమ్మాయి గాజులు తెచ్చి మాసి ద్దుముగా. ఛలే వాడివే మొత్తానికి. చదివితే చాలదు. తెలివితేటలుండాలి. వర్లే రేపో ఎల్లుండో వెళ్ళి మార్చేసుకుంరా" అందామె.

కన్నీళ్ళ పర్యంతమయ్యింది విశ్వానికి. మౌనంగా తలూపి తన గదిలోకి వెళ్తోంటే వాసు అన్నాడు "కామేశ్వరరావు గారి ద్వారా ట్రై చేశావుటకదా? అసలు వాళ్ళ దగ్గరకెందుకెళ్ళేవు? వాళ్ళకసలే నేను ఆఫీసర్స్‌తో తిరుగుతానని కుళ్ళు. నేన్నీకు హెల్ప్ చెయ్యనన్నాననీ, అందుకే నువ్వెళ్ళి కామేశ్వరరావుగార్ని బతిమాలావనీ, ఆయన చేస్తానని హామీ ఇచ్చాడనీ అందర్తోనూ చెబుతున్నాడాయన. నేన్నీకు చెయ్యనన్నానా?

తల అడ్డంగా ఊపాడు.

"మరాయనెందుకలా అందర్తోనూ చెబుతున్నాడూ? అసల్నాకు చెప్పకుండా ఆయన దగ్గర కెందుకెళ్ళావ్?"

తలొంచుకున్నాడు విశ్వం.

"బాగానే వుంది వరస. ఇంట్లో ఉంటున్నది కాకుండా ఇంటి పరువు బజార్లో పెడుతోంటే ఇంకేం చెప్పక్కర్లేదు" చేతులూ, మూతీ త్రిప్పింది పార్వతి.

"ఉంటే బుద్ధిగా ఉండు. లేదా వెళ్ళిపోయి వేరేగా ఉండు. నీ ఇష్టమొచ్చినట్లు ఊరేగు. అంతేకాని ఇక్కడుండి నా ప్రెస్టేజీ దెబ్బతినేట్టు ప్రవర్తిస్తే సహించేది లేదు. ఆలోచించుకోమరి" విసురుగా బయటికెళ్ళి పోయాడు వాసు.

తల కొట్టేసినట్లన్పించింది విశ్వానికి.

తనకన్నా చిన్నవాళ్ళు తననన్నేసి మాటలన్నందుకు కాదు. ఈసడించినందుకూ కాదు. తన ప్రమేయం కించిత్తు కూడా లేకుండానే జరిగిపోతున్న సంఘటనలకి!

కామేశ్వరరావుగారేదో సాయం చేస్తానన్నారు గనుక నాలుగు రకాలుగా ప్రయత్నిస్తే తప్పకుండా పనవుతుందని తను ఆశిస్తే పనవ్వలేదు సరికదా మాటవచ్చింది. అయినైనా వాళ్ళ మధ్య విభేదాల్లో తనవిరికించి మాట్లాట్టం ఎందుకు? ఇవేం రాజకీయాలు?

జీవితంలో ప్రప్రథమంగా తుడుచుకున్నా ఆగనన్ని కన్నీళ్ళొచ్చాయి విశ్వానికి!

# 13

పార్వతి పెద్దన్నయ్య పరంధామయ్యగారూ ఆయన భార్యా పెళ్ళీడు కొచ్చిన వారి కూతురు మణీ వచ్చారు వాసూ వాళ్ళింటికి.

హైదరాబాద్‌లోనే ఉంటున్న తోడల్లుడి గృహ ప్రవేశానికి హాజరవడానికని బయల్దేరారు. వస్తో పనిగా వెళ్లైల సంసారాన్నీ, సిటీనీ చూడొచ్చనీ మణికి సంబంధాలు వెతకొచ్చనీ న్రాలోజులు ముందే వచ్చేశారు.

పార్వతి హడావిడికీ, అట్టహాసానికీ లోటు లేదు.

విశ్వం పడక గదిలోంచి వరండాలోకి మారింది. అయినా నొచ్చుకోలేదు. కాని పార్వతీ ఆమె వదినా కూడా తననో పనిమనిషిగా చూస్తూ పనులు చెబుతోంటే ఒళ్ళంతా బ్లేడుతో చీరి కారం పూసినట్టుగా ఉంటోంది.

పరంధామయ్య గారు కాస్త గౌరవంగానే చూస్తున్నారు. మణి రెప్పవెయ్యకుండా చూస్తూంటుంది తినేశాలా విశ్వాన్ని. తన జాగ్రత్తలో తనుండటం మంచిదనుకున్నాడతడా చూపులు మాసి!

వచ్చిన వాళ్ళు ఊరికే ఉండక "అత్త కొడుకూ కాదు, మేనత్త మొగుడూ గాదు. దారే పోయే దానయ్యని తీసుకొచ్చి నెత్తికెత్తుకున్నావేమిటే" అంటూ పార్వతికి ధూపం వేశారు.

"పై మనిషి ఇంట్లో పడితింటే ఇంత ఖర్చవుతుందని ఆయన అనుకోరు. ఊరికే వాళ్ళింట్లో తినటమా అని ఇతగాడనుకోడు. నాకూ చిర్రెత్తుకొస్తోంది వదినా. ఇంకో న్రాలోజులు ఓపిక పట్టేక ఉన్నమాట మొఖాన కక్కేస్తాను" అందామె.

"అదిసరే గాని ఆ అబ్బాయికి మన మణినిచ్చి చేస్తే ఎలా ఉంటుందంటావ్?" పరంధామయ్య గారన్నారు మెల్లగా.

"ఆ ఉద్యోగం సద్యోగం లేనోడికా?! పెళ్ళాన్నెలా పోషించుకోగలడనుకున్నారు? అతగాడికి పిల్లనిచ్చి దాని కొంతు కోసేకన్నా ఏ ముష్టి వెధవకో ఇచ్చి చేస్తే ఇంతన్నం అడుక్కొచ్చైనా దాని కడుపు నింపుతాడు" ఆయన భార్య అంది హేళనగా.

"చాల్లే ఊరుకో. నోటికెంత మాటొస్తే అంత అనెయ్యడమే? నువ్వేదో అనుకుంటున్నావుగాని కూలిన గోడలు కూలినట్టే ఉండిపోవే. ఇవాళ ఉద్యోగం లేదని ఎప్పుడూ

# రీడర్స్ క్యాలెండర్

## ఫిబ్రవరి

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | | | | |

### యువపాఠకులకో విజ్ఞప్తి:

మీ ఫోటోను సెంటర్ స్ప్రెడ్‌లో చూసుకోవాలనుకుంటున్నారా? అయితే 'రీడర్స్ క్యాలెండర్'కు మీ 'బ్లాక్ అండ్ వైట్' ఫోటోను పంపండి. ప్రతి నెలా ఒక రీడర్ ఫోటోనుఎంపిక చేసి ప్రచురిస్తాం. కేబినేట్ సైజు ఫోటోలు మంచి 'ఏంగిల్స్' చూసుకుని మూడు ఫోటోలు పంపండి. ఫోటోల్తోపాటు మీ చిరునామా, సంరక్షకుల హామీ పత్రం తప్పనిసరి.

అమ్మాయిల ఫోటోలకు అమ్మాయి పేరు, ఊరు పేరు మాత్రం ప్రచురిస్తాం.

మీ ఫోటోలు పంపాల్సిన చిరునామా:

JYOTHI (FAMILY MONTHLY)

'జ్యోతి' పాఠకులకో అపురూప కానుక



...టుందా? చదువుకున్న వాడు ఏ రాత రాసినా ఎలాగైనా మారగలడు. ఇంతకీ ఏ ఆలోచనలో ఉన్నావ్ పార్వతీ?"

"మనడిగితే పదివేలకన్నా పైసా ఎక్కువిచ్చినా దండగే" అంది పార్వతి. ఆమెకి ఆ సంబంధం బొత్తిగా ఇష్టం లేదు.

"సరే ఓసారి వాళ్ళూ రెళ్ళి కదులు తాను. మనమైనా ఎక్కువ కట్నాలిచ్చుకోలేం కదా".

అప్పుడు గుర్తొచ్చింది అన్నగారి పరిస్థితి పార్వతికి. నాలుగెకరాల భూమినీ వ్యవసాయాన్నీ నమ్ముకున్న వాళ్ళు. ముగ్గురు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలంటే మాటలా?

"అయితే ఇప్పుడైతేనే తక్కువ కొస్తారన్నయ్యా. మళ్ళీ ఉద్యోగం వస్తే కొండెక్కేస్తారు. ఎలాగూ మా ఇంట్లో ఉంటున్నాడు గనుక మా మాట తీసెయ్యలేరు. ఆయన కూడా చెప్పి అబ్బాయితో ఉత్తరం రాయిస్తారు. నువ్వెళ్ళి వాళ్ళనాన్నని కలుసుకో అన్నయ్యా"

"ఎలాగోలా ఒప్పించి ఆ నాలుగక్షింతలూ వేసెయ్యాలి."

వారి సంభాషణంతా విన్న విశ్వానికి వాళ్ళు తనని వక్రబంధనం చెయ్యబోతున్నారన్న సంగతి అర్థమై పోయింది.

పెళ్ళి సంగతెలా ఉన్నా ముందు సాధ్యమైనంత వెంటనే వాసూ వాళ్ళింట్లోంచి వెళ్ళి పోవాలనుకున్నాడు. ఆ మర్నాడు తన అభిప్రాయాన్ని తండ్రికి తెలియబర్చాడు కూడా.

మర్నాటి నుంచంతా ఎక్కడలేని ఆప్యాయతనీ ఒలకబోస్తోంటే నవ్వుకున్నాడు లోలోపల.

వాసు శెలవు లేదనటంతో హైదరాబాదంతా తిప్పి చూపించాల్సిన బాధ్యత విశ్వం మీద పడింది. కొరికేస్తోన్న మణి చూపుల్నుంచీ, పార్వతిసారకాయ కోతల్నుంచీ తప్పించుకుంటూ స్వంత డబ్బుతో సిటీ బస్సుల్లో తిప్పి అన్నీ చూపించక తప్పింది కాదతడికి!

సిటీలో పని ముగించుకుని వెళ్దామనుకునే సరికి ఆవాళ యూనివర్శిటీలో కాన్వొకేషన్ జరగబోతోందని గుర్తొచ్చింది విశ్వానికి. ఇద్దరు ప్రముఖ శాస్త్రజ్ఞులు కూడా వస్తున్నారనే వార్త పదవడంతో వారి ఉపన్యాసం విందామని వెళ్ళాడు.

అతడెళ్ళే సరికి పట్టాల ప్రదానం అయిపోయింది. ఒక శాస్త్రజ్ఞుడు ప్రసంగిస్తున్నారు. ఆధ్యాత్మిక భావాలనీ, విజ్ఞాన శాస్త్రాన్నీ సమదృష్టితో చూడాలంటూ ఆయన ఉపన్యసించేక కేంద్ర మంత్రిగారు లేచారు.

"మహాజనులందరికీ నా నమస్కారాలు. ఇంత్రకితమే ఎందరో యువతీ యువకులు డిగ్రీలు తీసుకున్నారు. వారిలో యువతులు కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉండటం నిజంగా గర్వకారణం. దేశంలో ప్రతి ఏటా వేలాది మంది బాచిలర్ డిగ్రీలూ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలూ, ఇంకా డిప్లమోలూ తీసుకుంటున్నారు. అందుకు సంతోషమే. కాదనను. కాని వాళ్ళంతా ఉద్యోగాలు కావాలంటే చూపడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో నిరుద్యోగం అనేది ప్రతిదేశంలోనూ ఉన్న విషయం మీకు గుర్తు చేస్తున్నాను. అంచేత డిగ్రీలు తీసుకున్న వాళ్ళు ఉద్యోగార్థం ప్రభుత్వం మీద ఆధారపడకూడదని మనవి చేస్తున్నాను.."

"మరేంజెయ్యాలి?" సభికుల్లోంచి ఎవరో ప్రశ్నించారు గట్టిగా.

"అదే చెప్పబోతున్నాను. చదువులు కేవలం ఉద్యోగార్జనకే గాక విజ్ఞాన సంపాదనకి కూడా అని గ్రహించినప్పుడు సమస్య ఇట్టే విడిపోతుంది. ఇంక బ్రతకడానికెన్నో మార్గాలున్నాయ్. బ్యాంకుల సహకారంతోగాని స్వయంగా గాని పరిశ్రమలు స్థాపించవచ్చు. వ్యాపారాలు చెయ్యొచ్చు. పల్లెటూళ్ళ కెళ్ళి వ్యవసాయం చెయ్యొచ్చు. ఇంకా..."

మన్నే రైతుకి భూమే లేదు మరెవరో అరిచారు.

"అదీ ఒప్పుకుంటున్నాను. అందుకే భూ సంస్కరణలు తీసుకొచ్చి అసమానతలు తొలగించాలనే కృతనిశ్చయంతో ఉన్నాం. అందువల్ల ఇంత్రకితం డిగ్రీలు తీసుకున్న భావి పౌరులంతా ఉద్యోగాల కోసం ప్రభుత్వం మీద ఆధారపడకుండా.."

ఆయన ఉపన్యాసం పూర్తవ్వకుండానే "ఉయ్‌వాంట్ జాబ్స్" అని పది కంఠాలు మ్రోగాయ్.

"మాకుద్యోగాలు కావాలి!" మరికొందరు కలిశారు.

"ఉయ్ వాంట్ జాబ్స్ టు లివ్"

"బ్రతుకు తెరువు చూపించండి"

"నిరుద్యోగాన్ని రూపు మాపలేని అసమర్థ ప్రభుత్వం రాజీనామా చెయ్యాలి!"

"ఉయ్ వాంట్ జాబ్స్. ఉయ్ డోంట్ వాంట్ డిగ్రీ పేపర్స్" స్టేజి మీదకెళ్తూ అరిచారు కొందరు యువకులు.

ఈ డిగ్రీ కాగితాలు మా కొద్దు. తిండి పెట్టే మార్గం చూపండి.

అప్పుడే డిగ్రీలు తీసుకున్న వాళ్ళూ, ఇదివరకే తీసుకున్న నిరుద్యోగులూ అంతా లేచారు. నినాదాలతో హాలు మార్మోగింది.

"నేటి విద్యార్థులే రేపటి నిరుద్యోగులు" "నేటి నిరుద్యోగులే రేపు రైళ్ళ క్రింద తలలు పెట్టే నిర్భాగ్యులు" ఎన్నో వ్యాఖ్యానాలు! మరెన్నో నినాదాలు!

సభ చెదిరిపోయింది.

స్టేజి మీదకెక్కి కొందరు నినాదాలు చేస్తున్నారు. కొందరు డిగ్రీ పట్టాలు చించేస్తున్నారు. మరి కొందరు ఫర్నిచర్ని నాశనం చేస్తున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే అశాంతితో, అసంతృప్తితో, ఆవేదనతో యువత తిరగబడింది!

పోలీసులు లాఠీలతో చొప్పుకొచ్చారు. వారి బూట్ల శబ్దాంతో, లాఠీల విజృంభణతో విద్యార్థుల యువకుల హాహాకారాలతో విశ్వవిద్యాలయం ప్రతిధ్వనించింది!

ఓ నాలుగు దెబ్బలుతిని తప్పించుకుని పారిపోయాడు విశ్వం. కొంతదూరం వెళ్ళి ఆగాడు ఒగరుస్తూ ప్రక్క గోడ మీద నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి ఇవ్వాలి అంటూ రాసి ఉంది.

అటువంటి పరిస్థితిలోనూ అతడికి నవ్వొచ్చింది. నిరుద్యోగ భృతి ఇవ్వనక్కర్లేదు. కనీసం ప్రభుత్వ సంస్థల్లోని ఉద్యోగాలకి అప్లై చెయ్యడానికి 'ఫీజు' వసూలు చెయ్యకుండా చూస్తే అదే పదివేలు!

మరో రెండడుగులేసి ఆగాడు. ఆ విశ్వవిద్యాలయ గోడల్నిండా ఎర్రటి అక్షరాల నినాదాల పరంపర ఆపిందతడ్ని.

"సాయుధ పోరాటమే ఏకైక మార్గం"

"అవినీతిని అందలమెక్కిస్తోన్న ఈ దుష్ట వ్యవస్థని కూకటి వేళ్ళతో పెల్లగించండి"

"గుమస్తాలని తయారుచేసే విద్యావిధానం మారాలి!"

"కసిగా శత్రువు శిరస్సు నరకగలిగినవాడే నేటి హీరో"

"అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపలేరు"

వాటివంకే చూస్తూ ఎంతసేపుండిపోయాడో అతడికే తెలీదు!

## 14

మరో మూడు నెలలు కాలగర్భంలో కలిసి పోయాయిగాని విశ్వం జీవిత గమనంలో ఎలాంటి మార్పూ రాలేదు. ఉద్యోగార్థం అతడెంత చకోర పక్షిలా నిరీక్షిస్తున్నా అది కనుచూపు మేరలో కూడా కన్పించడం లేదు. ఈ మధ్య ఒకటి రెండు ప్రైవేటు కంపెనీల్లో ఏవో చిన్న జాబ్స్‌కి ప్రయత్నించాడు కాని అక్కడా ఆశ్రిత పక్షపాతమే ప్రధాన పాత్ర ధరిస్తూండటంతో నిట్టూర్పు విడిచి రాక తప్పలేదు.

ఆవాళ కామేశ్వరరావు గారి దగ్గరికెందుకెళ్ళేవని వాసు నిలదీసినప్పట్నుంచీ అతడు విశ్వంతో ముభావంగానే ఉంటున్నాడు. పార్వతి ఒక్కోసారి ఒక్కోరకంగా ప్రవర్తిస్తూంటుంది.

వేరే గది తీసుకుని ఉంటానంటే తండ్రి ఒప్పుకోలేదు. ఇన్నాళ్ళూ వాళ్ళ దగ్గరుండి ఇప్పుడు వెళ్ళిపోతే బాగుండదనీ, వాసు కూడా సాయం చెయ్య



15. ముందుభాగంలో 'బఫెట్' చేసుకోవాలి.

16. వెంట్రుకల్తో ఫ్రెంచి ఉండ చేసి పిన్నులతో గట్టిగా అమర్చాలి.



17. ముందుభాగంలో కొంచెం విడదీసి మిగతా వెంట్రుకల్ని వెనక్కు దువ్వుకోవాలి

డనీ, కొంచెం ఓపిక పట్టమనీ రాశారు. డబ్బిస్తే బాగుండదని బియ్యం బస్తాలు రెండు లారీ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపించారు. ఇంట్లో ఎవరూ వద్దన లేదు. పైపెచ్చు సంతోషించినట్లు కన్పించారు.

కరుణ సాన్నిధ్యం అతడ్ని పిలుస్తోన్నా కామేశ్వరరావుగారి కెదురుపడటం ఇష్టంలేక రాకపోకలు తగ్గించాడు.

ఏతావాతా అతడింట్లో ఒంటరిగా ఉండిపోతోంటే పిచ్చి పిచ్చి ఆలోచనలొస్తున్నాయి. ఉద్యోగరాత తన రాతలో లేదు గనుక ఏ దూర ప్రదేశాలకో పారిపోవాలనీ, ఆత్మహత్య చేసుకోవాలనీ ఒక్కోసారి నక్సలైట్ అయి కసితీర్చుకోవాలనీ అన్పిస్తోంది!

అటువంటి సమయంలో తండ్రి దగ్గర్నుంచి ఓ ఉత్తరం వచ్చింది. మురళి చెల్లెలు రాజేశ్వరినిచ్చి పెళ్ళి చేస్తామంటున్నారనీ కట్నం డబ్బు ముందే ఇచ్చి ఉద్యోగ ప్రయత్నాలు గట్టిగా చేస్తామంటున్నారనీ రాసి అతడి అభిప్రాయం రాయమన్నారు.

ఒక్కసారి అతడి గుండె లయ తప్పింది.

తననుకుంటున్నట్టు తను విలువలేనివాడుకాదనీ తనకీ పిల్లనిస్తామంటూ వస్తున్నారనీ వెర్రి సంతోషం కలిగింది. ఆ విలువ తనకైనా, తన [illegible], మరిదేనికైనా మొత్తానికి విలువుంది అదే పదివేలన్పించింది.

ఇప్పుడు మళ్ళీ పిల్లనిస్తామంటూ వచ్చారంటే బహుశా మురళిలానే తనకీ బ్యాంకులో ఉద్యోగం వేయించడానికి...

మురళికి ఉద్యోగం వచ్చిందని తెలిసి వాళ్ళింటికెళ్లినప్పుడు అందంగా సిగ్గుపడ్డ రాజేశ్వరి గుర్తొచ్చింది.. బాగానే ఉంటుంది సుమా. అంతకంటే చాలా చాలా బాగుంటుంది ఉద్యోగం. ఉద్యోగం రాకపోతే వెనక ఆస్తిపాస్తీలేని తన బ్రతుక్కి అర్థం ఉండబోదు!

అంతలో సినిమా హాల్లో తనని అదో రకంగా చూసి తల తిప్పుకున్న రాజేశ్వరి గుర్తొచ్చింది.

ముచ్చెమటలు పోశాయి విశ్వానికి. తననీ, రాధనీ ఆమె చూసింది గనుక సంగతి తండ్రికి చెబితే సంబంధం పోతుందేమో....!

అప్పుడు స్పృహలో కొచ్చాడు విశ్వం. తన ఆలోచనా సరళికి నిశ్చేష్టుడయ్యాడు.

ఏమిటి తనిలా ఆలోచిస్తున్నాడు? రాధని ప్రాణాధికంగా ప్రేమించిన తనేనా ఇలా దిగజారి ఆలోచిస్తున్నాడు? ఈ విషయం రాధకి తెలిస్తే ఎంత అసహ్యించుకుంటుందో!

అలా అని ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నాడు. ఒకవైపు ఉద్యోగమూ దక్కని జీవితమూ— మరో వైపు ప్రేయసీ తన సుఖమూ— ఏది ఔననడం? ఏది కాదనడం?

బుర్ర బద్దలు గొట్టుకున్నాడు. రాధా కావాలి, ఉద్యోగమూ కావాలి. రెండిట్లకీ అంగరందక ఊగిసలాడాడు. కడకెటూ నిర్ణయించుకోలేకపోయాడు.

కొన్ని సమస్యల్ని కాలమే పరిష్కరిస్తుంది. అలాగే ఈ సమస్యని కూడా కాలానికి వదిలెయ్యాలనీ, ఇంటికి తన అభిప్రాయం తెలియజెయ్యకూడదనీ అనుకున్నాడు విశ్వం.

*********

ఫుడ్ కార్పొరేషన్లో పని చేస్తోన్న ప్రభాకర్ సెలవు మీదొచ్చాడు. విశ్వానికింకా జాబ్ రానందుకు విచారం వ్యక్తపరిచి ఆ సాయంత్రం ఇంటికి రమ్మనీ, ఓ బ్రోకర్ ఎడ్రస్సిస్తాననీ పని జరుగుతుందనీ చెప్పేడు.

ఆ సాయంత్రం వాళ్ళింటికెళ్ళేడు విశ్వం. చాన్నాళ్ళ తర్వాత ఆ ఇంటి ఆవరణలో అడుగు పెడుతోంటే ఏదివిటోగా అన్పించింది. కరుణెన్ని ప్రశ్నలేస్తుందో, ఏమంటుందో అనుకుంటూ ముందుకు నడిచాడు. లోపల్నుంచేవో మాటలు వినరావడంతో తలుపు దగ్గరే ఆగిపోయాడు.

"మనం అడిగితే బాగుండదేమో డాడీ. అతడేమైనా అనుకోవచ్చు. అతడు సెన్సిటివ్ మనిషి కూడా" ప్రభాకర్ అన్నాడు.

"ఇదిగా అనుకోవడానికిందులో ఏవుందిరా. ఉద్యోగం సద్యోగం లేకుండా రోడ్లంట తిరుగుతున్న వాడికి మనమ్మాయినిస్తామంటే ఎగిరి గంతెయ్యరూ? మనమ్మాయికి పది పన్నెండు వేల కన్నా ఎక్కువ కట్నం ఇవ్వ లేం గదా. ఉద్యోగ బాధ్యత మనదని చెప్పి ఆడబ్బుతో ప్రయత్నిస్తే తెల్లారేసరికి ఉద్యోగం రాదూ?" కామేశ్వరరావుగారన్నారు కాస్త స్వరం హెచ్చించి.

"అదిసరే కరుణని చేసుకోడానికిష్టపడతాడా అని"

"ఎందుకొప్పుకోడు. మనమ్మాయి వితంతువన్నమాటేగాని అసలతగాడితో కాపురం చేసిందెన్నాళ్లోజులే కదా! అదీగాక విశ్వం తరచూ ఇంటికొచ్చి అమ్మాయితో బాగానే ఉంటున్నాడ్రా"

"నిజమా ?"

"నిజమేరా. ఒకటి రెండుసార్లు నేను చూశాన్లే. వాళ్ళిద్దరూ ఒకరంటే ఒకరు ఇష్టపడుతున్నారంటే నమ్ము. పైగా వాళ్ళిద్దరికీ ఏదో ఉందని రెండు మూడు కుక్కలు మొరుగుతున్నాయి కూడా. మనం త్వరపడి ఆ మూడు ముళ్ళూ వేయించెయ్యడం మనకే, అమ్మాయికీ కూడా మంచిది. విశ్వం కుటుంబం గురించంతా ఎంక్వైరీ చేశాన్లే..."

ఆ పైన విన్లేక వెనుదిరిగాడు. గేటు దగ్గర కూరల బుట్టతో ఎదురయ్యింది కరుణ.

"హమ్మయ్య. ఎన్నాళ్ళకెన్నాళ్ళకి కన్పించారూ. ఇంటికొచ్చి నేవచ్చే వరకూ ఉండకుండా వెళ్ళిపోతున్నారన్న మాట. అయితే వెళ్ళండి. బుంగమూతి పెట్టింది.

"అదికాదండీ. వేరే పని మీద ఒకరింటికెళదామని బయల్దేరాను. పరధ్యానంగా నడుస్తున్నావేమో. కాళ్ళిక్కడికి తీసుకొచ్చేశాయ్" చక్కాతని ప్రయత్నిస్తూ అన్నాడు.

పోన్లెండి. మీకు గుర్తు లేకపోయినా మీ కాళ్ళకైనా గుర్తున్నాం. ఎలాగూ వచ్చారుగా టీ త్రాగి వెళ్దురుగాని రండి.

"ఇప్పుడు కాదండీ మరోసారొస్తాను"

"మీ మాటలు నమ్మను. అసలీ రెండు నెలల్నుండీ మొఖం ఎందుకు చాటేశారో చెప్పండి ముందు"

"మీకు తెలీందేవుంది. ఏవో ప్రయత్నాలూ, పట్టుతప్పి జారటాలూ"

"సర్లెండైతే ఎప్పుడొస్తారు? మీకో చక్కని వార్త చెబుతాను" "రేపు సాయంత్రం వస్తాను" "తప్పక రావాలి సుమా"

తలూపి వడివడిగా నడిచాడు. "ఆ వార్తేమై ఉంటుందబ్బా? కొంపతీసి పెళ్ళిసంగతి కాదు కదా? అని తర్కించుకుంటూ.

అతడు కన్పించినంత సేపూ అలాగే రోడ్డు మీద నిలబడి చూడాలన్పించింది కరుణకి. కాని ఇరుగు పొరుగు గుచ్చి గుచ్చి చూస్తూండటంతో నిట్టూరుస్తూ కదలక తప్పలేదు.

## 15

సీతాఫల్‌మండిలో సిటీ బస్సు దిగి ప్రభాకర్ చెప్పిన గుర్తుల్ని బట్టి రామబ్రహ్మంగారింటికెళ్ళాడు విశ్వం.

గదిలోనూ, బయటా అరడజను మందిదాకా యువకులు బహుశా నిరుద్యోగులున్నారు. ఒకళ్ళేదో ఫైలు తిరగేస్తోంటే, ఒకళ్ళు టెలిఫోన్ డైరెక్టరీ తిరగేస్తోంటే, మిగిలిన వాళ్ళతో బ్రహ్మంగారేదో సీరియస్‌గా లెక్చరిస్తున్నారు. ఆ దృశ్యమూ, గదిలోని ఖరీదైన ఫర్నిచరూ అంతా కిటికీ ద్వారా గమనించాడు విశ్వం.

లోపలికెళ్ళి నమస్కరించాడు.

రావోయ్ రా కూర్చో. పని ఎంత వరకూ అయ్యిందీ. ఎంతో పరిచయమున్న వాడితో మాట్లాడినట్టు మాట్లాడుతోన్న అతడి ధోరణికి విస్తుబోతూ అన్నాడు "నా పేరు విశ్వమండీ. రామచంద్రాపురంలోని ప్రభాకర్‌గారు పంపించారు"

"ఓహో! ప్రభాకరు సింథటిక్

డగ్స్‌లో పని చేస్తున్నాడు కదూ?"

"కాదండీ..."

"కాదూ? అవునందులో కాదులే. బ్యాంకులో... ఏ బ్యాంకంటే..."

"అబ్బే! బ్యాంకులోకాదండీ ఎఫ్‌సిఐలో"

"అవునవును కదూ. మర్చే పోయాను. ఏడాది నుండి చేస్తున్నట్టున్నాడు కౌ వుందట ఉద్యోగం? వాళ్ళకేంలే బస్తాకింత చొప్పున మామూలు ముడుతుంది, మంచి జీతమూ వస్తుంది.."

"అతడికి మూడు నెలల క్రితమే ఉద్యోగం వచ్చిందండి."

"దానికేంలే నీక్వాలిఫికేషన్ ఏవిటీ" మొహం కొంచెం అప్రసన్నంగా మార్చుకున్నాడాయన. అది చూసే కంగారు పడ్డాడు విశ్వం. మిగతా యువకుల ముందు అలా అడ్డు పుల్లలెయ్యకుండా ఉండాల్సిందనుకుంటూ వినయంగా అన్నాడు.

బియస్సీ ఫస్ట్ క్లాసులో పాసయ్యానండీ. పైవు హయ్యర్ కూడా పాసయ్యాను. మీకిక్కడ చాలా పలుకుబడి ఉందనీ మీరు తలచుకుంటే తేలిగ్గా ఉద్యోగం వేయించగలరనీ ప్రభాకర్ చెప్పేడు"

"దాందేవుందిలే. నా లోటు లేకుండా ప్రయత్నిస్తాను. ఆపైన నీ అదృష్టం. క్లాసు కుర్రాడివైనా ఏ జాబూ రాలేదంటే అర్థం చేసుకో. దేనికైనా ఈ రోజుల్లో టైలెం ముఖ్యమోయ్. దాని సంగతి నేను చూసుకుంటాన్లే. ఇదిగో ఈ ఫైల్లో పేపర్ కటింగ్స్ అంటే ఎడ్వర్‌టైజ్‌మెంట్లున్నాయ్. నీక్వాలిఫికేషన్‌కి సరిపోయేవి చూడు. కొంచెం ఎక్స్‌పీరియన్స్ అడిగినా ఫరవాలేదు ఎలాగోలా దొంగ సర్టిఫికెట్లు పుట్టిద్దాం.

విశ్వం ఆ ఫైలు తిరగేస్తోంటే అతడి పక్కనే కూర్చున్నతను "నామాటేం జేశారూ? లెటర్ రాసిస్తారా? మీరొస్తారా?" అనడిగాడాయన్ని.

ఈ మాత్రం దానికి నేనెందుకోయ్ దండుగ. ఆయన్ని నేను బాగా ఎరుగుదున్లే. పెర్సనల్ ఆఫీసరు పేరు.. సవ్.. రావు అనుకుంటాను. టెలిఫోన్ డైరెక్టరీ తిరగెయ్ అందులో ఉంటుంది"

అతడు తిరగేసి "ఆర్.గణేశన్" అన్నాడు.

"అవునవును గణేశనే నోట్లో ఆడుతోందిగాని అవునా కాదా అని సందిగ్ధంలో పడ్డాను. లెటర్ రాసిస్తానుందు"

డ్రాయర్ సొరుగులోంచి లెటర్ పేడ్ తీసి విశ్వానికిచ్చి అన్నారు "నా రైటింగ్ బావుండదు, నువ్వు రాయవోయ్. ఏమని రాస్తావంటే ఈ లెటర్ తెచ్చినతను నాకు బాగా కావాల్సినవాడు. కనుక మీ ఫ్యాక్టరీలో ఫిట్టర్ పోస్టులేమైనా ఉన్నదీ లేనిదీ వివరంగా అన్ని విషయాలూ తెలియజేయవలెను అని రాయి ఇంగ్లీషులో"

విశ్వం రాశాక "అంతా క్లియర్‌గా రాశావు కదా? ఆ క్రింద నా సంతకం కూడా నువ్వే పెట్టేయ్. లెటర్ ఒకరు రాసి సంతకం ఒకళ్ళు పెడితే బావుండదు" అన్నారు బ్రహ్మంగారు.

అయిష్టంగానే ఆయన పేర్రాసి లెటర్ హెడ్‌లోని వివరాలు చూశాడు. అందులో రామబ్రహ్మం, రిటైర్డ్ కేషియర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అని వుంది. డిగ్రీలేమీ లేవు.

ఆశ్చర్యపోయాడు విశ్వం. ఆయనేదో ఆఫీసర్‌గా చేసి రిటైరై ఉంటారనీ, అన్ని ఆఫీసుల్లోని ముఖ్యుల్తో పరిచయాలుండి ఉంటాయనీ, వాటివల్ల పనులు చేయిస్తున్నాడనీ చెప్పేడు ప్రభాకర్. తీరా చూస్తే...!

ఆ ఉత్తరాన్ని కవర్లో పెట్టి అంటించి చిరునామా రాసిచ్చి ఆ కుర్రాడ్ని పంపించేశారు.

"నీక్వాలిఫికేషన్లన్నీ వివరంగా ఓ వైట్ పేపర్ మీద రాసియ్యి. మార్కుల వివరాలు కూడా రాయి" అన్నారాయన విశ్వంతో.

తలూపేడు.

"నీ గ్రూపేమిటీ? సైంటిఫిక్ అసిస్టెంటుగా తీసుకుంటారా?" "కెమిస్ట్రీ మెయిన్ కదండీ తీసుకుంటారండీ"

"మరింకా చూశావేం. నక్కని తొక్కివచ్చుంటావ్. ఎస్.ఎఫ్.సిలో ఖాళీలున్నాయ్. ఇవాళెళ్ళి కనుక్కుందాం. అందులోని ఆఫీసర్లంతా నాకు తెలిసినవాళ్ళే. పైగా సాలరీ అదీ చాలా బాగుంటుంది. దగ్గర దగ్గర వెయ్యి రూపాయలు పైచిలుకొస్తుంది. బస్సు సౌకర్యం ఉంది కనుక హాయిగా ఇక్కడెక్కి ఫ్యాక్టరీ దగ్గర దిగొచ్చు. ఏమంటావ్?"

"అలాగేనండి" పరమానందంతో ఉబ్బితబ్బిబై పోతూ అన్నాడు.

అయితే ఓ గంటలో వెళ్ళి వద్దాం. నాకింకా చాలా పనులున్నాయనుకో. కాని ఆ పోస్టులకెంతో టైము లేదు. వీళ్ళని పంపేసి వెళ్దాం. అన్నట్టు మీది గోదావరి జిల్లా అన్నావు కదూ. అక్కడ

రొయ్యి పప్పు, లంక పొగాకూ బాగా దొరుకుతాయిగా. నాలుగైదు కేజీల పొగాకూ అవీ పంపమని మీ వాళ్ళకి రాసి తెప్పించవోయ్"

"అలాగేనండి"

మరి రెండు గంటలకి మిగిలిన వాళ్ళందర్నీ పంపించేసి భోంచేసి వస్తూ అన్నారు "నువ్వెళ్ళి ఏ టాక్సీనో ఆటోనో పిల్చుకురావోయ్"

తలూపి బయటికొచ్చి పర్సు తీసి చూశాడు విశ్వం. క్రితం రోజునందుకున్న మనియార్డరు తాలూకు వంద రూపాయలున్నాయ్. జాగ్రత్తగా ఖర్చు పెట్టాలనుకుంటూ వెళ్ళి ఆటోని పిల్చుకొచ్చాడు.

టక్ చేసి టై కట్టుకుని ఆఫీసర్లా తయారైన బ్రహ్మంగార్ని మహాశ్చర్యంగా చూశాడు విశ్వం.

ఇద్దరూ ఆటో ఎక్కుతోంటే కొన్ని గంటల క్రితం ఉత్తరం పట్టుకెళ్ళినతనొచ్చాడు.

"ఏమన్నాడ్రా" బ్రహ్మం గారడిగారు.

మీరెవరని అడిగారండి. మీకు బాగా తెలుసంటండి అన్నానండి. ఈయనెవరో నేనెరుగనన్నారండి"

"అన్నాడూ? అంటాడు. వెధవ. చేసిన సాయాన్ని మర్చిపోయే వెధవ వాడు. పోనీ అసలా పోస్టులున్నాయో లేదో అదైనా చెప్పేడా?"

"లేవంటండి"

"సరే రేపురా ఇంకోటి చూద్దాం"

ఆటో కదిలింది.

ఎస్.ఎఫ్.సి సెక్యూరిటీ గార్డు బ్రహ్మంగారి వేషానికి శాల్యూట్ చేశాడు.

విశ్వాన్ని బయటుంచి ఆయన లోపలికి వెళ్ళి పది నిమిషాల్లో తిరిగొచ్చారు.

ఆటో కదిలేక అన్నారు. "నీ అదృష్టం బావుందోయ్. ఆయనొప్పుకున్నాడు. ఎంప్లాయ్‌మెంట్ నుంచి కాల్ తెప్పించుకుంటే సరిపోతుంది. అది కూడా నేను అరేంజ్ చేస్తాన్లే. కాని ఈయన అయిదు వేలడుగుతున్నాడు. అదేమంత ఎక్కువ కాదనుకో. నా ఫ్రెండ్ గనుక అంతటితో ఆగాడు గాని బయటి వాడైతే పదికి తగ్గడు. ఎల్లాగైనా వెయ్యి ఇవ్వాలి వారం రోజుల్లో.

"ఇంటికి ఉత్తరం రాసి తెప్పించుకుంటా..." గాలి తీసిన బుడగలా అయిపోతూ అన్నాడు.

"ఆలస్యం చేస్తే అమృతం విషం అవుతుందోయ్. టీయమ్మో వెయ్యమను. పోస్టుగ్యారంటీ అని రాయి.

తలూపేడు. సికింద్రాబాద్ కామత్ హోటల్లో ఎనిమిది రూపాయల బిల్లు చేశాక విశ్వం డబ్బుల్తో బర్కిలీ సిగరెట్టు పెట్టె, అగ్గి పెట్టె, వక్కపొడి పొట్లం కొని ఒక సిగరెట్టు వెలిగించి అన్నారు "నేనిక్కడో ఫ్రెండ్‌ని కలుసుకోవాలోయ్. హ్యారీలో పర్సు తేవడం మర్చిపోయాను. ఓ హండ్రెడ్ ఇవ్వు తర్వాతిస్తాను"

పచ్చి వెలక్కాయ గొంతులో పడింది. తన పర్సులోని నోట్లు చూశాడు గనుక బావుండదనుకుని యాభై ఉంటుంది సార్ అని ఇచ్చాడు.


ముఖం అప్రసన్నంగా మార్చుకుని అందుకున్నాడాయన.

ఓ నమస్కారం పెట్టి వచ్చేశాడు విశ్వం.

ఆ పోస్టు తనకి తప్పకుండా వస్తుందనీ బ్రహ్మంగారికి చాలా పలుకుబడి ఉందనీ లేక పోతే అంతమంది ఆయన చుట్టూ తిరగరనీ అనుకున్నాడు. కానే



18. వెంట్రుకల్ని ఆరు లేక ఏడు భాగాలుగా విడదీసి వాటిని గుండ్రటి ఉండలుగా అమర్చుకోవాలి. గట్టిగా ఉండేందుకు పిన్నులు ఉపయోగించాలి. కొప్పులో పూలు పెట్టుకోవచ్చు.



19. వెంట్రుకల్ని దువ్వి పైకెత్తి వాటిని మూడు భాగాలుగా విడదీయాలి. పైన రెండు ఉండలు చేసి ఏటవాలుగా అమర్చుకోవాలి. మూడో ఉండను రెండో దాని సమీపంలో ఏటవాలుగా వుండేట్టు చూసుకోవాలి.

దో అనుమానం అతణ్ని తొలుస్తూనే ఉంది. అయినా ఆయన్ని నమ్మడం తప్ప ప్రస్తుత పరిస్థితిలో వేరే దారి లేదు గనుక విషయం వివరిస్తూ ఎలాగోలా డబ్బు పంపమని ఇంటికి ఉత్తరం రాశాడు. ఈ దెబ్బతో తనకి ఉద్యోగం రావటమో, ఇంకెప్పటికీ రాక పోవటమో తేలి పోతుందని కూడా అనుకున్నాడు.

తీరా ఉత్తరం పోస్టు చేశాక అంత డబ్బు ఎక్కణ్నుంచి తేగలరని మధన పడసాగాడు కుటుంబ పరిస్థితి తెలిసిన విశ్వం.

## 16

మీరా రండిరండి. రెండ్రోజుల్లో తప్పకుండా వస్తానని ఇప్పుడా రావటం? అతిశయించిన ఆనందంతో ఆహ్వానిస్తూనే చిరుకోపం ప్రదర్శించింది కరుణ.

ఆ చూపూ ఆ కోపం ఆ నిలబడిన భంగిమా చూసి ముచ్చటపడ్డాడు విశ్వం. మెల్లగా అన్నాడు "మీ అన్నయ్య చెప్పిన బ్రోకర్తో కలిసి ఒక పోస్టు గురించి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. అంచేత.. సారీ...."

"దానికేం లెండి. త్వరగా ఉద్యోగం రావాలని నేనూ భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను"

విస్మయంగా చూశాడు. ఆమె లోపలికెళ్ళబోతోంటే "టీ వద్దండీ" అన్నాడు.

"టీ కాదులెండి" అంటూ వెళ్ళి సేమ్యా తెచ్చిచ్చింది.

"అబ్బో. పెద్ద కథ వున్నట్టుందే. మొదటిది చెప్పండి సస్పెన్స్ భరించలేను" అన్నాడు విశ్వం.

"కథ కాదులెండి" లివో మాస పత్రిక అందించింది చిన్నగా సిగ్గుపడుతూ. విషయమూ చిక మాడనక్కర్లేకుండానే అట్టమీద పెద్ద అక్షరాల్లో వుంది" కరుణగారి కొత్త తరహా నవల— వసంతం వచ్చింది" అని.

అతడికి సంతోషమూ కొద్దిపాటి అసూయాకూడా ఒక్కసారే కలిగాయి.

"ఏవిటి అట్టనే చూస్తున్నారు? ముఖచిత్ర సుందరినా?" నవ్విందామె.

"అదికాదు కాని నవల రాసినట్టు చెప్పలేదేం?"

"పెద్దకథ గురించి మీతో డిస్కస్ చేశానే అదే ఇది. రాశాక మీరే మంటారోనని భయపడి చెప్పలేదు"

"భలేవారే చిన్నపిల్లలా? భయపట్టానికి?"

"ఎంతైనా గురువులు కదా"

"గురువులు కాదు లఘువులే"

ఇద్దరూ హాయిగా నవ్వేశారు.

పత్రిక తిరగేస్తున్నవాడల్లా చివరి పేజీలో "నేను రచయిత్రిని కావడానికి కారకులూ నా గురువూ స్నేహితుడూ అయిన శ్రీ విశ్వంగారికీ నవల భక్తితో అంకితం" అని వుండటం చూసి ఆశ్చర్యంగా చూశాడామె వంక.

ఆమె తలొంచుకుంది సిగ్గుతో. అప్పుడామె ఎంతో అందంగా ముగ్ధ మనోహరంగా కన్పించిందతడికి. ఆ బోసిగా వున్న నుదుటిమీద కుంకుమ రేఖ వెలిగితే మరెంత అందంగా ప్రకృతే సిగ్గుపడేలా వుండేదో అనుకుని నిట్టూర్చాడు.

"మీరిచ్చిన సేమ్యా కన్నా తీయని కబురు చెప్పేరు. వూ— ఇంకేం రాశారూ, రాస్తున్నారూ"

"ఓ నాలుగు కథల్ని ప్రచురణకి తీసుకున్నారు. లిండ్రాలో ఓ కథకి ద్వితీయ బహుమతి వచ్చింది"

"కంగ్రాట్యులేషన్స్. ప్రొసీడ్. ఇంకాగొద్దు. ఈ వేడిలో స్పీడుగా పదో పాతికో నవలలు లాగించెయ్యండి"

"ఒక నవల రాశాను. మీ ఆశీర్వాదం వుంటే ఇంకా రాస్తాను"

"నా ఆశీర్వాదమూ, ప్రోత్సాహమూ మీకెప్పుడూ వుంటాయి. ఆ నవలని పోటీలకి పంపండి. మంచి గుర్తింపు వస్తుంది"

కాస్సేపదీ ఇదీ మాట్లాడుకున్నాక అంది కరుణ" ఒక్కోసారి అన్పిస్తూంటూంది. మీతో పరిచయమే కానట్లైతే ఇంకా శిలలానే వుండేదాన్ని కదా అని. శిలని శిల్పంగా మార్చింది అక్షరాలా మీరే. మీలాటి వారి ప్రోత్సాహమూ, అవకాశమూ లేక ఎంతమంది అణగారి పోతున్నారో దేశంలో! అవి అందరికీ లభ్యమైతే ఎందరో కళాకారులూ శాస్త్ర
వేత్తలూ తయారయ్యేవారు కదా అన్పిస్తూంటూంది"

విశ్వం గుండెలు బరువెక్కాయ్. కళ్ళు చెమ్మగిల్లాయ్.

తనూ అంతేగా. అవకాశం లేక ఇలా అనామకంగా అమావాస్య నాటి చంద్రుడిల్లా వుండిపోతున్నాడు . ఇలా ఇంకెందరు ఎన్నిలక్షల మంది వున్నారో దేశంలో! వాళ్ళందరికీ విముక్తి ఎప్పుడో!

నవల చదివిస్తానని తీసుకుని లేచాడు.

"అప్పుడప్పుడూ, వస్తూంటారు కదూ?"

"ఆ..." నాలుగడుగులేసి ఆగాడు అడగటమా మానటమా అన్నది తేల్చుకోలేక.

అతడి దగ్గర చిలుంపట్టిన పైసా కూడా లేదు. అప్లికేషన్‌కీ స్టాంపులకీ కాఫీలకీ పార్వతి చెప్పే చిన్న చిన్న సరుకులకీ కొంతైనా డబ్బు అత్యవసరమని ఆమెని అడుగుదామనొచ్చాడు. కానేదో సంకోచం అడ్డొస్తోంది.

"ఏవిటేదో అడగబోతూ సంకోచిస్తున్నారు..."

'ఏం లేదండి. పరాయి వాళ్ళ దగ్గరైతే సంకోచిస్తానుగాని మీ దగ్గర సందేహమెందుకూ. వస్తానండీ"

వుస్సురంటూ నిట్టూరుస్తూ నీరసంగా నడుస్తున్నాడు విశ్వం.

ఇంటి దగ్గర్నుంచి ఉత్తరం రాలేదు. డబ్బు రాలేదు. యన్నెఫ్‌సీ పోస్టుకి పైముందో లేదోనని కంగారు. పోనీ బ్రహ్మంగారిని కలిసొద్దామంటే దారి ఖర్చులక్కూడా పైసా లేదు!

"మీ నాన్నా పన్నెండొందలు టీయమ్వో చేశాడ్రా. నువ్వు పంపమన్నావుటగా. నాతో మాట వరసకైనా చెప్పలేదేం? అతగాడి గురించి బాగా వాకబు చేసి నమ్మదగ్గ వాడైతేనే ఇమ్మన్నాడు మరి" వాసు అన్నాడు ఇంట్లో అడుగుపెడుతోంటే.

అప్రయత్నంగా తేలిగ్గా నిట్టూర్చాడు విశ్వం.

"ఆదుకోవడానికి అయిన వాళ్ళంగానీ అన్నిట్లకీ అయిన వాళ్ళమా!" పార్వతి కామెంట్ చేసింది.

"మొన్ననే వుత్తరం రాశ్రా నా. రెండ్రోజుల్నుండి నువ్వు షిఫ్టుల వల్ల బిజీగా వుంటున్నావుగా. అయినా నాన్న ఒప్పుకుంటారో లేదో అని సందేహించాను. అంతేగాని నిన్ను కన్సల్ట్ చెయ్యకుండా ఎందుకు చేస్తా నా. ఏం చేసినా నీద్వారా చెయ్యాలనే నిన్ను నమ్మే కదా ఇంతదూరం వచ్చింది" అంటూ బ్రహ్మం గురించీ పోస్టు గురించీ అంతా చెప్పేడు.

అతడికి తనమీద కలిగిన దురభిప్రాయాన్ని తొలగించడానికిదే అదనని వాసుని కాస్త పొగిడాడు విశ్వం. వెంటనే రియాక్షన్ వచ్చింది కూడానూ.

"వెళ్ళి ఆయన్ని కలిసి మాట్లాడదాం పద"

"బుడబుడామంటూ వెళ్ళడం కాదు. రేపు ఎటు తిరిగి ఎటువచ్చినా డబ్బుట్టుకెళ్ళి బూడిదలో పోశామని మనల్నాడిపోసుకుంటారు" అంటున్న పార్వతి నోరు మూయించనందుకు వాసు మీద పీకల్దాకా కోపం వచ్చింది విశ్వానికి!

విశ్వమూ వాసూ బ్రహ్మంగారింటికెళ్ళారు. విశ్వాన్ని చూస్తూనే "రావోయ్ రా. ఇంకా రాలేదేమిటి చెప్మా అవతల టైమైపోతోందనుకుంటున్నాను" అన్నారు బ్రహ్మం గారు.

'టీయమ్వో రావడం కొంచెం ఆలస్యమయ్యిందండీ... ఇతను మా బ్రదరండి. బి.హెచ్.ఈ.యల్ లో పనిచేస్తున్నాడు"

విశ్వం మాటలకి "మంచిదోయ్. కూర్చో. మీ బ్రదర్ నీకన్నీ చెప్పే వుంటాడనుకుంటాను..." అన్నారు బ్రహ్మంగారు వాసుతో.

"చెప్పేడండి. యన్నెఫ్‌సీలో పోస్ట్సుకి ఎంప్లాయ్‌మెంట్‌కి రాస్తారనుకుంటూ

నండి''

''రాస్తారా ఏవిటి రాసి రెండ్రోజు లైతేనూ, మనం త్వరగా ప్రయత్నించి కాల్ తెప్పుకోవాలి. అదికూడా నేను చేసి పెడతాననుకో...''

''మాకు తెలిసిన క్లర్క్ వున్నాడండీ. అతడి ద్వారా కాల్ తెప్పించుకుంటాం. మిగతా పని మీరు చేస్తే చాలు''

''ఇంకా మంచిదీ... అతడెవరోయ్?''

''పేరదీ తెలీదండీ'' అన్నాడు ఇటువంటి విషయాలు బయట పెట్టటం మంచిది కాదనుకుంటూ

''సరేలే ఎడ్వాన్స్ సంగతేంటి? అవతల ఆఫీసరు పీకలమీద కూర్చున్నాడు. నువ్విప్పిస్తావా ఇంకోడ్ని చూసుకోనా అని''

''తెచ్చాం లెండి. మీరు గట్టిగా కృషి చెయ్యాలి. లేకపోతే మధ్యన నాకు మాటొస్తుంది''

''అంతగా చెప్పాలటయ్యా. మోసాలుచేస్తే నేనసలిక్కడిలా నిలవగల్గా చెప్పు? అలా అని అంతా హరిశ్చంద్రుళ్ళే అని నేనను. మాటల్తో కోటలు కట్టి నిలువునా గోతిలోకి తోసేసే రోగ్స్ సిటీలో చాలామంది వున్నారు. కాని మనతో వ్యవహారం అలాక్కాదు. నిక్కచ్చిగా పనిచేస్తాము. నిక్కచ్చిగానే డబ్బు తీసుకుంటాను. అదీ మన వ్యవహారం. అందుకే ఇలా వుంది మన వ్యాపారం!''

''అది నిజమేననుకోండి. ఒకవేళ పని జరక్కపోతే ఎడ్వాన్స్ సొమ్ము.. '' విశ్వం ఆగాడు అర్ధోక్తిగా.

''జరక్కపోవడమన్న ప్రశ్నే లేదు. భారం నామీద వేసి మీరు నిశ్చింతగా నిద్రపొండి. ఆర్డర్ తెచ్చి తలుపుతడతాను. మరి నాకో ఎంగేజ్ మెంటుంది. మీరెళ్ళి ఎంప్లాయ్‌మెంట్ ప్రయత్నాలు చేసుకోండి. అక్కడేమైనా తేడా వస్తే నా బాధ్యతేం లేదు సుమా''

''అలాగేనండి''

వెయ్యి రూపాయలాయన చేతిలో పోసి జాగ్రత్తలు చెప్పి వచ్చి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజికెళ్ళారిద్దరూ.

మాధవరావు పరిచయం చేసిన గుమాస్తాని తోడ్కొని ప్రక్కనే వున్న ఇరానీ హోటల్లోకెళ్ళారు.

బిస్కెట్లుకి ఆర్డరిచ్చి ''ఈ మధ్య మళ్ళీ కాల్సేమీ పంపలేదు'' అన్నాడు వాసు.

''ఈ మధ్య కొందరు పిటీషన్లు పెట్టడంతో కొంచెం ఇబ్బందిగా వుంటోంది గురూ''

''మీరలా అంటే కాదు. యస్సెవ్‌సీ వాళ్ళు సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకి రాశార్టగా. దానికి మీరెలా అయినా పంపించాలి''

''రాసిన మాట నిజమే కాని సీనియర్స్ ఎక్స్‌పీరియన్స్‌డూ అన్నారే..''

బ్రహ్మంగారి 'మాట తప్పలేనందుకు అతగాడిమీద నూరుపాళ్ళ విశ్వాసం కుదిరింది విశ్వానికీ వాసుకీకూడా.

''ఏమైనా సరే ఈ సారి మాట దక్కించాలి గురూ''

''మరీ బతిమాల్తున్నారు గనుక నాలుగొందలివ్వండి. ఎలావోలా మా ఆఫీసర్ని ఒప్పించి పంపిస్తాను''

హతాశులయ్యారు. బేరమాడి ఆడి మూడున్నూ యాభైకి ఒప్పించి వంద ఎడ్వాన్సిచ్చారు. చక చకా పనులైనందుకు సంబరంగా కదిలారిద్దరూ.

ఎవరో స్నేహితుడ్ని కలుసుకోవాలనెళ్ళిపోయాడు వాసు. విశ్వం పోస్టాఫీసుకెళ్ళి కవరు కొని రాధకి వుత్తరం రాశాడు వుత్సాహంగా.

''రాధా!

మనకి పున్నమివెన్నెల రోజులు రాబోతున్నాయి. నాకు పక్కని వుద్యోగం రాబోతోంది. కాదు వచ్చేసినట్టే. అబ్బ! గుండెలు పగిలిపోతాయేమో అన్నంత ఆనందంగా వుందనుకో. నువ్వెదురు వుంటే గిరగిరా త్రిప్పేసేవాడ్ని. నా కౌగిట్లో వుక్కిరి బిక్కిరి చేసేవాడ్ని. అరె— ఏవిటప్పుడే కొత్త పెళ్ళికూతురు సిగ్గులు నా రాధ బుగ్గలపై రోజా మొగ్గలై పిల్లిమొగ్గలేస్తున్నాయే. పెళ్ళినాటికి కొన్ని సిగ్గులు దాచుకోండి మరి. అతి త్వరలో ఆనందాకాశంలో జంట పక్షులమై విహరించడానికి సిద్ధంగా వుండు డియర్— నీ విశ్వం''

ఉత్తరాన్ని చదువుకుని సంతోషం పట్టలేక ముద్దు పెట్టుకున్నాడు. వివరాలు తెలియజేస్తూ ఇంటికి కూడా వుత్తరం రాసి పోస్టు చేశాడు.

సరిగ్గా అప్పుడొచ్చిందో అనుమానం. రెండు మూడ్రోజుల్లో పన్నెండొందలు సర్దేరంటే ఒకవేళ రాజేశ్వరి సంబంధం ఖాయంచేసి వాళ్ళిచ్చిన డబ్బుని పంపలేదు కదా? తాను రాజేశ్వరినెరుగుడుదు గనుకా ప్రస్తుత పరిస్థితిలో వాళ్ళ సంబంధం రావటమే ఓ గొప్ప అని భావించి తన వాళ్ళు తొందరపడలేదు కదా?

ఎందుకైనా మంచిదని రాజేశ్వరీ వాళ్ళ సంబంధం వద్దని ఇంకో వుత్తరం రాసి పారేశాడు.

అతడికిప్పుడెంతో ఆనందంగా వుంది. ఎంత ఆనందమంటే అంత క్రితమే వుద్యోగంలో జేరి వచ్చినంత ఆనందం.

ఆ ఆనందాన్ని ప్రకృతిలో పంచుకోవాలన్పించింది.

అక్కడ ఎగిరి టాంక్‌బండ్ మీద పడ్డాడు.

ఆహ్లాదకరమైన వాతావరణం. చక్కిలిగింతలు పెట్టే పల్లగాలి.

రంగు రంగుల రకరకాల చిత్రవిచిత్ర దుస్తుల్లో సోయగాలు ప్రదర్శిస్తూ వివిధ వయస్సుల్లో వున్న అందమైన జంటలు— నవ్వులు— కిల్లలు— కేరింతలు—ఓహ్ అదో సుమధుర లోకం! ప్రేమ పక్షుల విహారకేంద్రం!

తనూ రాధా జంటగా టాంక్ బండ్ మీద కూర్చుని హుస్సేన్‌సాగర్ సౌందర్యాన్ని తిలకిస్తూ పల్లీలు తింటూ తీయని కబుర్లు చెప్పుకుంటూ కమ్మగా నవ్వుకుంటూ గంటల్ని క్షణాలుగా మరపురాని మధుర క్షణాలుగా మార్చుకొని చెరిగిపోని అనుభూతుల్ని మూటగట్టుకునే బంగారు రోజులొచ్చేసినట్టు పగటికలలు కంటూ కూర్చున్నాడు విశ్వం.

# 17

అంతా అనుకున్నట్టే జరిగితే ఇక జీవితాలకి అర్థం వుండదని కాబోలు ఆశించినవి అందకుండా పోతూంటాయి. ఆశించనివి వచ్చి కౌగలించుకుంటాయి.

విశ్వం విషయంలోనూ అదే జరిగింది.

బ్రహ్మంగారిమీద అతడెంతో ఆశ పెట్టుకున్నాడు. గొర్రెకసాయివాడ్నే నమ్ముతుందిట. పరమమోసగాడైన బ్రహ్మాన్ని నమ్మాడు విశ్వం.

నిజానికది అతడి తప్పు కాదు. అతడి చుట్టూవున్న పరిస్థితులలాటివి. ఆఖరికి లంచం ఇవ్వడానిక్కూడా



20. పూలదండను ఫోటోలో చూపిన విధంగా కొప్పు చుట్టూ అలంకరించుకోవచ్చు.

రికమండేషన్ కావాల్సిన పరిస్థితులంతట్నా వుచ్చులోకి లాక్కెళితే అతడు నిమిత్తమాత్రుడిగా వెళ్ళాడు. నమ్మాడు. మోసపోయాడు!

ఈనాడు నిరుద్యోగ రక్కసి పదఘట్టనల క్రిందపడి నలిగిపోతూ ఆక్రోశిస్తోన్న లక్షలాది యువకుల్తో బాటు ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, లంచగొండితనం మూర్తీభవించిన నాయకులూ వుద్యోగులతోబాటు బ్రహ్మంలాంటి బ్రోకర్లూ వున్నారు ఈ దేశంలోని ప్రతి అంగుళంలోనూ.

సగటు బ్రోకర్లకంటే కొంచెం భిన్నమైన పోలిష్‌డ్ బ్రోకర్ బ్రహ్మంగారు. అంతా తనవాళ్ళే తనకు తెలిసున్న వాళ్ళే అన్చెప్పి పూరించి మోసగించడంలో అందెవేసిన చెయ్యి ఆయన. అలా అని అతడివల్ల ఏమీ కాదని కాదు. కొందరు ఆఫీసర్లు తెలుసు. కొందరు ఆఫీసర్లనీ వారి భార్యల్నీ కలిసి లంచాలిచ్చి పనిచేయిస్తాడు కూడా.

కాని చేసే పన్లు కొంచెం చెప్పుకునేది కొండంత, మెరిట్‌వల్ల సెలక్టైనా తన గొప్పేనని డప్పాలు కొడతాడు. పనవ్వకపోతే మోసగించాడని అరుస్తాడు. హరికథలు చెబుతూ నిరుద్యోగుల్ని ఆకర్షిస్తూ ఆకట్టుకొంటూంటాడు.

అలా అతడి వలలోపడి మోసపోయిన వాళ్ళలో విశ్వం ఒకడు.

యన్నెస్‌సీలో టెస్ట్‌కీ ఇంటర్వ్యూకీ కూడా వెళ్ళాడు గాని సెలక్టవ్వలేదు!

"వీడేదో గొప్పవాడని చెప్పేదు, కాదంటే బాధపడతాడని మాట్లాడేనుగాని బ్రహ్మంగాడ్ని చూడగానే అనుకున్నాను బద్మాష్ అని" అని వాసు అంటోంటే "లేనిపోని తద్దినం మనకెందుకండీ అంటే విన్నారు కాదు. ఇప్పుడాసొమ్ము మనం తినేశామంటారో ఏమో ఖర్మ!" అని బుగ్గలు నొక్కుకుంటోంది పార్వతి!

బ్రహ్మం మోసం కన్నా వారి మాటలు విశ్వాన్నెక్కువగా కృంగదీస్తున్నాయి. తనకు వుద్యోగం వచ్చే మార్గాలన్నీ మూసుకుపోయినట్లు బాధపడుతూ ఇంకిక్కడ వుండలేను ఇంటికొచ్చేస్తున్నానంటూ తండ్రికి వుత్తరం రాశాడు కూడా. కాని వుత్తచేతుల్తో వెళ్ళి తన మొఖం అందరికీ చూపించలేనన్పించి ఆగిపోయాడు.

డబ్బుకి కటకటలాడి పోతున్నాడు విశ్వం. ఏ లేబర్‌గానో కూలికెళదామనుకున్నాడుగాని గ్రాడ్యుయేట్ అయిన తను, తెల్లని దుస్తులు ధరించి తిరిగే తను, శారీరక శ్రమ చేసి బ్రతికే శ్రామికుల్ని తక్కువగా చూసే సంఘంలో పెరిగిన తను ఆ పని చెయ్యలేనని మానేశాడు. అలా చెయ్యడం తన డిగ్రీకే అవమానకరం అని కూడా అన్పించకపోలేదు!

అటువంటి సందర్భంలో అనుకోకుండా ఒకానొక శుభోదయాన రాఘవయ్యగారూ వారి బావమరిది కోదండంగారూ రామచంద్రపురం వచ్చారు.

విశ్వం ఆశ్చర్యానికి హద్దులు లేకపోయాయి. చెప్పాపెట్టకుండా రావటమేగాక కోదండం మావయ్యని కూడా తీసుకొచ్చాడంటే రాజేశ్వరిని చేసుకోమని ఒప్పించడానిక్కాబోలనుకుని భయపడసాగాడు.

'మనం హైదరాబాదెళ్ళాలి. మీరంతా రెడీఅవ్వండి" అన్నారు రాఘవయ్య గారు వాసు, విశ్వం, పార్వతిల నుద్దేశించి.

టాక్సీలో వర్జ్యం లేకుండా వాసు వెళ్ళారంతా హిమాయత్‌నగర్లోని ప్రకాశరావుగారింటికి.

ఆప్యాయంగా ఆహ్వానించి ఆర్భాటపు ఏర్పాట్లతో అతిథుల్ని సంతుష్టులు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు ప్రకాశరావుగారూ వారి బంధుమిత్రులూనూ.

ప్రకాశరావుగారు స్టేట్ గవర్నమెంట్లో గెజిటెడ్ ఆఫీసరు గనుక ఆయనుంటోన్న డాబా, ఫర్నీచరూ, నౌకర్లూ అంతా డాబుగా దర్పంగా వుంది. అంతా వింతంగా పరిశీలిస్తోన్న రాఘవయ్యగారు వాళ్ళు తమకంటే పై ఎత్తులో వాళ్ళే సుమా అనుకోకుండా వుండలేకపోయారు.

ప్రకాశరావు గారమ్మాయి తారాదేవిని— నిజానికి లక్ష్మీదేవిలా వుందా నగల్లో, బట్టల్లో— తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టిందొకావిడ.

విషయం ఆ ఇంట్లో అడుగు పెడుతూనే గ్రహించాడు గనుక విశ్వం ఆశ్చర్యపడలేదు. కాని తండ్రి ప్రవర్తనే విడ్డూరంగా వుందతడికి.

అమ్మాయిని లోపలికి తీసుకెళ్ళారు. విశ్వం వాళ్ళూ వరండాలోని కుర్చీల్లో బైఠాయించారు. పెద్దలు కట్నాల గురించీ పెట్టుపోతల గురించీ మాట్లాడుకున్నారు. మధ్యవర్తి చూచాయగా చెప్పి వున్నాడు గనుక వెంటనే ఒక ఒప్పందానికొచ్చేశారు.

"ఇంతకంటే ఎక్కువ కట్నాలిస్తామని వస్తున్నా మీ సంబంధానికొచ్చాము అంటే మీరు మంచి వుద్యోగం వేయిస్తారనే బావగారూ" అన్నారు రాఘవయ్యగారు.

"మా ఇంట్లో వుంచుకుని మా ఖర్చుతో వుద్యోగం వేయించే పూచీ నాది. వుద్యోగంవచ్చాకే ముహూర్తం పెట్టుకుందాం. అన్నీ కలిసొస్తే రెండు నెలల్లోనే వుద్యోగం పడటం ఖాయం. మీకింకేం అభ్యంతరం లేకపోతే ఎల్లుండి తాంబూలాలు పుచ్చేసుకుందాం"

"అలాగే కానిద్దాం. మీ అల్లుడయ్యాక ఇక వాడి బాధ్యతంతా మీదేగా" కోదండంగారన్నారు లేస్తూ.

తిరుగుముఖం పట్టారు కార్లో.

విశ్వం మాత్రం రగులుతున్న అగ్నిపర్వతంలా వున్నాడు. తనకి వేరే సంబంధం చూస్తున్నారన్న దానికన్నా తనతో మాట మాత్రంగానైనా చెప్పలేదన్నదే అతడ్నెక్కువగా బాధిస్తోంది.

"ఎంత పెద్దవాళ్ళైతే మాత్రం ఇంత అధికారమా? చూస్తాను. ఈ సంబంధం చేసుకోను పొమ్మంటే ఏం చేస్తారో అదీ చూస్తాను" అనుకుంటున్నాడు కసిగా.

ఇంటికి రాగానే పార్వతి నడిగాడు రాఘవయ్యగారు "నీకు పెళ్ళి కూతురు నచ్చిందా అమ్మాయ్"

"నచ్చకేం మావయ్యా. కట్నం ఏమాత్రం ఇస్తున్నారేమిటీ" తారాదేవినీ ఆమె ఒంటిమీద బంగారాన్నీ వారి హోదానీ చూసినప్పట్నుంచి పార్వతి మొఖంలో కళ తప్పింది!

"తక్కువే అనుకో. అయినా కేష్‌గా ఇస్తానన్నారు. సంబంధం మనకి రాకూడదనుకో. నువ్వేం మాట్లాడవేంరా వాసూ"

"సంబంధం మంచిదిలానే వుంది. ఆలస్యం చెయ్యకుండా తాంబూలాలు పుచ్చేసుకోవడమే మంచిది" విశ్వం బరువు ఈ రకంగా తగ్గుతున్నందుకు సంతోషిస్తూ అన్నాడు వాసు. అదే సమయంలో తన ద్వారా వుద్యోగం రానందుకు ఆ క్రెడిట్ తనకి దక్కకుండా పోతున్నందుకు విచారంగా కూడా వుంది.

'నీకు నచ్చినట్లే కద్రటా విశ్వం' కోదండం గారడిగారు.

అదే తండ్రి అడిగివుంటే కయ్‌మని లేచేవాడేమోగాని మేనమామ అడిగే సరికి మౌనం వహించాడతడు.

"నచ్చకపోవడానికి ఆ అమ్మాయికి కాలొంకరా కన్నొంకరా. నిక్షేపంలా వుంది. పైగా వాళ్ళింట్లో వుంచుకుని వుద్యోగం వేయిస్తామంటున్నారు. అండా దండా లేకపోతే ఈ రోజుల్లో వుద్యోగాలు రావని తేలిపోయింది కదా. అందుకనే కొంచెం తొందరపడాల్సొచ్చింది. విశ్వం అర్థంచేసుకుంటాళ్ళే" అన్నారు రాఘవయ్య గారు.

విశ్వానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా వుద్యోగం రాకపోవడం, అంతకంతకీ వస్తోన్న పెళ్ళి సంబంధాలూ ఇస్తానంటోన్న కట్నాలరేట్లూ తగ్గిపోతూండటం రాఘవయ్య దంపతుల్ని బాగా కలవరపరుస్తోంది. కొడుకు వల్ల సంసారం ఒక ఒడ్డుకి చేరుతుందన్న ఆశ సన్నగిల్లుతోన్న సమయంలో ప్రకాశరావుగారి సంబంధం వచ్చింది. స్వంత ఖర్చుతో వుద్యోగంవేయిస్తామనీ కట్నం రొక్కంగా ఇస్తామనీ అనటంతో విశ్వం వుద్యోగ సమస్యా కూతురి పెళ్ళి సమస్యా కూడా తీరిపోతాయని ఎగిరిగంతేసి మరీ ఒప్పుకున్నారాయన.



21. మూడు ఉండలను వాటి చుట్టూ పూల దండ పెట్టి అలంకరించుకోవాలి.

తండ్రి ఆతృతకి కారణాలర్థమయ్యాయి విశ్వానికి.

ఏం చెయ్యాలి? అటూ? ఇటూ?

రాధ లేకపోయినా బ్రతకొచ్చుగాని వుద్యోగం లేకపోతే బ్రతకటం కష్టం అనుకున్నాడు. ఇదివరకు రాజేశ్వరి విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయినా ఇప్పుడొచ్చేశాడు. ఈ మధ్య నేర్చిన అనుభవ పాఠాలే ఈ నిర్ణయం తీసుకోడానికతడ్ని ప్రోత్సహించాయ్!

రాధకి శాశ్వతంగా దూరమవ్వాలన్న ఆలోచన రావటం ఆలస్యం గుండెల్లో శతఘ్నులు ప్రేలసాగాయ్. మెదళ్ళో ఫైరింజన్ల ఘోష అధికమవుతోంది. చెవుల్లో రాధ శాపాలూ పరిచయస్తుల నవ్వులూ ప్రతిధ్వనిస్తున్నాయ్.

అతికష్టం మీద కన్నీళ్ళు బిగబట్టి కసిగా క్రింది పెదవి కొరుక్కుంటూ గొంతుక్కొన్నట్టుగా "మీ ఇష్టం" అనేసి ఇంట్లోంచి బయటపడ్డాడు.

నిస్సత్తువగా, నిర్వీర్యంగా, నిస్తేజంగా వుందతడికి.

ఘోరంగా ఓడిపోయిన సైనికుడిలా నడుస్తున్నాడు.

"నువ్వటోయ్. ఈ మధ్య బొత్తిగా

కన్పించడం మానేశావేమిటి'' కామేశ్వరావు గారు ఎదురై పలకరించారు.

"ఏం లేదండీ కొంచెం పనుండీ."

"స్టేట్ గవర్నమెంట్లో ఈ మధ్య కొన్ని పోస్టులు ఫిలప్ చేస్తార్ట్రోయ్. మన ఆఫీసరొకాయన చెప్పేడు. నీ గురించి గట్టిగా చెప్పేను. తప్పకుండా వేస్తానన్నాడీసారి. నువ్వుకూడా అప్పుడప్పుడూ కన్పిస్తూండు. అక్కడ ఖాళీలున్నాయ్ ఇక్కడ ఖాళీయున్నాయ్ అని పోరుతోంటే ఎలాంటి వనైనా చేసి పెడతాం'' ఇంతలో వాళ్ళిల్లు రావడంతో "టీ తాగెళ్దువుగాని రావోయ్'' అన్నారు.

అనుసరించక తప్పలేదు విశ్వానికి.

కరుణకి రాధని ప్రేమిస్తున్న సంగతి చెప్పలేదు. ఇప్పుడిలా వుద్యోగార్థం అమ్మాడై పోతున్నట్లు తెలిస్తే తననెంతో వున్నంతగా భావిస్తోన్న ఆమె ఏమనుకుంటుందో! అలా అని తను చెప్పకపోయినా తేలికపోదు!

టీ త్రాగుతుంటే కామేశ్వర్రావు గారి కోసం ఎవరో రావటంతో హడావిడిగా వెళ్ళి పోయారాయన ఇప్పుడే వస్తానంటూ.

"అదోలా వున్నారేం?'' కరుణ అడిగింది గుచ్చి గుచ్చి చూస్తూ.

ఫేస్ ఈజ్ ద ఇండెక్స్ ఆఫ్ మైండ్ అన్నారందుకే కాబోలనుకుంటూ "ఏంలేదు గాని ఈ మధ్యేం రాశారు'' అంటూ మాటమార్చాడు.

"మొన్నామధ్య మీకు చూపించిన నవలని ఒక వారపత్రికవారు సీరియల్‌గా ప్రచురించబోతున్నారు'' సంబరంగా చెప్పింది.

"వెరీగుడ్. అయితే మీరు ప్రముఖ రచయిత్రి అయిపోయినట్టే. మరి పార్టీ ఎప్పుడిస్తారు?''

"ఎప్పుడిమ్మంటారు?''

"వచ్చేం. సరే త్వరలోనే ఇవ్వాల్సిన రోజొస్తుంది. అప్పుడు చెబుతాను గాని ప్రస్తుతం ఏం రాస్తున్నారు''

"దేవుడు అన్న పేరుతో ఓ నవల రాద్దామని వుంది''

"బావుంది. ఆ మధ్య ప్రతి తెలుగు సినిమాలోనూ క్లైమాక్స్‌లో హీరోయిన్ లేక హీరో వాళ్ళ వాళ్ళకి సీరియస్‌గా వుంటే, "మానవ ప్రయత్నం అంతా చేశాం. ఇక ఆ భగవంతుడే రక్షించాలి'' అని డాక్టర్లో డైలాగ్ వేసెయ్యగానే దేవుడిమీదోపాట పాడేసేవారు. పేషంట్ తపీమని లేచి కూర్చునేవాడు. అలాగా మీరు కూడా దేవుడి ఇన్‌స్టంట్ మహాత్యాలమీద రాయబోతున్నారా మేడమ్?''

"అబ్బే. ఆ దేవుడి గురించి కాదండీ. మనుషుల్లోని దేవుడి గురించి. చితంతువులకి పునర్జన్మ ప్రసాదించే వాళ్ళు దేవుళ్ళా కాదా చెప్పండి?''

వులిక్కిపడ్డాడతడు. ఆమె జనరల్‌గా అడుగుతోందా లేక తనని దృష్టిలో వుంచుకుని అడుగుతోందా?

"మాట్లాడరేమండీ. వుండరంటారా?''

ఆమె కనుకొలకుల్లోంచి జారబోతోన్న రెండు కన్నీటి బొట్లు చూసి చలించిపోయాడు విశ్వం.

"ఎందుకుండరండీ వుంటారు. వున్నారు కూడాను. ఇప్పుడేమిటి. వీరేశలింగంగారి కాలంనుండీ వున్నారు. ఇంకా వుంటారు''

ఆమె ముఖం పూర్తిగా విరిసిన పద్మంలా వికసించింది.

"నాకు తెలుసు మీరు నిజంగా దేవుడని''

అదిరిపడి చూశాడు. ఆ మాటల కర్థం తేలేదతడికి. తన మీదామె పిచ్చిగా ఆశలల్లుకోవడం లేదు కదా?

తన పెళ్ళి కుదిరిందనీ త్వరలోనే సిటీకి మకాం మార్చబోతున్నాననీ ఇక తరచూ కలసుకోలేననీ చెప్పకుండానే వచ్చేశాడు విశ్వం.

## 18

నిశ్చయ తాంబూలాలు తీసుకున్న మర్నాడు ప్రకాశరావుగారింట్లోకి విశ్వం ప్రవేశించడంతో అతడి జీవితంలో ఒక క్రొత్త అధ్యాయం ప్రారంభమయ్యింది.

అతడాఇంటికి కాబోయే అల్లుడు గనుక అంతా ఎంతో ఆదరంగా గౌరవంగా చూస్తున్నారు. అతడికోగది కేటాయించి ప్రత్యేకంగా చూస్తోన్నా అతడి కేదిటో న్యూనతగా వుంది. ఇంట్లో అందరున్నా అతడు ఒంటరిగానే ఫీలవుతున్నాడు. ఒక్కొక్కరూ ఒక్కో రకమైన వాళ్ళు మరి.

ప్రకాశరావుగారు ఇంట్లో కూడా ఆఫీసర్లానే అజమాయిషీ హడావిడీ చేస్తుంటారు. ఆయన భార్య వంటింటికే అంకితం. బీయా చదువుతున్న వారబ్బాయికి క్రికెట్ తప్ప ఇంకేదీ పట్టదు.

భర్త ఎక్కడో బీహార్లో రైల్వేలో వుద్యోగం చేస్తోన్నందున అక్కడి తిండీ వాతావరణం పడక పిల్లల్తో కలిసి ప్రకాశరావుగారి పెద్దమ్మాయి రత్నావతి కూడా ఆ ఇంట్లోనే వుంటోంది. ఆ దేమీకాదు ఆవిడ నడత మంచిది కానందున పుట్టింటికి పంపేశాడు భర్త అని నమ్మేవాళ్ళూ లేక పోలేదు. ఏమైనా విశ్వం ఆలనా పాలనా ఆవిడే చూస్తుంటుంది. ఆవిడ గురించి విన్న పుకార్ల వల్ల ఆవిడతో జాగ్రత్తగా వుంటున్నాడు విశ్వం. నిప్పు లేకుండానే పొగ రావచ్చని అతడి భయం.

ఇక ఆ ఇంట్లో తనక్కావల్సిన ఏకైక వ్యక్తి శారాదేవితో ఇంతవరకూ ఒక్క మాట మాట్లాడకపోయినా ఆవిడని బాగానే పరిశీలించాడు విశ్వం.

ఆమె ఎక్కువగా ముభావంగా వుంటుంది. చదువంటే ప్రాణంలా వుంటుంది. అతడెదురైతే సిగ్గుపడి తప్పుకుపోతుంది. ఫస్టియర్ డిగ్రీ చెలగబెడుతోన్న నీకంత సిగ్గేమిటే అని అక్క అంటే మౌనం వహిస్తుంది తప్ప పెదవి విప్పదు. తనకన్నివిధాలా అనుకూలమైన వదతి అని సంతృప్తిపడుతున్నాడు తప్ప ఆమె కళ్ళల్లో దాగిన కమ్మని కలల్ని గాని ఆమె గుండెల్లో మ్రోగే సన్నాయి స్వరాల్ని గాని అతడు పసిగట్టలేకపోయాడు!

* * *

నాను ఇంటి ఎడ్రస్సుకి వుత్తరాలొచ్చాయేమోనని రామచంద్రపురం వెళ్ళాడు విశ్వం.

అతడ్ని చూస్తూనే అంది పార్వతి "మేం ఇన్నాళ్ళకి గుర్తొచ్చామా? అవున్లే ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడంట''

"అది కాదొదినా. ఎప్పటికప్పుడు వద్దామనే చూశానుగానీ ఏవో పన్లవల్ల రాలేకపోయాను. నాసింకా డ్యూటీ నుంచి రాలేదా? బుజ్జీ బాబూ ఏం చేస్తున్నారూ? రోజూ కాన్వెంటు కెళుతున్నారా?''

"ఏం వెళ్ళడంలే. ఒకరోజెళితే నాల్రోజులు మానేస్తారు. ఇదివరకు నువ్వుండే వాడివి గనుక ఆలనా పాలనా చూసేవాడివి. ఇప్పుడు అత్తవారింట్లో తిష్ట వేశావాయె పెళ్ళికాకుండానే మేం గుర్తుండటమే గగనం మరి!''

ఆమె తన అదృష్టానికి ఈర్ష్య పడుతోందా? అయితే అదృష్టంలోని 'అ' ఎప్పుడెగిరిపోయి ఈ నిరుద్యోగ పర్వానికి మంగళం పాడుతుంది? ఇంకా ఎన్నాళ్ళీ నిరీక్షణ?

"ఏమైనా వుత్తరాలొచ్చాయా వదినా'' సాధ్యమైనంత గౌరవంగా అడిగాడు.

"ఏదో వచ్చింది. మాకేమో అనుకుని చదివేను. అది నీకని తర్వాత తెల్సింది గానీ నా ఐదో తరగతి చదువుకేం అర్థంకాలేదు. ఆ అమ్మాయెవరూ? నీకెందుకు రాసింది?'' చింపిన కవరు తెచ్చిస్తూ అడిగింది.


"రాధ గురించా నువ్వడుగుతున్నదీ. వంపావ్ ఫో— ఆమె ఆడది కాదు. మగవాడే. నా ఫ్రండ్‌లే. రాధాకృష్ణ వాడి పేరు. మేం రాధా అంటూంటాంలే''

అపనమ్మకంగా చూసిందామె.

"మరినే వస్తానొదినా'' నాసుతో వచ్చి వెళ్ళానని చెప్పు''

బయటికెళ్తోంటే ప్రక్కపోర్షన్లో ఆవిడ పలకరించింది. "ఏం నాయనా ఇల్లరికం వెళ్ళావటగా. వుద్యోగం వచ్చిందా?''

"ఇంకా రాలేదండీ''



**22.** వెంట్రుకలు దువ్వి వాటిని పైకెత్తాలి. మధ్యలో చేయుంచి వాటిని మెలితిప్పాలి. నడుమ వదులుగా వుంచి చుట్టూరా వెంట్రుకల్ని వడి తిప్పాలి. వెంట్రుకలు పొడవుగా వుండేవారికి ఈ స్టైలు బాగా నప్పుతుంది.

కొప్పులో పువ్వు పెట్టుకోవచ్చు.



23. ముందుభాగంలో 'బఫెట్' చేసి ఆధారం వద్ద దారంతో బిగించాలి. చేయి సహాయంతో వెంట్రుకల్ని మెలి తిప్పి వాటిని పై వైపుకు మార్చుకోవాలి. ఆ తర్వాత వదులుగా ఉండమట్టి బిగుతుగా ఉండేట్టు పిన్నులు పెట్టాలి.

"సరిసరి. లోకంలో ఇందరికొస్తాంటే నీకింకా రాలేదంటావేమిటబ్బాయ్. నువ్వు మానుకోవాలిగానీ అవి వెతుక్కుంటూ నీదగ్గరకొస్తాయా? అన్నట్లబ్బాయ్— మీ వానన్నయ్య ఏదో వుద్యోగం వేయిస్తానంటే వద్దని ఇల్లరికం వెళ్ళావుటగా— పార్వతి చెప్పింది. తే. మరింకా ఏవీ రాలేదేం?"

సమాధానమివ్వకుండానే విన విసా నడిచాడు.

"అయ్యో నేనేమన్నానని అంత ఇదీ! వున్న మాటంటే వులుకెక్కువంట!" ఆమె ఏదేదో అంటోంది వెనకనుంచి.

విశ్వం తల గిర్రున తిరుగుతోంది. ఏమిటీ మనుషులు? ఏమిటి వీరి తత్వాలు? ఎందుకంత చిత్రంగా ప్రవర్తిస్తారు?

మెదళ్ళో సుళ్ళు తిరుగుతోన్న అశాంతిని బలవంతంగా అదిమిపట్టి రాధ వుత్తరం విప్పాడు..

"విశ్వానికి—

నీ పెళ్ళి నిశ్చయమయ్యిందని తెలిసింది. చాలా సంతోషం. మురళి వెళ్లొచ్చి నీకు చేస్తారని ఇదివరకేవో పుకార్లు విన్పించినా అవి నీ దాకా రాని నీటి మూటలనుకున్నాను గాని ఇప్పుడూ అలా ఏదో చెప్పకోవడం ఆత్మద్రోహమే అవుతుంది. ఈ విషయంలో నీకన్నా నీ అభిప్రాయాలకన్నా నీ పరిస్థితులే ప్రముఖపాత్ర వహించాయని. ఫలితం మనకి వ్యతిరేక........

మయ్యిందనీ నాకు తెలుసు. జరిగిపోయిందేదో జరిగిపోయింది. జరిగిందాన్ని మర్చిపోయి జరుగబోయేదాన్ని చక్కగా మలచుకోవడం విజ్ఞులు చెయ్యాల్సిన పనంటారు. ఆ గత నీడలు లేకుండా హాయిగా ఆనందంగా నువ్వు వుండాలని ఆశిస్తూ—

నీ స్నేహితురాలు రాధ

ఆ ఉత్తరంలో ఎక్కడా హృదయాన్ని తూట్లుపొడిచే అక్షరాల్లేవు కానీ అందులోని ప్రతి అక్షరం అతడ్ని చిత్రవధ చేస్తోంది. ఆమె అతడ్ని తిడితే, శపిస్తే మోసగాడని నిందిస్తే అతడంత బాధపడేవాడు కాదేమో కానీ అలా జరుగలేదు. అందుకే అంత బాధ!

తలని ఏ రాయినేసో కొట్టుకోవాలనీ ఏ హుస్సేన్‌సాగర్లోనో పడి ఎవరూ గుర్తించకుండా చావాలనీ అన్పించిందతనికి. అంతపిచ్చివాడ్ని చేసిందా వుత్తరం —కాదతడి మనస్సు!

ఏడ్చాడు. జుట్టు పీక్కున్నాడు. తననీ తండ్రినీ వుద్యోగం ఇప్పించలేని అసమర్ధ ప్రభుత్వాన్నీ విధినీ దైవన్నీ అందర్నీ అన్నిట్లనీ దూషించాడు. అయినా కసి తీరలేదు. ఎవర్నో ఏదో వేసేయ్యాలన్నంత కసి ! ఆవేదన!

బస్సొచ్చింది. ఎక్కాడు.

డబ్బులడిగిన కండక్టర్ మీద కయ్యిమని లేచాడు. డబ్బు ఎగ్గొడతానను కున్నావా? అంటూ అంతా వింతగా చూశారు. తలదించుకున్నాడు. అరచేతుల్లో ముఖం దాచుకొని బావురుమన్నాడు.

నారాయణగూడా చౌరస్తాలో బస్సుదిగి పేలేస్తోన్న ఎండలో దహిస్తున్న ఆకల్తో ఆవేదనలో నిలువెల్లా మండిపోతూ నిరీక్షించలేక రాధ గురించే ఆలోచిస్తూ గుండెలు పగిలేలా రోదిస్తూ పెద్ద పెద్ద అంగలేస్తూ నడిచెళ్లాడింటికి.

అతడి బట్టలు చెమటతో తడిసి ముద్దయ్యాయ్. జుట్టు రేగివుంది. ముఖం నల్లగా వాడివుంది. కళ్ళు అగ్నిగోళాల్లా వున్నాయ్.

అతడి రూపం చూసి తార బెదిరింది. నమ్మలేనట్లు చూసింది రత్నావలి.

'ఆత్రాగుడలవాటున్నట్టుందిరా దేవుడా. ఎరక్క ఇరుక్కుపోయాం' చీర కొంగు నోట్లో కుక్కుకుంటూ అనుకుంది ప్రకాశరావుగారి భార్య.

విశ్వం ఎవరివంకా చూడకుండా గదిలోకెళ్ళి తలుపు లేసేసుకున్నాడు. కొంచెం సేపటికి రత్నావతి వచ్చి భోజనానికి పిలవగా ఆకలిగా లేదన్నాడు.

ఓ గంట సేపటికొచ్చిన ప్రకాశరావుగారికి విషయమూ తన అనుమానమూ చెప్పి కళ్ళు తుడుచుకుందాయన భార్య.

ఆయనెళ్ళి విశ్వాన్ని పిలిచి మాట్లాడారు. మందు వాసన తగలకపోయేసరికి తృప్తిగా నిట్టూర్చారు.

'ఏవిటేదోలావున్నావ్? భోంచెయ్యలేదుట...'

'ఆకలిగా లేక... రామచంద్రపురం వెళ్ళానండి. అక్కడేదో టిఫిన్ తిన్నాను. బస్సుల కోసం అవస్థ అయ్యింది. పైగా ఎండొకటి. అంచేత...'

'అంతేనా లేక ఇంటి మీద ధ్యాసమళ్ళిందా? పోనీ ఓసారెళ్ళిరా. మళ్ళీ జాబొస్తే వెంటనే లీవు పెట్టడం కుదర్దు'

'అలాగేనండి...'

'జాబింకా రాలేదనేం ఇదవ్వకు. మా డిపార్ట్‌మెంట్లోనే కొత్తగా కొన్ని పోస్టులు రాబోతున్నాయి వచ్చే నెల్లో.. అప్పుడు నీకోటి వేయిస్తున్నాను. ముందందులో జేరేక తర్వాత ఏం బాకులోనో ట్రై చేద్దాం..'

తలాడించాడు.

'భోంచెయ్యనంటున్నావు గనుక టిఫినైనా పంపమంటానుండు' నిష్క్రమిస్తూ అన్నారాయన.

# 19

రాధ దగ్గర్నుంచి శుభలేక వచ్చింది. నీ స్నేహితురాలి పెళ్లికి తప్పకుండా వచ్చి ఆశీర్వదిస్తావని ఆశిస్తున్నానంటూ ఒక స్లిప్ కూడా జత పరిచింది.

ఆ వార్తకి షాక్ తిన్నాడు విశ్వం.

తన ప్రియాతి ప్రియమైన వస్తువునెవరో అన్యాయంగా లాక్కుంటున్నట్టు విలవిల్లాడాడు. వెర్రి ఆవేశం వచ్చింది. ఏదేదో చేసెయ్యాలన్పించింది. అంతలో తన అసమర్ధత గుర్తొచ్చింది. ఆడపిల్లలా ఏడ్చాడు తన అప్రయోజకత్వానికి. తనకేదో చిన్న వుద్యోగమైనా వచ్చివుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదుకదా అని బావురుమన్నాడు.

మొదట రాధ పెళ్ళికెళ్ళకూడదనే అనుకున్నాడు. రాధ పరాయిదైపోతుంటే కళ్ళప్పగించి చూళ్ళేననుకున్నాడు. తన వల్ల తమ ప్రేమకథ బయటపడి పెళ్లిలో గొడవ జరిగినా జరగొచ్చని భయపడ్డాడు. కానీ ప్రాణంలో ప్రాణమైన ఆమె పెళ్లికెళ్ళకుండా వుండటం సాధ్యంకాని పని అని వెంటనే గ్రహించి ప్రయాణం పెట్టుకున్నాడు.

రాధ తనకిచ్చిన వుంగరాన్ని తిరిగిచ్చేద్దామనుకున్నాడుగానీ అతడి దగ్గరలేదిప్పుడు. ఆ మధ్య స్టేట్‌బ్యాంక్ పిఓ పోస్టుకి అప్లై చేస్తూ ఫీజుకోసం డబ్బై రూపాయలకి తాకట్టుపెట్టేడు దాన్ని. అప్పట్నుంచీ విడిపించడం కుదర్లేదు. ఇప్పుడు విడిపిద్దామంటే తన దగ్గర డబ్బు లేదు.

గాఢంగా నిట్టూర్చాడు విశ్వం.

* * *

విశ్వాన్ని చూసి ఇంటిల్లిపాదీ ఎంతో సంతోషించారు.

'వదినా అంతా బావున్నారా' అని చెల్లెలడిగితే 'అక్కడ నిన్ను బాగానే చూస్తున్నారు కదా' అని తల్లి అడిగింది.

వాటికి జవాబులిచ్చి 'నాన్నేరమ్మా. నీ ఆరోగ్యం బావుంటోంది కదా?' అనడిగాడు.

'ఏం బాగో ఏమోరా. ఈమధ్య ఏ కాస్త పనిచేసినా నిస్త్రాణగా వుంటోందనుకో. ఏమైనా వయస్సొచ్చేసింది. దీని పెళ్ళికాస్తా అయ్యిందన్పిస్తే ప్రాణానికింత నిశ్చింతగా వుండేది. నీరసంగా అన్నారావిడ.

'నువ్వెప్పుడూ ఇంతే' అనెళ్ళిపోయిందా అమ్మాయి.

వాళ్ళు కట్నం రొక్కంగా ఇస్తున్నారని చెప్పేరు నాన్న. దాంతో చెల్లెలి పెళ్లి చేసేద్దామమ్మా. వీలైన సంబంధముంటే చూడమను.'

విశ్వం మాటలకి పొంగిపోయిందావిడ. 'మా బాబే మా అమ్మే. ఎంత చల్లనిమాట చెప్పేవురా నాయనా. నాకు తెలుసురా నువ్వెంత వాళ్ళింట్లో వుంటున్నా కన్నవాళ్ళనీ తోడబుట్టిన వాళ్ళనీ మర్చిపోవనీ. వుండు కాఫీ పెడతాను' అంటూ వంటింట్లోకి నడిచింది.

అయితే వీళ్ళంతా తను ఇల్లరికం వెళ్ళిపోయినట్టూ వాళ్ళువాళ్ళైపోయినట్టూ భయపడుతున్నారన్న మాట! బాగానే వుంది. ఇటు వీళ్ళకీగాక అటు వాళ్ళకీగాక త్రిశంకుస్వర్గంలో వున్నట్టుంది తన పరిస్థితి!

నీరసంగా నవ్వుకున్నాడు విశ్వం.

కాఫీ తెచ్చిస్తూ అంది తల్లి 'ఆ అమ్మాయెవరో మొన్నవచ్చిందిరా. నిన్ను బాగా ఎరుగునట. నువ్వుంటున్న వాళ్ళిల్లూ అదీ చెప్పమంటూ వచ్చింది. ఆ అమ్మాయి పెళ్ళిట్రా. ఏ మాటకామాటే చెప్పుకోవాలి. ఆ చేసుకోబోయే అదృష్టవంతుడెవరో గానీ లక్ష్మీదేవిలాంటి పిల్లనుకో. అన్నట్టివాళ లక్ష్మీ వారంకదూ? పెళ్ళి ఇవాళేరా. వెళతావా? మమ్మల్నీ పిలిచిందనుకో..'

'నేను వెళతాన్లే'

'ఏరా ఎంతసేపయ్యిందిరా వచ్చీ' అప్పుడే వచ్చిన రాఘవయ్యగారన్నారు.

'ఇంతక్రితమే నాన్నా'

'ఎలావుందక్కడ? బావుందా? ప్రయత్నాలెందాక వచ్చాయి?'

'అలాగే వున్నాయ్'

'ఇంకా అలాగే వుండటమేమిట్రా సంబంధం కుదుర్చుకొని నాలుగు నెలవ్వలేదూ? ఇదివరకెందరికో సునాయసంగా వుద్యోగం వేయించావ్ట మరి నీకింకా వేయించలేకపోవడమేవిట్రా?'

విశ్వం మౌనం వహించేసరికి అతడి తల్లి అంది 'అల్లుడు కదా. పెద్ద వుద్యోగం వేయిద్దామని చూస్తున్నారేమో నండీ'

'ఏమోలే. ఏమైనా మనకే అదృష్టముండాలి!'

అంటే ఆయనుద్దేశ్యం తను దురదృష్టవంతుడనా?

విసురుగా బయటికి నడిచాడు విశ్వం.

ప్రకాశరావుగారు చేతిలో చక్కని వుద్యోగం అధికారం వుండి కూడా తనకెందుకు ఉద్యోగం వేయించలేకపోతున్నారో ఆయనకేం అడ్డంకులున్నాయో లేక ఇంకెలా ఆలోచిస్తున్నారో అనుకుంటూ పార్కు కెళ్ళాడు.

తనూ రాధా కూర్చునే చోటు కెళ్ళి కాస్సేపు దిగులుగా కూర్చుని గత స్మృతుల్ని నెమరేసుకున్నాడు.

రాధకిప్పుడానికి ప్రెజంటేషన్ కొనాలని గుర్తొచ్చి గిఫ్ట్‌షాపుకెళ్ళాడు. చాలా తిరిగేసి కడకి గాజుతో చేసిన తాజ్‌మహల్ బొమ్మకొని పేక్ వేయించాడు.

పెళ్ళి రాత్రి పదిన్నరకి గనుక ఫస్ట్ షో చూస్తూ టైమ్‌పాస్ చెయ్యొచ్చని అటునడిచాడు.

ఇంతలో అతడి ప్రక్కనో రిక్షా ఆగింది. అందులోంచి రాజేశ్వరీ ఆమె భర్త దిగారు. ఆమె అతడ్ని గుర్తుపట్టినా పట్టనట్టే భర్తతో కబుర్లు చెబుతూ నవ్వుకుంటూ హాల్లో కెళ్ళిపోయింది.

ఒకనాడు తనని చూసి సిగ్గుపడి తలుపువాటుదాక్కున్న రాజేశ్వరి గుర్తు కొచ్చిందతనికి.

ఎంతలో ఎంతమార్పు!

అయితే రేపురాధ కూడా ఇలాగే....

ఆ వూహ మింగుడుపడలేదతడికి.

* * *

అవాళా గుళ్ళో ఒకే ముహూర్తానికి సుమారు పాతిక ముప్పై పెళ్ళిళ్ళవుతున్నాయ్. గుడిలోనూ గుడి ఆవరణలోనూ అంగుళం మేర కాళీలేకుండా జనం వున్నారు.

పట్టు చీరల పరపరలు పిల్లల ఏడ్పులూ పెద్దవాళ్ళహడావిడీ పురోహితుల మంత్రాలు మంటపంలో కూర్చుని అన్ని పెళ్ళిళ్ళకీ కలిపి వుమ్మడిగానూ ఆగకుండానూ మ్రోగుతున్న డోలూ సన్నాయి— అంతా అదోరకం లోకంగా అనిపించింది విశ్వానికి.

'ముగ్దువాళ్ళ ముచ్చట ఈ బ్రతుకూ..' అని పాడుతూ వాళ్ళ మధ్య నుంచేళ్ళాలనిపించింది. అంతలోనే తను మరీ పెసిమిస్ట్ పోతున్నాడీ మధ్య అని నిందించుకున్నాడు.

చాలా పెళ్ళిళ్ళల్లా రాధ పెళ్ళి కూడా గుంపులో గోవిందాగా జరుగుతున్నందుకు బాధపడ్తూ అందర్నీ తప్పించుకుని ఆ పెళ్ళి దగ్గరికెళ్ళి కాస్త ఎడంగా నిలబడ్డాడు విశ్వం.

పెళ్ళికొడుకూ పెళ్ళి కూతురూ పీటల మీద కూర్చున్నారు. ప్రత్యేక వేషంవల్ల పూలదండలవల్ల ఇద్దరూ స్పష్టంగా కన్పించడం లేదు.

మరొకరి ప్రక్కన కూర్చొనున్న రాధని చూసేసరికి ఎవరో తన గుండెల్ని వుక్కుహస్తాలతో నలిపేస్తున్నట్టుగా బాధపడ్డాడు. కళ్ళల్లో చిప్పిల్లిన కన్నీళ్ళని అతికష్టం మీద నిగ్రహించుకున్నాడు.

కాస్తముందుకెళ్ళి అక్షింతలు వేసి ఆశీర్వదిద్దామనుకునే సంకోచంతో ఆగిపోయాడు. ఎవరైనా తనని చూసి గుర్తిస్తే లేనిపోని సమస్యలు తలెత్తొన్పించింది. ఇప్పటికే తనవల్ల ఆమెకెంతో అన్యాయం జరిగింది. ఇక చిన్నపాటి అపకారం కూడా జరుగడానికి వీల్లేదు.

తను దూరాన్నుంచే రాధ సుఖంగా వుండాలని ఆశీర్వదించడం తప్ప వేరే ఏమీ చెయ్యడు. చెయ్యకూడదు.

రాధ అతడ్ని చూసింది. ఆమె కళ్ళు మిలమిల మెరిశాయి. సభ్యత మరిచి పీటల మీంచి లేచి వచ్చి అతడికి నమస్కరించింది.

సంభ్రమంలో తన చేతిలోని పేకెట్‌ని అందిచ్చాడు విశ్వం. ఏమిటన్నట్టు భృకుటి ముడివేసి చూసి పాకెట్ విప్పింది.

'సమాధిని బహూకరిస్తున్నావా విశ్వం?'

'పొరబడుతున్నావు రాధా. తాజ్ సమాధికాదు. ముంతాజ్‌యెడ షాజహాన్‌కున్న ప్రేమచిహ్నం అది'

'అయితే ఇది నీ ప్రేమచిహ్నమా? సంతోషంగా స్వీకరిస్తున్నాను విశ్వం. మరి నా ప్రేమచిహ్నం ఏది?' అతడి బోసివేళ్ళని చూపిస్తూ అడిగింది.

'సారీ రాధా. వ్రేలికి పెట్టుకుంటే ఆ వుంగరాన్నెవరైనా దొంగిలిస్తారేమోనని నా హృదయపు సేఫ్టీలాకర్లో భద్రపరిచాను'

'నాకు తెలుసు విశ్వం నీగుండెల్నిండా నేనే వున్నానని'

ఎవరో అతడ్ని రాసుకెళ్ళారు.

పెద్ద చప్పుడు.

తుళ్ళిపడి చూసాడు.

తాజ్ క్రిందపడి ముక్కలయ్యింది!

పిచ్చిగా చూశాడు వాడివంక. తనని రాసుకెళ్ళిన వాడి చెంప పగులగొడదామని చూశాడు గానీ అతడెప్పుడో జనంలో కలిసిపోయాడు.

వంగి తన హృదయంలానే ముక్కలైన తాజ్‌ని ప్రోగుచేశాడు.

గుండెలు మూగగా రోధిస్తోంటే పగిలిన తాజ్ జాలిగా బాధగా చూస్తోంటే ఇంకక్కడ వుండలేక తాజ్‌ని కాగితంలో చుట్టేసి వెనుదిరిగాడు.

చీకట్లో ఒంటరిగా నడిచెళ్ళి కాలువ వంతెన మీద కూర్చున్నాడు.

సంతోషంగా వున్నప్పుడూ, బాగా విచారంగా వున్నప్పుడూ అక్కడి కొచ్చి ప్రకృతినీ పారే కాలువనీ చూసి ఓదార్పుపొందుతాడు. కానిప్పుడు కాలువలో ఒక్క చుక్కలేదు!

ఈ పాటికి రాధ మరొకరి సొత్తైపోయి వుంటుంది.

ఇది వరకు రాధ తలపులూ రాధ మాటలూ రాధ వుత్తరాలు ఎంతో ఓదార్పుగా పన్నీటి జల్లుల్లా వుండేవి. ఇంకవేమీ లభ్యం కావు. అయిదేళ్ళ నుండీ అవిచ్ఛిన్నంగా సాగుతూవచ్చిన తమ ప్రేమ ప్రవాహానికివాళ గట్టు వేయబడింది. ఇవాళ్టి నుండీ రాధెవరో తనెవరో!


అతడి గుండెల్నిండా విషాదం గూడుకట్టుకుంది.

## 20

ఇంటికెళ్ళొచ్చిన విశ్వం ఇదివరకెన్నడూ లేనంత దిగులుగా పరధ్యానంగా వుండటం ప్రకాశరావుగారింట్లో వాళ్ళందరి వీపుల్నీతట్టి లేపి కూర్చోబెట్టి మరీ ఆలోచింప జేసింది.

ఇంకా వుద్యోగం రాలేదని వాళ్ళ వాళ్ళంతా ఏమన్నా అన్నారేమో! అనరూ ఇంట్లో పెట్టుకుని నాలుగు నెలలవుతోన్నా ఏ గుడ్డూ రాకపోతే!

తొందరగా ఏదోటి చూడండీ అం



24. ముందువైపు వ్రేళ్ళు కల్పి వెనక్కు దువ్వి 'బఫెట్' చేసుకోవాలి. వ్రేళ్ళుకల్పి ఒక పక్క చిన్నగా విడదీయాలి.



25. వదులుగా జడ వేసి తలలో ఒక పక్క పూలు పెట్టుకోవాలి.

ఓ వినరు. అదేదో వస్తేగానీ ఆ వాలుగక్షింతలూ వెయ్యడం పడదాయె. ఇవేం పెళ్ళిమాటలండీ అంతే నీకు తెలీదు వూరుకో అంటారు. లేకపోతే పెళ్లి కాకుండానే ఇంట్లో పెట్టుకోవడం ఏవిటి విడ్డూరంగాకపోతే!' అనుకుంది ప్రకాశరావుగారి భార్య.

ఎన్నడూ దీక్షగా మాసేరగని తారకూడా అత్తన్లోని మార్పు పసిగట్టి భుజాలు తడుముకుంది.

వుద్యోగం రాకపోవడమేగాక మరేదో కారణముండి వుంటుంది అని పసిగట్టింది రత్నావతి. మరిదిగారేదో లావున్నారేం. ఉద్యోగం గురించా లేక..'

'అబ్బే అదేం కాదండీ...' ఇబ్బందిగా మూస్తూ అన్నాడు.

'మరేవిటి చెప్పండి...'

ఇన్నాళ్ళని లేకుండా మీ ఇంట్లో వుండి మీ మీద ఆధారపడ్డం... పైగా లోకులు....'

లోకులు పలుగాకుల్లెండి. ఇతరుల్లో లోపాలు వెదకడమే తప్ప, ఆత్మవిమర్శ చేసుకోవడం ఈ లోకులకి తెలీదు లెండి. అలాటివాళ్లని మనం పట్టించుకోవడం అనవసరం'

ఆవాళ్టి నుంచీ హరి పరిచయం మరింత పెరిగింది. తరచూ కబుర్లేసు కూర్చుంటున్నారిద్దరూ.

ఈ పరిణామం చూసి బుగ్గలు నొక్కుకున్నారు. ఆపైన కంగారుపడసాగారు ఇంట్లోవాళ్ళు!

కుడితిలో పడ్డ ఎలుకలాగా వుంది. ప్రకాశరావుగారి పరిస్థితి.

తనకెంతో పలుకుబడి వుంది గనుక పది ఇరవైరోజుల్లో వుద్యోగం వేయించెయ్యొచ్చన్న ధీమాతో ఆ షరతు కొన్నకుని ఇంట్లో పెట్టుకున్నారు. కానదంత సులభం కాదని వెంటనే తెలిసిపోయింది. పైగా పరోపకారార్థం ఇతరుల్ని అర్థించడానికీ స్వంత అల్లుడి గురించి అడుగడానికీమధ్య చాలా చాలా తేడావుందని గుర్తించక తప్పలేదు.

ఇంట్లో భార్యా పోరొకటి. విశ్వం తండ్రీ వాళ్ళూ తనని అసమర్థుడనుకుంటున్నారేమో నన్న భయమొకటీ. అందుకే తనకి తెలిసిన వారి ద్వారా బ్రోకర్ల ద్వారా లంచం ఇవ్వడానికి సిద్ధపడి అభిమానం చంపుకుని మరీ కృషి చేస్తున్నారు.

అవో కొలిక్కి రావడం లేదని ఇదై పోతోంటే రత్నావతి విశ్వంతో చనువుగా వుండటం మరీ కలత పెట్టిందాయన్ని. భర్తకి దూరంగా వుంటోన్న ఆడది. ఏ క్షణంలో ఏం బుద్ధి పుడుతుందోనని భయపడి 'నీ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నాలెంత వరకూ వచ్చాయో వెంటనే తెలియజేయి' అంటూ అల్లుడికి ఉత్తరంరాశాడు ప్రకాశరావుగారు!

* * *

ఒక ప్రైవేటు ఫర్మ్‌లో కెమిస్ట్ పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చింది విశ్వానికి. అంతా ఎంతో సంతోషించారు. విశ్వం సరేసరి.

ప్రకాశరావుగారు చిన్నసైజు ఉపన్యాసం ఇచ్చారు.

'నువ్వేం కంగారుపడకు. ఏ మంత్రిగారిచేతో వాళ్ళకి ఫోన్ చేయిస్తాలే. అలాగని మన కృషిలోపం వుండకూడదు. వాళ్ళేం తయారుచేసేదీ లెటర్ హెడ్‌లోవుంది గనుక వాటి తయారీకి సంబంధించిన మేటరంతా బాగా చదువు. మార్కెట్ పొజిషన్ కూడా కనుక్కో, తెలిసిందా? రేపు ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలకైనా జవాబు తెలీకపోతే తెలీదని ఫ్రాంక్‌గా చెప్పెయ్ గానీ తెలిసీ తెలీనిదాన్ని చెప్పొద్దని ప్రయత్నించకు. ప్రైవేటు కంపెనీవాళ్ళు చెప్పడానికే ప్రాముఖ్యతిస్తుంటారు. రేపు టక్‌చేసి టైకట్టుకువెళ్ళు. టై కావాలిస్తే మావాడ్నడుగు ఇస్తాడు. మరిహ చదువుకో..' అనెళ్ళిపోయారు.

ఈ జాబ్ తప్పకుండా వస్తుందని విశ్వసిస్తున్నాడు విశ్వం.

కెమిస్ట్ పోస్టుగనుక ఫైల్స్‌లో కూరుకుపోనక్కర్లేదనీ, తన చదువు సార్థకమవుతుందనీ ఎంతగానో ఆనందిస్తున్నాడు.

ఆ రాత్రి కెమిస్ట్రీనో పట్టు పట్టేడతడు.

మర్నాడు ఇన్‌షర్ట్ చేసి టై కట్టుకుని టిప్ టాప్‌గా తయారయ్యాడు. అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుని ఆశ్చర్యపోయాడు తనేనా అనుకుని. ఇప్పుడు గ్రాడ్యుయేట్‌లా పెద్ద ఉద్యోగానికి తగిన అభ్యర్థిలా వున్నానని సంబర పడ్డాడు. ఇదివరకిలా వేషం వేసుకోనందున సెలక్ట్ కాలేదేమోనని అనుమాన పడ్డాడు.

అతడ్ని చూసి సంభ్రమంతో తన గదిలోకిపారిపోయి తలుపుసందులోంచి రెప్పార్పకుండా చూడసాగింది తార తన స్వప్న సుందరుడులావున్న విశ్వాన్ని. రత్నావతి రెప్పవెయ్యడంమర్చిపోయింది.

'అల్లుడు గారు అందగాడే సుమా. తారా ఇద్దరూ చక్కని జోడీ సుమా' అనుకుందామె తల్లి.

అందరికీ చెప్పి ఆటోలో తిన్నగా ఆ కంపెనీ ఆఫీసుకెళ్ళాడు విశ్వం.

రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసుల్లా బూజు పట్టి శిథిల భవనంలామా లేదు. చాలా అందంగా అధునాతనంగా గ్లాస్ డోర్స్‌తో డోర్ కర్టెన్స్‌తో ఆకర్షణీయంగా ఉంది.

డోర్ త్రోసుకుంటూ లోపలికెళ్ళాడు.

ఫ్యాన్ విష్ చేశాడతని వేషానికి.

లోపల పులి చర్మం ధరించినట్టున్న సోఫాలు. కాళ్ళకింద ఎర్రటి వాల్ టు వాల్ కార్పెట్లు. అన్ని వైపులా ఫోన్లు. గోడలకి రమణీయ చిత్రాలు. ఆ కంపెనీ తాలూకు ఫ్యాక్టరీలూ, వర్కింగ్ స్టాఫ్సూ, ఫంక్షన్ల ఫోటోల రూపం ధరించాయి.

ఆదివారమవడంవల్ల రిసెప్షనిస్ట్ తప్ప ఆఫీసు జీపులెవ్వరూ లేరు.

అతడి కన్నా ముందు వచ్చిన సుమారు పదిమంది అభ్యర్థుల్ని శల్య పరీక్షచేసి రిసెప్షనిస్ట్ దగ్గరి కెళ్ళాడు.

సన్నగా పొడుగ్గా నాజూగ్గా పెదాలకి లిప్‌స్టిక్‌తో బొడ్డు కిందక్కట్టిన చీరతో రబ్బరు బొమ్మలావుంది. వైస్ గాళ్ అనుకుంటూ 'హలో' అన్నాడు.

తిరిగి విష్ చేసి అతడి పేరడిగి లిస్టులో టిక్ పెట్టుకుని 'ప్లీజ్ బీ సీటెడ్' అంది తీయగా.

సోఫా మీద దర్జాగా కూర్చున్నాడు. మెల్లగా ప్రక్కవారి చదువుల గురించి ఎంక్వైరీ చేశాడు.

కెమికల్ ఇంజనీర్స్, యమ్మెస్సీ కెమిస్ట్రీ వాళ్ళూ, అనుభవం ఉన్న వాళ్ళూ రావడం చూసి అదిరిపడ్డాడు.

కేవలం ఎనిమిదొందల జీతానికి ఇంజనీర్లుకూడా వస్తున్నారంటే ఎంత చవకైపోయాయి డిగ్రీలు!

ఫోన్ మ్రోగింది. రిసెప్షనిస్ట్ రిసీవరెత్తి 'హలో...' అంది.

విశ్వమే కాదు మిగతా వాళ్ళూ అదిరిపడి తమ చెవుల్ని ఫోన్ మాటలకప్పజెప్పేశారు.

'ఎవరండీ? మంత్రిగారి పి.ఏనా? గుడ్ మార్నింగ్ సార్. వాట్ కెన్ ఐ డూ ఫర్యూసార్..? చెప్పమన్నారా? అలాగే సార్.. వాటీజ్ హిజ్ నేమ్? యస్..యస్.. పెర్సనల్ మేనేజరు కారు రాగానే చెబుతున్నార్.

మీకు ఫోన్ చెయ్యమని కూడా చెప్పమన్నారా? ఓ.కె సార్. థాంక్యూ.

ఆమె అప్లికేషన్ ఫైల్లోంచి ఓ అప్లికేషన్ బయటికి తీసి ఓ స్లిప్ మీద ఏదో రాసి దానికి పిన్ చేసింది.

తన మామగారే తన గురించే ఫోన్ చేయించి ఉంటారనుకుని పొంగిపోయాడు విశ్వం. గర్వంగా అందరి ముఖాల్లోకీ చూశాడు. తనకన్నా ఎక్కువ అర్హతలున్న వాళ్ళని మాసేసరికి మనసంతా చేదుగా అయిపోయింది.

ప్రేమలోనూ, యుద్ధంలోనే కాదు ఇంటర్వ్యూల్లో కూడా మోసం. అన్యాయం. ఫెయిర్ గేమ్ లాటి మాటల కర్థం లేదని సమర్థించుకున్నాడు.

కాస్సేపటికి ఇంటర్వ్యూ మొదలైంది.

విశ్వాన్ని పిలిచారు. అతడు లోపలికెళ్ళబోతోంటే ఒకతను స్టైలుగా వచ్చి రిసెప్షనిస్ట్‌తో ఏదో చెప్పేడు. ఆమె కంగారుగా లేచొచ్చి విశ్వాన్ని ఆపి అతగాడ్ని లోపలికి పంపింది. ఇంటర్ కమ్‌లో లోపలి వాళ్ళతో కాబోలు మాట్లాడింది.

అతడు నాలుగు నిమిషాల్లోనే వచ్చేశాడు. అతడి వెంట ఇంటర్వ్యూ చేసే ఇద్దరెళ్ళి పోయారు.

విశ్వాన్ని పిలవగా లోపలికెళ్ళాడు. లోపల చీఫ్ కెమిస్ట్ ఒక్కరే వున్నారు. అసలు ఇంటర్వ్యూ అయి పోయిందనిపించింది. డీలా పడి పోయాడొక్కసారే.

ఏవో రెండు చిల్లర ప్రశ్నలేసి అన్నాడతడు 'మేం ఒకవేళ సెలక్ట్ చేసుకుంటే మా ఫార్మ్‌లోనే వుంటామని అయిదేళ్ళకి బాండు రాసి ఇవ్వాలి. మొదటి రెండేళ్ళు ట్రైనింగిస్తాం. అంటే మొదటి ఏడాది నెలకి అయిదొందలు, రెండో సంవత్సరం ఆరొందలూ చొప్పునిస్తాం. తర్వాత రెగ్యులర్ పేలో ఫిక్స్ చేస్తాం. మీ కిష్టమేగా?'

అవాక్కైపోయాడు.

ఆకర్షణీయమైన జీతమంటూ ప్రకటించి ఇప్పుడు ట్రైనింగ్, బాండు అనటం......

'సారీ' అని లేద్దామనుకునేసరికి తన సుదీర్ఘ నిరుద్యోగ పర్వం కళ్ళ ముందు కదిలింది.

'నాకిష్టమే సార్' అనేశాడు.

'మీరిక వెళ్ళొచ్చు. వేకన్సీలుంటే తెలియజేస్తాం'

థాంక్స్ చెప్పి బయటికి వచ్చాడు విశ్వం.

'ఇందాక లేటుగా వచ్చాడూ అతడు మినిస్టర్ కేండిడేట్ అట. అతడి మెళ్ళో ఉద్యోగహారం వేసి చక్కాపోయారు పెర్సనల్ మేనేజర్, ప్లాంట్ మేనేజరూ' అన్చెప్పేరొకరు.

ఆపై జరుగుతున్న తతంగమంతా హంబక్కేనని అర్థమై పోగా విసురుగా ఉక్రోషంతో బయటికి నడిచాడు.

* * *

"హలో" పలకరించాడు వర్మ. "ఏవిటంత స్పీడుగా వెళ్ళిపోతున్నారు"

"ఏం లేదు. మీరిక్కడ..." సెక్రటేరియట్లో పరిచయమైన అతడితో అన్నాడు.

"మా ఇల్లిక్కడికి దగ్గరే లెండి. మీకేదైనా జాబ్ వచ్చిందా?"

"అదొస్తే ఇలా రోడ్డుమీద ఎందుకుంటాను" నవ్వాలని ప్రయత్నిస్తూ అన్నాడు విశ్వం.

"నేనూ మీతో కలిశాన్లెండి"

"అదేం? సెక్రటేరియట్ జాబ్."

"అసెంబ్లీ సెషన్స్ జరుగుతున్నాయి గనుక పని ఎక్కువగా—

వుందని టెంపరరీగా వేసుకున్నారు. సెషన్స్ అయిపోయాయి. మమ్మల్ని కూడా ఇంటికెళ్ళమన్నారు.

'బాడ్‌లక్...'

'దానికేం లెండి, మీకో గుడ్ న్యూస్. నాకు మొన్ననే పెళ్ళి అయ్యింది. మీకు చెబుదామని చూశానుగాని అడ్రస్ తెలియదు. పైగా అనుకోకుండా హడావుడిగా అయిపోయింది. మంచం పట్టిన మా నాయనమ్మ నా పెళ్ళి చూడాలని పట్టుబట్టిందిలెండి...రండి మా ఇల్లు చూద్దురుగాని'

కాదన్లేక అనుసరించాడు

ఇల్లు నీట్‌గా సర్ది వుంది. ఇల్లాలి మహిమ అనుకోకుండా వుండలేకపోయాడు. మనస్సు ఎందుకో ఊరికే రోదించసాగింది. మరేం గుర్తుకొచ్చిందో! ఒక ప్లేట్‌లో అరిసెలు, సున్ని వుండలు, లడ్డూలు పెట్టి తీసుకొచ్చాడు వర్మ.

'నా మిసెస్‌ని పరిచయం చేద్దును గాని ఇప్పుడు ఆమె లేదు. బంధువుల ఇంటికి వెళ్ళింది ఇంతక్రితమే...'

'మరోసారి పరిచయం చేసుకుంటాన్లెండి'

'పెళ్ళి ఫోటోలు చూడండి' ఆల్బమ్ తెచ్చి ఇచ్చాడు. మొదటి ఫోటో చూసి మ్రాన్పడిపోయాడు. గబగబా తిరగేసి అర్జెంట్ పని వుందని చెప్పి పరుగులాంటి నడకతో వెళ్ళిపోయిన విశ్వాన్ని వింతగా చూస్తుండిపోయాడు వర్మ. ఆ ఫోటోలో వున్నది....రాధ!

## 21

కరుణని ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రిగా పేర్కొని ప్రచారం చేస్తున్నారు పత్రికల వాళ్ళు, పబ్లిషర్లూ. అతితక్కువ కాలంలో అపూర్వ పేరు ప్రతిష్టలు సంపాదించుకుంది ఆమె. చక్కని శైలితో సులభమైన వాక్యాలతో సున్నిత పదాలతో హృదయాన్ని హత్తుకునే సంఘటనలతో వేలాది పాఠకుల్ని ఆకట్టుకుంది. వారి అభిమాన రచయిత్రి అయ్యింది.

ప్రస్తుతం రెండు వార పత్రికల్లో ఆమె నవలలు సీరియల్‌గా ప్రచురింపబడుతున్నాయి. ఆ మధ్య ఒక మాస పత్రికలో ప్రచురించబడ్డ నవలను, ఇంకో డైరెక్ట్ నవలను ప్రచురించాడు ఓ పబ్లిషర్. సీరియల్‌గా వస్తున్న వాటిల్లో ఒక నవలను ఒక ప్రముఖ నిర్మాత సినిమాగా తీస్తూవుండడంతో ఆమె పేరు మార్మోగిపోతోందని చెప్పాలి.

ఆమె కలం నుండి వెలువడ్డ ప్రతి రచనా విశ్వం చదువుతున్నాడు. ప్రతి రచనా ఒక మహోన్నత వ్యక్తిని దృష్టిలో వుంచుకుని రాస్తున్నట్లు ఆ వ్యక్తి తనే అయినా ఆశ్చర్యపడనక్కర్లేదని అనుకున్నాడు. కథానాయకుడు తన ఛాయలా సర్వగుణ సంపన్నుడిగా ఆమె చిత్రిస్తూ వుండడం చూసి ఆమె కలల్లో విహరిస్తోందని అనుకున్నాడు. ఎంతటివాడైనా పరిస్థితుల చేతుల్లో బానిసేనని ఆఖరికి దేవుడు మనిషిగా పుట్టినా అన్నేసి బాధలు భరించాల్సి రావడం పరిస్థితుల వల్లనేనని

వాస్తవాన్ని వివరిస్తూ ఆమెకు ఉత్తరం రాశాడు. ఆదర్శాల మార్గం పరిస్థితుల విషమ ప్రాబల్యంవల్ల కంటక ప్రాయమైనప్పుడు ఎంతటి ధీరోదాత్త హీరో అయినా వెనుకంజవేసి మరో సురక్షిత మార్గాన్ని ఎన్నుకుంటాడనీ ఆ విషయం. ఆమె రచనలో ప్రతిబింబించాల్సిన అవసరం వుందని కూడా పేర్కొన్నాడు.

మొదట ఉత్తరం రాయకుండా తనే వెళ్ళి ఆమెతో చర్చిద్దామనుకొన్నాడు గానీ ముఖం చెల్లక ఊరుకొన్నాడు.

తన పెళ్ళి ఒప్పందం గురించి ఈ పాటికామెకి తెలిసే వుంటుంది. గనుక తన ఉత్తరాన్ని చూసి నవ్వుకుంటుందేమో అన్పించింది. గొప్ప పేరూ డబ్బూ గడిస్తోంది గనుక తనని మరచినా మరచిపోయి వుండొచ్చుననుకొనే సరికెందుకో గుండెలు మూల్గాయి!

ఆ మధ్య వెళ్ళిన ఇంటర్వ్యూ మీద అతడేమీ ఆశపెట్టుకోలేదు. ఆవేళే మరొకర్ని సెలక్ట్ చేసుకొన్నారని తెలీడం వల్ల ఆ సంగతి మర్చిపోయాడు కూడా.

కాని ప్రకాశరావుగారొరోజన్నారు 'మొన్న ఇంటర్వ్యూ బాగా చెయ్యలేదటగా, అందువల్లే పోస్టింగివ్వలేకపోయాం సారీ అన్నారు ఫోన్ చేస్తే'

దిమ్మెర బోయాడు.

'ఇంటర్వ్యూ సరిగ్గా చెయ్యకపోవడమేమిటి? వాళ్ళు పెర్సనల్ విషయాలే చూడడిగారు. చెప్పేను. సబ్జెక్ట్‌ని టచ్ చెయ్యందే!'

'ఏమో మరి, అలా అన్నారు.'

'ఎవరో మంత్రి గారు ఫోన్ చేశారండి మేముండగానే. ఆయన అభ్యర్థిని సెలక్ట్ చేసినట్లు చెప్పేరప్పుడే ఇంకేవంకా దొరక్క అలా అమంటారు'

'ఏమైనా మన లోపం వుండకూడదోయ్ అన్నట్టు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి దగ్గర ఒక్కోసారి అప్పటికప్పుడు అక్కడున్న వాళ్ళని పిలిచి టెంపరరీ పోస్టులకి పంపిస్తుంటారు. అప్పుడప్పుడూ వెళ్ళొస్తూ వుండు'

తలూపేడు.

మర్నాటి నుంచి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికెళ్ళిరావడం అతడి దినచర్యలో ఒక భాగమయ్యింది.



26. వెంట్రుకల్ని మూడు భాగాలుగా విడదీయాలి. మొదటి, మూడవ భాగాల్ని వదిలి రెండో భాగాన్ని తిరిగి రెండుగా విడదీసి వాటితో రెండు ఉండలు చేయాలి. పిన్నులు గుచ్చి వాటిని బిగుతు చేయాలి.

ఆ తర్వాత మిగతా రెండు భాగాల్ని కుడివైపు తీసుకుని వాటిని పైన మెలి తిప్పాలి. అదే పద్ధతిలో తిరిగి ఎడంవైపు తీసుకుని మెలితిప్పాలి. ఆ విధంగా చేసేప్పుడు కింది భాగాన్ని పూర్తిగా కప్పాలి. పిన్నులు పెట్టి ఆ తర్వాత మొదటి ఉండపై పువ్వులు అలంకరించాలి.

అవేలాయాఫీసే నిరుద్యోగి జీవితంలా శిథిల గోల్కొండకన్నా అధ్వాన్నంగా వుంటుంది. దానిముందు ఎండలో చెమటలు క్రక్కుతూన్న గంటల కొద్దీ నిలబడే నిరుద్యోగుల్ని వారి సహనాన్నీ చూస్తే శాపగ్రస్త ఋషులేమో అనిపిస్తూంటుంది.

వారి కళ్ళల్లో మిణుకుమిణుకుమని వెలిగే ఆశాజ్యోతి ఆరిపోయినవాడేమవుతారని వెర్రిగా ప్రశ్నించుకుంటూంటాడు విశ్వం అప్పుడప్పుడూ

చదువుకున్న వాళ్ళేగాక చదువు లేని నిరుద్యోగులు కూడా తీర్థప్రజల్లా వచ్చి వాళ్ళిచ్చే కార్డుల కోసం ఎండలో ఆకుల్లేని చెట్ల నీడల్లో ఆడామగా పడుతోన్న పాట్లు చూస్తోంటే ఇదా నా దేశం అనిపిస్తుందెవరికైనా.

రోజులాగే అనంతమైనక్యూలో రెన్యూవల్స్ కోసం నిరీక్షిస్తోన్న నిర్భాగ్య సహోదరుల్ని కళ్ళతోనే పరీక్షించి లోపలికెళ్ళబోతోంటే వర్మా అతడితో బాటు రాధా ఎదురొచ్చారు.

ఎవరినైతే మరచిపోవాలనుకుంటున్నాడో ఎవరినైతే తప్పించుకు తిరగాలనుకుంటున్నాడో వారే ఎదురయ్యేసరికి అప్రతిభుడయ్యాడు, తత్తరపడ్డాడు.



27. వెంట్రుకల్ని దువ్వి వాటిని పైకి ఎత్తాలి. తర్వాత వాటిని పై నొకటి కిందొకటి ఉండేట్టు రెండు భాగాలుగా విడదీయాలి. పై దాన్ని మెలి పెట్టాలి. కింది భాగాన్ని ఉండగా చుట్టాలి. తర్వాత వాటిని పిన్నులతో బిగుతు చేయాలి. కొప్పులో ఓ పక్కగా పువ్వులు పెట్టుకోవచ్చు.

'హల్లో విశ్వం. ఈ మధ్యసలు దర్శనాలు లేవేం? అన్నట్టేమ నా మిసెస్ రాధా. మొన్ననే డిగ్రీ పాసయ్యింది. జాబ్ చేద్దామని ఎంప్లాయిమెంట్లో రిజిస్ట్రేషన్ కోసం తీసుకొచ్చాను. ఇతను విశ్వం నా ఫ్రెండ్'.

'భలేవారే. విశ్వం నాకు తెలీకపోవడమేమిటి. ఏం విశ్వం, అప్పుడే మర్చిపోయావా?'

'అబ్బే... అది కాదు... మరేంటంటే..'' నీళ్ళు నమిలాడు.

'అయితే మీ ఇద్దరికీ ఇదివరకే పరిచయాలూ గట్రా వున్నాయన్నమాట. కొంపతీసి ఒకే ఊరువాళ్ళు కాదు కదా?'' వర్మా అన్నాడు నవ్వుతూ..

'కొంప తియ్యాల్సిందే. ఒకే ఊరు ఒకే కాలేజీ ఒకే వీధిన అని ఆగి ' మా పెళ్ళికి తప్పకుండా వస్తాననుకొన్నాము. అన్నది.

'వద్దామనే ప్రయత్నించాను కానీ.' అప్పుడు గుర్తొచ్చింది వర్మాకి అనాళ రాధ ఫోటోని చూసి పరుగెత్తిన సంగతి. బహుశా రాధని మూగగా ప్రేమించి వుంటాడు.. ఆమెకి పెళ్ళైపోయిందని తెలిసి భరించలేక .. సానుభూతిగా చూశాడు వర్మ మిత్రుడివంక.

'మా ఇంటికిరా విశ్వం. తీరిగ్గా అన్ని విషయాలూ మాట్లాడుకుందాం'

'అలాగలాగే' ఎవరో తరుముతున్నట్టు శలవు తీసుకొని వేగంగా అడుగు వేశాడు.

## 22

'మీతో అత్యవసరంగా మాట్లాడాలి. ఓ సారి రావాల్సిందిగా కోరుతున్నాను' అంటూ కరుణ ఉత్తరం రాసింది.

తను వెయ్యాల్సినవేమీ లేదు. గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చుంటే ఇది వరకట్లా అల్లుడని గౌరవంగా చూట్టం లేదు. నిరుద్యోగి అల్లుడని ఎత్తిపొడుస్తూన్నారు. అంచేత వెంటనే బయల్దేరాడు విశ్వం.

ఆత్మీయంగా ఆహ్వానించింది కరుణ

'ఇన్నాళ్ళకి దయ కలిగినందుకు సంతోషం'

'కానీ నా పరిస్థితి...

''తెలుసుగనుకే తప్పు పట్టటం లేదు. ఉత్తరంలో ఏదేదో రాశారేమిటే'' ఫలహారం ప్లేటుతెచ్చి ఎదురుగుండా వున్న టీపాయ్ మీద పెడుతూ అంది.

'రాయడం వరకే నా బాధ్యత దానికి వివరణ ఇవ్వడానికి నేను రచయితను కాదు'

'కాని మీరు రైటర్ మేకర్'

'అదేమోగాని నేను మీ అభిమాన పాఠకుడ్ని. మీ రచనాపాటవం నన్ను బాగా ఆకట్టుకొంది కరుణా. నువ్వీ రోజున పాఠకుల అభిమాన రచయిత్రిగా ఖ్యాతినార్జించినందుకు నిజంగా నాకెంతో సంతోషంగా వుంది. అనామకంగా పడివున్న ఒక విత్తనాన్ని భూమిలో పాతి ఇన్నినీళ్ళు పోశానంతే. ఇవాళక్కడ పుష్పఫల భరితమైన మహావృక్షం వుంది. అందుకు చాలా ఆనందంగా గర్వంగావుంది. ఆయామ్ రియల్లీ ప్రౌడ్ ఆఫ్ యూ ఇదివరకట్లా ఆమెని పరాయి దానిలా చూడలేకపోతున్నాడు. మధ్య మధ్య ఏకవచనంతో సంభోదిస్తున్నాడు కూడా.

'ఇంకా చెప్పండి. వెన్నెల సోనల్లాంటి మీ తీయని మాటలు వింటూ ఎప్పుడూ ఇలాగే వుండి పోవాలనిపిస్తోంది''

ఆమె మొఖంవంకే చూస్తుండిపోయాడు కొన్ని క్షణాలపాటు.

ఆమె రెప్పలు బరువుగా సిగ్గుతో వాలిపోయాయి.

'ఏమిటలా చూస్తున్నారు అపరిచితని చూసినట్లు?

'కళాముఖంలో శోభాచిహ్నం లేదే అని' ఆమె తలవంచుకుంది. కళ్ళు సజలమయ్యాయి.

''నవలల్లో అన్నేసి ఆదర్శాలు వల్లించే నువ్వెందుకు వాటిని పాటించవు కరుణా? బొట్టునెందుకు ధరించకూడదు చెప్పు? నిన్నిలా చూస్తే పాఠకులేమనుకుంటారో తెలుసా?'

'అందుకే బయటికెక్కడికీ వెళ్ళటం లేదు'

'కాని అది పరిష్కారం కాదు'.

''నా దేవుడు స్వయంగా నా నుదుట తిలకాన్నలంకరించే వరకూ అలంకరించుకోదలచలేదు''

'అంటే? వాట్యూమీన్?'

'నేనంటున్నది నిజమేనండీ. మీరే నా దేవుడు. పాశవలా ఎత్తిపొడుపులా తప్ప అనుభూతులూ ఆనందాలూ లేని మోడులాంటి నా జీవితవనంలో వసంతంలా మీరు ప్రవేశించారు. మూగబోయిన హృదయవీణ తీగల్ని సరిచేసి అనురాగపు ప్రేళ్ళతో మీటి మధురగీతం ఆలాపించారు. నా జీవనకావ్యనికో అర్థాన్నీ ప్రత్యేకతనీ సమకూర్చి నాకు పునర్జన్మ ప్రసాదించారు. అలాంటి మీరు తప్ప నాకింకెవరు దేవుడు? అందుకే మిమ్మల్ని చేతులెత్తి అర్థిస్తున్నాను. మీరు నాబాధ్యత వహించక్కర్లేదు. శారీరక సుఖాలివ్వక్కర్లేదు తాళికట్టక్కర్లేదు. కేవలంగా నుదుట కుంకుమ దిద్ది మానసికంగా మీ భార్యని కానివ్వండి చాలు. ఆ తృప్తినీ ఆనందాన్నీ నాకివ్వండి చాలు. ప్లీజ్.. అంతకంటే మిమ్మల్నేమీ కోరను... అర్థించను'

'కన్నీరు కారుస్తూ బేలగా అంటోన్న కరుణని చూసేసరికతడి గుండెలు ద్రవించాయి. ఆమెని గాఢంగా హృదయాన్ని హత్తుకోవాలన్న ఆవేశం కలిగింది. కాని వెంటనే నిగ్రహించుకొన్నాడు.

'నీకు తెలీదు కరుణా. నా గురించిన నిజాలు నీకు తెలిస్తే నన్ను దేవుడు కాదు పరమ రాక్షసుడివంటావ్'

''శూర్పణఖ ముక్కుచెవులు కోయించినంత మాత్రాన, శూద్రకుడ్ని దారుణంగా వధించినంత మాత్రాన, వాలిని ధర్మవిరుద్ధంగా నేలకూల్చినంత మాత్రాన రాముడు దేవుడుకాకపోయాడా నా దేవుడు కాకపోవడానికి?'

''నీకెలా చెప్పాలో తెలీడంలేదు కరుణా. నేను దుర్మార్గుడ్ని! ప్రేమించిన పడతిని మోసంచేసి పవిత్రమైన పెళ్ళిని వ్యాపారంగా మార్చిన పాపిని దుష్టుడ్ని! అలాటి నేను నీనుదుటెలా తిలకం దిద్దగలను? అద్దంలాంటి నీ హృదయంలో నా నీడ ఎలాపడనివ్వగలను? నన్ను క్షమించు కరుణా నేను మనిషిని. నిర్భాగ్య నికృష్ట మనిషిని తప్ప
దేవుడ్నికాదు. నన్ను క్షమించు కరుణా క్షమించు...

వినవినా బయటికి నడిచినవాడల్లా గేటు దాటబోతూ ఆగి వెనుతిరిగి చూశాడు.

విషాదమూర్తిలా వుంది కరుణ!

ఒక్కక్షణం ఆలోచించాడు.

ఒక స్థిర నిశ్చయానికొచ్చాడు.

గబగబా ఆ అపక్కనున్న మల్లె పాదని సమీపించి మల్లెమొగ్గలో పది కోసుకెళ్ళి 'కరుణా — కుంకుమ తీసుకొస్తావా?' అన్నాడు. స్నిగ్ధంగా చూస్తూ.

ఆమె కన్నీళ్ళు ఆనంద భాష్పాలుగా మారిపోయాయి. సంభ్రమంతో సంబరంతో పరుగునెళ్ళి దేవుడి పూజా మందిరం ముందున్న కుంకుమ భరిణె తెచ్చింది.

ఆమెనుదుట కుంకుమ రేఖను దిద్ది తలలో రెండు పూలు గుచ్చి మిగిలినవి తలంబ్రాలుగా పోశాడామె తలపైన.

ఆమె పొంగిపోయింది. పరవశించిపోయింది.

కోటికోయిలలు గళాలిప్పినట్టూ జగమంతా నందనవనమై పూలపరిమళాలతో నిండిపోయినట్టు దేవదుంధుభీలు మ్రోగినట్టూ నింగిలోని దేవతలంతా పూలజల్లులు కురిపించినట్టూ అనుభూతి చెందింది కరుణ.

వెంటనే అతడి పాదాలకి నమస్కరించింది.

'స్త్రీస్థానం పురుషుడి పాదాల దగ్గర కాదు కరుణా హృదయంలో'

'అది మనుషుల విషయంలో కాని దేవుడి విషయంలో కాదు. దేవుడి పాదాలనే కదా మనం పూజించేది!

ఆమె వంక జాలి, బాధ, ఆనందం, అభిమానం అన్నీ మిళితమైన చూపుల్తో చూసి చిన్నగా నిట్టూర్చి 'మరినే వస్తాను కరుణా' అన్నాడు.

'మంచిది కాని మీ ఈ కరుణని మర్చిపోరుకదూ? మీకే అవసరమొచ్చినా మీకేబాధ కలిగినా ఏ వేళనైనా సరే వస్తారు కదూ? మీ దర్శనం కోసం ఓ పిచ్చిభక్తురాలు అహరహం తపిస్తుంటుందని జ్ఞప్తిలో వుంచుకుంటారు కదూ?

అతడి కళ్ళు చెమ్మగిల్లాయి.

ప్రేమగా చూస్తూ తలూపి.. 'వస్తాను కరుణా' అంటూ ముందుకి నడిచాడు విశ్వం.

అతడు కన్పించేంత వరకూ ఆరాధనగా చూస్తుండి పోయిందామె!

# 23

బాలానగర్లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కి వెళ్ళి ఏమైనా ఖాళీలున్నాయేమోనని కొన్ని పరిశ్రమల వాళ్ళనడిగి అడిగి నిరాశతో వెనుదిరిగాడు విశ్వం. వర్మ కన్పించి బలవంతంగా వాళ్ళింటికి లాక్కుపోయాడు.

రాధ కూడా ఎంతో సంతోషించి భోజనం ఏర్పాట్లు చేసిందిక్షణాల్లో.

విశ్వానికి మాత్రం ఆమె తననెక్కడ నిలదీస్తుందోనని చాలా గాభరాగా వుంది. ఉద్యోగం కోసం పెళ్ళికుదుర్చుకున్నావుగా మరింకా రాలేదేమని ఎత్తిపొడుస్తుందని భయంగా వుంది.

ఆమె ముఖంలోకి చూడలేక ఏదో చెయ్యరాని తప్పు చేసినవాళ్ళా తలొంచుకొని కూర్చున్నాడతడు.

కాని రాధ ఒక స్నేహితుడితో మాట్లాడినట్టుగానే సంకోచరహితంగా మాట్లాడి ఆశ్చర్యాంబుధిలో ముంచేసిందతణ్ణి.

'ఇక మేం ఉద్యోగాల వేట విరమించుకుందామనుకుంటున్నాం. బ్యాంకులో సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీము క్రిందో, గ్రామోదయ పథకం క్రిందో అప్పు తీసుకొని టైపు ఇన్‌స్టిట్యూట్ గాని, జీరాక్స్ సెంటర్‌గాని లేక రెండు గాని తెరుద్దామనుకుంటున్నాం'' అన్నాడు వర్మ.

'బ్యాంకు ఎంతిస్తుందేమిటి?'

మనం పదిశాతం పెట్టుకుంటే మిగతాది బ్యాంకిస్తుంది. ఓ ఇద్దరు పెద్ద మనుష్యులచేత జామీనిప్పించాలి''

''అయితే అవి నీలాటి వాడిక్కానీ పైసా ఆస్తిలేని నాలాటి వాడిక్కాదన్న మాట..

'నంటైనట్లుంది. రెండు నిమిషాల్లో వస్తాను మాట్లాడుతుండండి' వర్మ అన్నాడు చొక్కా ధరిస్తూ.

''ఇప్పుడెందుకండీ...''

''స్వీట్లు కిళ్ళీలు తెద్దామనీ..'' అంటూ బయటికి నడిచాడు.

''ఏదో తప్పు చేసినట్లు నా ముందు కూడా ఫీలవుతావేం విశ్వం'' బాధగా జాలిగాచూస్తూ అందామె.

''నిజంగానే తప్పు చేశాను గనుక''

''అది నువ్వు చెయ్యాలని చేసింది కాదుగా''

''ఏమైనా ఫలితం ఒకటేగా..''

''అయితే గతాన్ని మర్చిపోలేవా?''

''అదంత సులభమా? పోనీ నువ్వు మర్చిపోగలవా?''

ఆమె మౌనం వహించింది.

''జీవితం హాయిగా గడవటం కోసం కొన్ని కొన్ని ప్రియమైన వాటినీ అప్రియమైన వాటినీ కూడా మరచిపోవాలి. మరచిపోతాం కూడా. కాని కొన్నిట్లని మరవడం అసాధ్యమవుతుంది. అలాటి వాటిలో చేరతాయి ప్రేమా ద్రోహమూనూ. ఆ రెండిట్లతోనూ నాకు సంబంధం వుంది. ఇంకెలా వాటిని మరచి ఏమీ జరగనట్టూ, నేనూ లోకమూ హాయిగా వున్నట్టూ ఎలా భ్రమపడగలను?''

ఓ క్షణానంతరం అందామె ''ఏమైనా నువ్వుమారాలి విశ్వం. కనీసం పరిస్థితుల కనుగుణంగా మారి నట్లు కన్పించనైనా కన్పించాలి. నీ కోసం కాకపోయినా కాబోయే నీభార్య కోసమైనా తప్పదు''.

''భార్యా! అవును అయితే గియితే ఆమె నాభార్య అవుతుంది. గానీ అర్ధాంగి కాలేదు''

''విశ్వం!''

విస్మయంగా జాలిగా ప్రేమగా అతణ్ణి చూస్తూండిపోయిందామె.

మౌనం రాజ్యమేలింది కాసేపు.

''మూగదేవుళ్ళా కూర్చున్నారేమిటి'' అంటూ వచ్చాడు వర్మా.

భోజనాలయ్యాక కొంచెం సేపు కబుర్లు చెప్పుకొన్నాక వెళ్ళొస్తానంటూ లేచాడు విశ్వం.

అతణ్ణి సాగనంపడానికి వీధిలో కొచ్చిన రాధ ''నీకేమైనా డబ్బవసరమైతే నిస్సంకోచంగా మమ్మల్నడుగు. మేం నీ స్నేహితులమని మర్చిపోకు.. అనేసి వెళ్ళిపోయింది.

అతడి కళ్ళు చెమ్మగిల్లాయి తనెంతటి గొప్ప హృదయాన్ని పోగొట్టుకొన్నాడో మరోసారి అర్థమయ్యే సరికి!

తను డబ్బు ఇబ్బందుల్లో వున్నమాట నిజమే. అత్తవారిస్తోర్లే అని తండ్రి డబ్బు సరిగ్గా పంపించటం లేదు. ఇంట్లో పెట్టుకొని ఊరికే మేపటం గాక ఖర్చులు కూడా ఇస్తామేమిటీ అనుకొన్నారో ఏమో తప్పించుకు తిరుగుతున్నారు అత్తవారు.

ఎవరి క్షేమకీ నోచుకోక ఎవర్నీ అడగలేక అడకత్తెరలో పోకలా నలిగిపోతున్నాడతడు!

ఆ సంగతామె ఇట్టే గ్రహించింది. ఆమె ముందుచూపుకి జోహార్లర్పించకుండా వుండలేకపోయాడు విశ్వం.

* * *

ఏమీ తోచక పబ్లిక్‌గార్డెన్స్‌కెళ్ళి



28. వెంట్రుకలు పైకెత్తి పై భాగాన ఉండచుట్టాలి. మిగతా వెంట్రుకల్ని దాని చుట్టూరా చుట్టాలి. తల్లో ఒక పక్కగా పువ్వు తురుము కోవచ్చు.

చుట్టూ తిరుగుతోన్న విశ్వం నాంపల్లి స్టేషన్ వైపు నుంచి ఏవో కేకలు గోలా విన్పించడంతో ఏం జరిగిందోనని అటు వెళ్ళాడు.

'రైలుపట్టాల దగ్గరో పెద్ద గుంపు! పోలీసులు! హడావిడి!

''ఏం జరిగిందండీ?'' ఎవర్నో అడిగాడు.

''ఎవరో పూర్‌ఫెల్లో మర్ గయా'' అనేసి వెళ్ళిపోయాడు.

రెండంగల్లో గుంపుని సమీపించి లోపలికి చూశాడు. కాళ్ళూ ఫాంటూ మాత్రం కన్పించాయి. ఆతృత పెరిగి లోపలికి చొచ్చుకుపో ప్రయత్నించాడు గానీ ఓ పోలీసు అతణ్ణి గెంటేశాడు.

''నిరుద్యోగిట'' ఒకతను ప్రక్కతన్తో అన్నాడు.


''నిజమాండీ?''

''అవునట. అతడి జేబులో ఉత్తరం దొరికిందిట. నా చావుకెవరూ కారణం కాదంటూ ఉద్యోగం రానందు వల్ల విరక్తికలిగి ఇందుకు తెగించానని రాశాట్ట''

నిర్ఘాంతపోయాడు.

గుండెల్లో బ్రద్దలవుతోన్న అగ్ని పర్వతాలు!

అప్పుడెప్పుడో విజయవాడ లాడ్జిలో ఒళ్ళమ్ముకుంటున్న అమ్మాయి గుర్తొచ్చింది.



29. వెంట్రుకలు పైకెత్తి వాటిని రెండు భాగాలుగా విడదీయాలి. కుడి వైపు ఓ ఉండ వేయాలి. ఎడమ వైపు వెంట్రుకల్ని కుడివైపు తీసుకుని ఇంకో ఉండ చుట్టాలి. బిగుతుగా ఉండేట్లు పిన్నులు పెట్టాలి.

# 24

ఇప్పుడు...

ఇంకా తను చూసిన అనేక వేల మంది అభాగ్యనిరుద్యోగులు కళ్ళ ముందు కదిలారు.

కళ్ళు మూసుకున్నాడు బాధగా.

జనం దూరంగా జరగటంతో ఖండఖండాలుగా నరకబడి చితికిపోయిన తలతో ఎర్రని రక్తాన్ని పులుముకున్న అతడి 'శరీరం' విశ్వం కళ్ళల్లో పడింది.

ఒళ్ళు గగుర్పొడిచింది. "మైగాడ్! ఘోరం!" అనుకొని కర్చీఫ్‌తో మొఖం కప్పేసుకొని వెనుదిరిగాడు.

ఏకధారగా వర్షిస్తున్నాయి. కళ్ళు.

పెనంమీద నీటి బొట్టులా ఉడికిపోతోంది మనస్సు.

ఆత్మహత్యతప్ప వేరేమార్గం లేదా?

అంతకంటే నిష్కృతి లేదా?

అదే ఆలోచన అతడి బుర్ర నిండా

ఒక వేళ తన పరిస్థితి ఇంకా దిగజారి ఉద్యోగం రాదని ఖాయంగా తెలిసినప్పుడు తను...

భయంతో చలిజ్వరం వచ్చిన వాళ్ళా వణికిపోయాడా ఘోర దృశ్యాన్ని ఊహించుకొని విశ్వం!

ఆది వున్న ప్రతిదానికీ అంతం వుంటుంది.

అలాగే విశ్వం నిరీక్షణకి కూడా.

అతడు సుమారు అయిదున్నర సంవత్సరాలు నిరీక్షించాడు. ఉద్యోగార్థం. అయినా ఫలితం కన్పించలేదు. ఆశపక్షి ఎగిరిపోయింది! నిరాశా నిస్పృహల పంజరం మిగిలిపోయింది!

దానికి తోడు ఇంట్లో వారి ప్రవర్తన కూడా విపరీతంగానే వుంటోంది. ముళ్ళులా వచ్చి దెయ్యమై మార్చు న్నట్టు చూస్తున్నారంతా!

ఇక అతడి తల్లిదండ్రుల సంగతి చెప్పేదేముంది. కొడుకు అంది వచ్చాడూ కష్టాలూ గట్టెక్కుతాయి. అని ఎదురుచూసి చూసి నిట్టూర్పులు విడుస్తున్నారు. 'కర్మ —తలరాత' అనుకుంటూ.

"నిరుద్యోగమే నేను నక్సలైటుగా మారడానిక్కారణం" అంటూ ఓ విప్లవకారుడు కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ పేపర్లో చదివి అతడాశ్చర్యపడలేదు. నిరుద్యోగబాధ భరించేకన్నా ఎలామారినా ఏమైనా ఎందులో పడి ఆత్మహత్య చేసుకొన్నా మంచిదే అనేట్టున్నాడు. అడిగితే!

మరో విశేష మేమిటంటే ఇంకొద్ది నెల్లో ఉద్యోగంరాకపోతే అతడి వయస్సు ఇరవై ఎనిమిది సంవత్సరాలు దాటుతుంది. అప్పుడిహ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకి అనర్హుడవుతాడు!

ప్రభుత్వానికి మేధావివర్గం మీదున్న శ్రద్ధకు నిదర్శనం ఈ సీలింగు!

అతడికి తెలీని మరోసంగతి ప్రకాశరావుగారి ఆలోచన.

ఆయనాఫీసులోనే పనిచేస్తోన్న ఒక సూపరిండెంటుగారబ్బాయికీ మధ్యే ఆరాక్ లేబ్స్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. పాతిక ముప్ఫయివేల కట్నానికి ఒప్పుకొనేట్టున్నారు గనుక విశ్వాన్నెలాగోలా వదిలించుకొని ఆ సంబంధం ఖాయపర్చుకోవాలనుకుంటున్నారాయన.

తను 'పో' అన్చెప్పి అతడ్ని పంపించెయ్యగలడు గాని నలుగుర్లో నవ్వుల పాలవుతానేమోనని భయపడుతూ వాళ్ళంతటవాళ్ళే సంబంధం వదులుకొనేట్టు చెయ్యడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారాయన!

రాధా వర్మల నిర్ణయం గురించి బాగా ఆలోచించిన మీదట విశ్వం కూడా ఓ నిశ్చయానికొచ్చాడు. ఉద్యోగం కోసం ఇంకా అభిమానం చంపుకొని ఎవరెవర్నో దేబిరించేకన్నా స్వంత కాళ్ళమీద నిలబడటం మంచిదనుకొన్నాడు.

తార 'ఒప్పుకొంటే ప్రకాశరావు గారిచ్చే కట్నం డబ్బుతో తన వూరెళ్ళి ఏ మెడికల్ షాపో మరోటో పెట్టుకుందామనుకొన్నాడు.

వూమెన్స్‌కాలేజీ దగ్గరికెళ్ళికాలేజీ నుంచొస్తోన్న తారతో 'కొంచెం మాట్లాడాలి' అన్చెప్పి ఫిరోజ్‌గాంధీ పార్కులోకి దారితీశాడు.

ఇన్నాళ్ళ నుండీ ఒకే ఇంట్లో వుంటోన్నా ఇద్దరూ పట్టుమని పదినిమిషాలు కలిసి కూర్చోలేదు. పది మాటలు మాట్లాడుకోలేదు. కలిసి పది అడుగులెయ్యలేదు.

బిడియంగా అనుసరించిందామె.

"ఒక ముఖ్యవిషయం చెప్పాలనుకుంటున్నాను. నీ వుద్దేశ్యం దాచకుండా చెప్పాలి.

ఏమిటన్నట్లు చూసిందామె ఏమీ అర్థంగాక తననెవరైనా కొలీగ్స్ చూస్తారేమోనని కంగారుగా వుందామెకి.

"నా ఉద్యోగాన్వేషణ ఫలించేట్లు కన్పించడం లేదు. ఇక ఆ ప్రయత్నాలు కట్టిపెట్టేసి మా వూళ్ళోనో అక్కడి ఏ చిన్నటౌన్లోనో బిజినెస్ చేస్తే బావుంటుందనుకొంటున్నాను. నీ అభిప్రాయం ఏమిటి?"

"అమ్మో! సిటీని వదిలెయ్యడమే!? నాతరం కాదు బాబూ" గుండెల మీద చేతులుంచుకునంది తార.

"ఏం?"

ఏంలేదండీ మరేమో... ఎక్కడికో వెళ్ళి ఏదోచేసేకన్నా ఇక్కడేవుండి మరింత పట్టుదలతో కృషిచేస్తే బావుంటుంది కదా. మొన్ననే మా స్నేహితురాలి అన్నయ్య ఏదో బ్యాంకులో ఆఫీసర్‌గా సెలక్టయ్యాడు. అలాగే మీకూ ఏదో ఆఫీసర్ రాంక్ పోస్టు రాకపోదు సిటీలో అయితే హాయిగా దర్జాగా వుంటుంది. చిన్నటౌన్లో అయితే ఉబిసిపోదూ ఊపిరాడదూ. ఆ రోడ్లూ ఆ బజార్లూ ఆ డొక్కు సినిమాహాళ్ళు. ఆ వాతావరణం అబ్బే ఒక్కక్షణం కూడా వుండలేను బాబూ"

ఆమె ఏమంటారన్నట్టు చూసి తిప్పెమ్మట తలొంచుకుంది అతడి భావాలతో సంబంధం లేదన్నట్టుగా.

ఆమె అభిప్రాయాలూ భావాలూ కలలు కల్పనలు మెల్లిగా అతడికర్థమవసాగాయి. ఆమె పుట్టింది. మధ్యతరగతి లోనైనా ఆమె తండ్రి ఆఫీసర్‌కావడంవల్లనో సిటీ ప్రభావంవల్లనో హైసొసైటీ జీవితాన్ని వాంఛిస్తోందామె.

అది దక్కనప్పుడామె కాపురం నిట్టూర్పుల మయమవడం ఖాయం!

అటువంటి కలలు కళ్ళనిండానూ కోరికలు మనస్సు నిండానూ నింపుకొన్న ఆమెకి నచ్చచెప్పటం సాధ్యంకాని పని. బలవంతాన సాధ్యపడినా క్షేమకరం కాదన్పించి 'ఆల్‌రైట్, పద' అంటూ లేచాడు.

ఆమెని బస్సెక్కించి తను మాత్రం రామచంద్రపురం బస్సెక్కాడు.

ఇన్నాళ్ళూ జరిగిందేదో జరిగిపోయింది. ఇంకే సంకోచాలు ఒప్పందాలు మొఖమాటాలు తనని బంధించలేవు. ఇన్నాళ్ళూ పరిస్థితులాడించినట్లు ఆడాడు. ఇక నుంచి పరిస్థితుల్ని తన కనుకూలంగా మలచాలకుంటాడు. తన జీవితపథాన్ని తనే నిర్దేశిస్తాడు.

తనతో పెళ్ళికరుణ కిష్టమే. ఆమె తండ్రికి ముందే ఇష్టం. వాళ్ళ వైపు నుంచెలాంటి అభ్యంతరాలూ వుండబోవు. తనవైపు నుంచి ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. ఎదురైనా లెక్కచెయ్యడు. ఎన్నో ఆటుపోటుల్లో చిక్కుకున్నవాడికి ఆ చిరుకెరటాల లో లెక్కా?

రచయిత్రిగా కరుణ కొంత డబ్బు సంపాదించింది. గనుక తను అడగకుండానే ఆ డబ్బు ఇస్తుంది. గనుక దాంతో ఏ వ్యాపారమో మొదలుపెట్టాలి. ప్రింటింగ్ మెషీన్ కొని ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ ప్రారంభిస్తే బావుంటుంది. కరుణ కథల్నీ, నవలల్నీ తామే స్వంతంగా ప్రచురించుకోవచ్చు. ఎంత లేదన్నా నవలకి అయిదారు వేలు మిగుల్తుందని ఓ ప్రచురణ సంస్థలో పనిచేస్తోన్న మిత్రుడు చెప్పాడామధ్య. ఆ లావాదేవీలు అలవాటయ్యే వరకూ

పుస్తక విక్రేతల ఏజెంట్ల, అడ్రెషాపుల చిరునామాలు సంపాదించి వారితో సంబంధాలేర్పరచుకొనే వరకు అతడి సహాయం కోరవచ్చు.

మొత్తానికెలా అయితేనేం ఈ నిరుద్యోగ జీవితానికి స్వస్తిపలికి ఇకనైనా సంపూర్ణ మానవుడిగా ఆత్మాభిమానంగల వాడిగా బ్రతకాలి. జీవితాన్ని నిండుగా పరిపూర్ణంగా అనుభవించాలి. బ్రతుకుని తృప్తితో పండించుకోవాలి.

తన గుండెల్లో రాధవున్న మాట నిజమే. అయినా కరుణకందులో సాఫ్ట్ కార్నర్ లేకపోలేదు. స్నేహితుడి భార్య అయిన రాధ ఇప్పుడు తనకి కేవలం స్నేహితురాలు. అంతకుమించి అంగుళం అధికంగా ఆలోచించినా పాపమే అవుతుంది. ఇక తనకి కొత్తజీవితాన్నిచ్చిన కరుణని ఆజన్మాంతం ప్రేమిస్తూనే వుంటాడు. ఆరాధిస్తూనే వుంటాడు.

ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతున్నాడు విశ్వం.

బస్సుదిగి కరుణా వాళ్ళింటకెళ్ళాడు.

లోపల కామేశ్వరరావు గారొక్కరే వున్నారు. అతడ్ని చూస్తూనే "యువ్వ బోయ్ రా రా ఏమిటీమధ్యనలు బొత్తిగా రావడం మానేశావ్? నీకు తెలుసో లేదో మా అమ్మాయి పెద్ద రచయిత్రోయ్. వచ్చేనెల పద్దెనిమిదిన రిలీజవబోతోందే. 'జీవితంలో వసంతం' సినిమా కథ మా అమ్మాయి రాసిందే. పత్రికలవాళ్ళు పబ్లిషర్లూ మాకో నవల రాసివ్వండంటే మాకోటెరాసివ్వండంటూ పీకేస్తున్నారనుకో..." అంటూ ఓ లెక్చరందుకొన్నారు.

"కరుణ లేదాండీ?"

"అదే చెబుతున్నా. సిటీలో వున్న ప్రతి సాంస్కృతిక సంస్థా మా అమ్మాయిని సన్మానిస్తామంటూ ఒకటే ప్రతిమాలుతున్నారనుకో. కొందరు వక్తగా, అతిథిగా రమ్మంటూ ఆహ్వానిస్తున్నారు కూడా. కాని అమ్మాయికి ఆడంబరాలు నచ్చక ఒప్పుకోవటం లేదు. అయినా విడవకుండా సభలకో సమావేశాలకో పిలుస్తూనే వున్నారు. మరీ తప్పని వాట్లకి వెళ్తోంది. ఇవాళ రవీంద్ర భారతిలో జరగబోతున్న ఒక సాంస్కృతిక ప్రదర్శనకి ముఖ్య అతిథిగా తీసుకెళ్లారు కార్లో ఇంతక్రితమే. ఒక మంత్రిగారూ సభకి అధ్యక్షత వహించ బోతున్నారనుకో నే వెళ్తున్నాను. నువ్వు కూడా రాకూడదూ?"

"పనుందండీ.."

వస్తకేం రోజూ వుంటూనే వుంటాయ్. కాని సభలూ అవీ రోజూ వుండవుగా. అన్నట్టు నీ పెళ్ళెంత వరకూ వచ్చింది పాపం?"

తన పెళ్ళి గురించతడు జాలి ప్రదర్శించేసరికి విశ్వం తల భూమిలో కూరుకుపోయింది. ఇలాంటి ఘోర పరిస్థితి పగవాడిక్కూడా రాకూడదన్పించింది. భూమి రెండుగా చీలి తనని కడుపులో దాచేసుకుంటే బాగుణ్ణనిపించింది. కాని తనకంత అదృష్టమా!?!

"అవున్లే మనచేతిలో ఏ వుంది గానీ అంతెందుకూ మా కరుణ పెళ్ళి విషయమే తీసుకో ఇదివరకు మళ్ళీ పెళ్ళిచేద్దామనెంత ప్రయత్నించినా ఆఖరికి తలమాసిన వెధవ కూడా పెద్ద కట్నం డిమాండ్ చేశాడు. ఇప్పుడు మేం చేసుకుంటాం మేం చేసుకుంటామనొస్తున్నారు డాక్టర్లూ, ఇంజనీర్లూ కూడా. రారు మరీ? చెరువు నిండితే కప్పలకు లోటా? అమ్మాయి రెండు చేతులా సంపాదిస్తోందికదా కానీ కట్నం అక్కర్లేదంటూ ప్రతీ అడ్డా కానీ వెధవా వస్తున్నాడిప్పుడు. అలాటి వేషాల్ని సాగనివ్వన్లే. ఎవరో ఉద్ధరించాల్సిన స్థితిలో లేదిప్పుడు కరుణ. తనే మరొకర్ని ఉద్ధరించగలదు. ఈరోగించగలదు. ఒక పెద్ద సంబంధం నా దృష్టిలో వుందిలే త్వరలోనే నీకు శుభలేఖ పంపుతాంలే. మరైతే టైమవుతోంది. నువ్వు వస్తున్నట్టా రానట్టా?

"నేను బస్సులో వెళ్తానండీ"

అన్నాడదేశంగా ఆయన తన గురించే అన్నాడని గ్రహించాడు. ఇప్పుడు కరుణ కోసం ఆశపడటం తనదే తప్పనుకున్నాడు విశ్వం.

"నేనూ వస్తానన్నాడు"

కోఠీలో బస్సు దిగి నాలుగడుగులేశాడో లేదో జీపులో వెళ్తున్న ప్రకాశరావుగారు విశ్వాన్ని పిలిచి 'ఎక్కడికెళ్ళేవు. నీ గురించి ప్రొద్దుట్నుంచి చూస్తున్నాం. నీతో కొంచెం పనుంది జీపెక్కు.." అని అతడ్ని తన స్నేహితుడింటికి తీసుకెళ్ళారు.

కాఫీలయ్యాక ఇప్పుడే వస్తానంటూ వెళ్ళిపోయారు ప్రకాశరావుగారు.

తననెందుకు తీసుకొచ్చిందీ అర్థం కాలేదు. ఉద్యోగం కోసం కాదని తెలుస్తూనే వుంది. మరిదేని గురించి.

'పాపం నీకింకా ఉద్యోగం రాలేదట కదా, ప్రకాశరావు నీ గురించి చాలా కృషి చేశాడోయ్' ప్రకాశరావు గారి మిత్రుడు అన్నాడు.

అందులో ప్రశ్న లేకపోవడంతో బదులివ్వలేదు విశ్వం. కాని ఉపోద్ఘాతం ఏ విద్యుద్ఘాతం తగిలించడానికో అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

'ఏమాట కామాటే చెప్పుకోవాలి, ప్రకాశరావు నీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నాడో నీకు తెలును కదా. ఇన్నాళ్ళయినా ఉద్యోగం వేయించలేదంటూ మీ నాన్న గారు ఉత్తరం రాశారంట. ఎంత మగ పెళ్ళి వారైనా అంత ఇది పనికి రాదోయ్. ఆ లెటర్ చదివినప్పటి నుంచి ప్రకాశరావు ఏడుస్తున్నంత పని చేస్తున్నాడంటే నమ్ము. పైగా చాలా మంది దగ్గర మీ వాళ్ళు ఆయన్ను విమర్శిస్తున్నట్టు కూడా తెలిసి మరీ..'

'మీ ఉద్దేశమేమిటో సూటిగా చెబితే బావుంటుంది, మధ్యలో మా వాళ్ళ మీద అభాండాలు వెయ్యడం ఎందుకు చెప్పండి?' కాస్త తీవ్రంగానే అన్నాడు విశ్వం.

కంగారు పడ్డాడాయన—'అహ అది కాదు...కాని...'

'మా సంబంధం వదులుకోవాలని ప్రకాశరావు గారు అనుకుంటూ మిమ్మల్ని అడగమన్నారు, అంతే కదండీ?'

'మరీ అంత మోటుగా అనకు మరి...'

'మోటుగా అన్నా నీటుగా అన్నా ఉద్దేశం అదే కనుక అలాగే కానివ్వండి' అంటూ విసురుగా వచ్చేశాడు.

అప్పటికే చీకటిపడిపోయింది. పైగా అది మెయిన్ రోడ్డు కాదేమో ఇంచుమించు నిర్మానుష్యంగా, ప్రశాంతంగా వుంది.

జీవన సమరంలో అలసిపోయిన వాడిలా నడుస్తున్నాడు విశ్వం. అతని కూడా విడవకుండా వస్తోంది అతని నీడ. నవ్వులూ...ఇన్కోండం బద్దలయ్యేటంత దగ్గరగా నవ్వులు వినిపించాయి.

అదిరిపోయి తలెత్తి చూశాడు. కళ్ళ ముందెన్నో మొఖాలు—నెగెటివ్ ఫిల్మ్‌లోలా వున్న మొఖాలు—ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల ముందరి క్యూల్లా వరసగా....

'ఎవరు మీరు?' అరిచాడు విశ్వం. మళ్ళీ నవ్వులు—భూనభోంతరాలు దద్దరిల్లేటట్టు!

మళ్ళీ ప్రశ్నించాడు.

ఇంకా అర్థంకాలేదా అన్నట్టు జాలిగా బాధగా వేదనగా ప్రేమగా చూశారు. ఇక ఇలా లాభం లేదనుకుని కాబోలు కోరస్‌గా ఒక పాట అందుకున్నారు విశ్వత స్వరంతో—

'మేం మేం మేం
మాతుల్లో గోతుల్లో
నదుల్లో నట్టేట్లో
మేం మేం మేం
ఎంప్లాయ్‌మెంట్ ఎదుట ఎండలో
ఇంటర్వ్యూబోర్డు ముందు వణకుతూ
మేం మేం మేం
లంచాల మంచంకోళ్ళ కింద
పైరవీల పెనుకోరల మధ్య
మేం మేం మేం
రైలు కింద బస్సు కింద
అర్ధాంతరంగా చిరిగిన పత్రితపుటల్లో
మేం మేం మేం
హేమలం దీనులం నిర్భాగ్యులం
విరాళలం విట్టూర్పులం కన్నీళ్ళం
మేం మేం మేం
బ్రతికున్న శవాలం
ఉరితీయబడ్డ ఆశలం
మేం మేం మేం....'

'ఏమిటి మీరు పాడుతున్నది?'



30. ఫోటోలో చూపినట్టు పూలదండను కూడా కొప్పులో అలంకరించుకోవచ్చు.



**31.** వెం(టుకల్ని పైకెత్తి వాటిని రెండు భాగాలుగా ఒకటి పైనా రెండోది కిందా వుండేట్టు విడదీయాలి. పై భాగాన్ని తిన్నటి ఉండచేసి కింది భాగాన్ని వర్తులపు వుండ చేసి పిన్నులు పెట్టాలి.

'విషాదభారతంలో నిరుద్యోగి గానాన్ని కీర్తిస్తున్నాం'

వాళ్ళను చూశాడు. కళ్ళు చిట్లించి మరీ చూశాడు. వాళ్ళలో చాలామందిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల్లోనూ, పరీక్షల్లోనూ, ఇంటర్వ్యూల్లోనూ చూశాడు. నిరుద్యోగ కారణంగా నక్సలైట్ అయినవాడూ, రైలు కింద అభాగ్యుడూ ఒళ్ళమ్ముకుంటున్న సోదరి, పిచ్చెక్కిన సోదరుడూ కూడా వున్నారు!

ఆశ్చర్యం!

ఆఖరికి వాళ్ళలో తను కూడా వున్నాడు!

ఇదేమిటి? ఇదెలా సంభవించింది?

మీరంతా—కాదు మనమంతా నిరుద్యోగులమా? జీవచ్ఛవాలమా? సముద్రాల పాలవుతున్న నదీ జలాలమా? ఈ దేశానికి అక్కర్లేని మేధావులమా?

మళ్ళీ నవ్వులు—ఏడ్పులాంటి నవ్వులు—నవ్వులాంటి ఏడ్పులు!

ని(దపోతున్న జాతి వీపువరవి లేపే నవ్వులు—కాదు హాహాకారాలు!

ఈ జనారణ్యం నుంచి తప్పించుకుని ఎక్కడికో పారిపోవాలని నిర్ణయించుకున్నాడు విశ్వం. ఎక్కడికన్నది (పశ్నకాదు ఎక్కడికైనాసరే ఇంటికి తప్ప!

వృద్ధ తల్లిదం(డులకు కొడుకుగా, పెళ్ళికెదిగిన చెల్లికి అన్నగా, బాల్యంలో వున్న తమ్ముడి బాధ్యత వహించాల్సిన పెద్ద సోదరుడిగా తనేం చెయ్యలేదు. ఏం చేయలేదు కూడా. ఎందుచేతనంటే తన జీవితమే చుక్కాని లేని నావలా వుంది.

తన సమస్యకు ఇది పరిష్కారం కాకపోవచ్చు. తన పరిస్థితుల శర పంజరంలో ఇది తప్ప మనకింకో మార్గాంతరం కనిపించడంలేదు. ఇక వాళ్ళ (బతుకులా? ఎవరి కథలకెవ్వరు కర్తలు? ఎలా జరిగితే అలా జరుగుతుంది. తమ వాళ్ళ ఎదుట పనికిరాని ముసలెద్దులా పడివుండలేదు, వుండకూడదు. ఈ భూమ్మీద ఉపయోగం లేనిదంటూ ఏమీ లేదన్నాడు ఓ పెద్ద మనిషి. నిరుద్యోగుల సంగతి తెలియదు పాపం అతనికి!

(పకాశరావు గారింటికి వెళ్ళి తన బాగ్ సర్దుకుంటూవుంటే రత్నావతి వచ్చింది.

'ఇంటికెళుతున్నారా మరిది గారూ?'

'......'

'అరె...అదోలా వున్నారేం? ఎవరైనా ఏమైనా అన్నారా?'

ఓసారి తలెత్తి ఆమె కళ్ళలోకి చూసి తలదించుకున్నాడు.

'నిరుద్యోగుల గురించి ఎవరైనా ఏమైనా అనొచ్చు, నవ్వవచ్చు, తిట్టొచ్చు, ముష్టివాణ్ణి విదిలించినట్లు విదిలించెయ్యవచ్చు అని ఎంప్లాయ్‌మెంట్ ఈజ్ పచ్ ఎ పూర్ ఫెలో...'

'చాలా అప్‌సెట్ అయినట్లున్నారు. ఎందుకో ఏమిటో నాకు చెప్పకూడదా?'

ఆమె కంఠంలో ధ్వనించిన ఆప్యాయతకు కరిగిపోయాడు.

'వెళ్ళిపోతున్నానండీ'

'ఎక్కడికి'

'తెలీదు'

'కారణం?'

'నిరుద్యోగం'

'అంతేనా లేక మా వాళ్ళు ఎవరైనా నొప్పించారా?'

'గజ్జి కుక్క, కుష్ఠు భిక్షగాడిలాంటివాడండీ నిరుద్యోగి. ఏమన్నా నోరెత్తకుండా భరించాల్సిన హీనుడు నికృష్టుడు...'

'విశ్వం గారూ'

'సారీ...మీ నాన్న గారు తన స్నేహితునితో మర్మంగా చెప్పించేకన్నా నాతో సూటిగా మన ఒప్పందం రద్దు చేసుకుందామంటే సంతోషంగా ఒప్పుకునేవాడ్ని...

అర్థమైందిలెండి. ఇలాంటిదేదో జరుగుతుందని ముందే ఊహించాను. మనుషుల ఆర్థిక స్థితిగతుల్నిబట్టి విలువ అంచనా వేసేవాళ్ళు అనురాగాలకీ, ఆప్యాయతలకూ ఏం విలువనిస్తారు. ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోకండి. మీ దగ్గర దారి ఖర్చులకు డబ్బుందా?'

......

'ఇప్పుడే వస్తాను..'

లోపలకు వెళ్ళి వచ్చి మూడు పది రూపాయల నోట్లు ఇచ్చింది చెమ్మగిల్లిన నయనాలతో చూశాడు ఆమె వంక ఆర్తిగా.

'తీసుకో తమ్ముడూ, నిన్ను చూసినప్పటి నుంచి నా తమ్ముడిగానే భావిస్తూ వచ్చాను. ఎప్పటికీ అలాగే గుర్తుంచుకుంటాను'

'అక్కా...' అతని గుండెలు కార్చిన కన్నీళ్ళు కళ్ళ నుంచి రాలిపడ్డాయ్. మరికొద్దిసేపటికి బాగ్‌తో సిద్ధమయ్యాడు విశ్వం. కన్నీటితో వీడ్కోలు ఇచ్చింది రత్నావతి. ఆటో నాంపల్లి స్టేషన్ వైపు పరుగులు తీస్తోంది. విశ్వం తన సుదీర్ఘ నిరుద్యోగ జీవితాన్ని సమీక్షించుకుంటూ ఆ మహానగరం వస్తూ తను కట్టుకున్న గాలిమేడల గురించి భాగ్యనగరం నేర్పిన అనుభవాల గురించి తలపోస్తూవుంటే అతని గుండె గదిలోని ఓ సాఫ్ట్ కార్నర్ బాధగా మూలిగింది కరుణ గుర్తుకొచ్చి.

స్టేషన్ ముందు ఆటో పూర్తిగా ఆగకుండానే ఆటోవాడికి డబ్బులిచ్చి బాగ్ పట్టుకుని స్టేషన్‌లోకి పరిగెత్తాడు. అతను ప్లాట్‌ఫారం మీద అడుగు పెట్టేసరికి రైలు చివరి బోగీ ప్లాట్‌ఫాంని వదిలేసింది.

'ఆఖరికి ఇక్కడ కూడా ఓటమే' దుఃఖం పొంగుకొస్తూవుంటే డీలా పడిపోయి ఖాళీ పట్టాల వైపు పిచ్చిగా చూడసాగాడు. అతనిలో పిచ్చి పిచ్చి ఊహోకెరటాలు వువ్వెత్తున లేచి పడుతున్నాయి. మెదడులో తుఫాను సృష్టిస్తున్నాయ్. ఇంతలో అతని భుజం మీద చల్లని హస్తం పడింది. ఉలిక్కిపడి వెనుదిరిగాడు.

కరుణ!

ఆశ్చర్యానందాలతో 'నువ్వా' అన్నట్లు చూశాడు. నీళ్ళు పోసి ఆర్పిన మంటల్లా చప్పగా చల్లారి (పశాంతత ఆవరించిందతని మనస్సులో.

'నేనే' అన్నట్లు కనురెప్పలు వాల్చి నవ్వింది.

అతని గురించి తం(డి చెప్పకపోతే వారి సంభాషణ గురించి తను తరచు అడక్కపోతే ఫంక్షన్ మధ్యలో (పకాశరావు గారింటికి వెళ్ళకపోతే అతనికి రైలు తప్పిపోకపోతే అతను జీవితంలో తనకు లభ్యమయ్యేవాడు కాదన్న ఊహ రాగా అతని చెయ్యి గట్టిగా పట్టుకుంది.

'రండి' అంది అనురాగపూరిత స్వరంతో.

ఎక్కడికన్నట్లు చూశాడు

'రండి' అంటూ ముందుకడుగేసింది అతని చెయ్యి వదలకుండానే. ఆమె భావం అర్థమైంది. అతని గుండెలు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంటే...'కరుణా' అన్నాడు ఆర్ద్రంగా.

'రండి' అంది స్నిగ్ధంగా నవ్వుతూ అతని చేతిని తన భుజం మీద వేసుకుంటూ. ఇద్దరూ అడుగులో అడుగు వేసుకుంటూ ఆనందభాష్పాలు రాలుస్తూ నడుస్తున్నారు బతుకుబాట మీద జంటగా. అప్పుడే ఉదయించిన శుక్లపక్ష చం(దుడు వారిని చూసి తృప్తిగా నవ్వుకున్నాడు.



25